ప్రజా కలం
Digital Editions
http://prajakalam.com
epaper.prajakalam.com
paperboy.com
www.magzter.com

epaper.prajakalam.in
www.prajakalam.in
Published From Nizamabad
PRGI No.TELTEL/2010/33275

# ప్రజా కలం

PRAJA KALAM Telugu Daily తెలుగు దినపత్రిక

ప్రజా కలం
PRAJA KALAM Telugu Daily
Classifieds
&
Public Notice
Advertising
5 Lines Rs.250 only
క్లాసిఫైడ్స్ సంప్రదించండి
9010972526

గురువారం | 18-06- 2026 సంపుటి: 17, సంచిక: 75, నిజామాబాద్, పేజీలు: 12, వెల: 3/- ◆ ఎడిటర్: కలకొండ రామకృష్ణ ◆

## తరగతి గదుల్లోనే
# తెలంగాణ భవిష్యత్

## విద్యా వికాసం కోసమే "తెలంగాణ పబ్లిక్ స్కూల్స్"

### ప్రతీ నియోజకవర్గానికో తెలంగాణ పబ్లిక్ స్కూల్
### దేశానికి రోల్ మోడల్ గా రాష్ట్రాన్ని తీర్చిదిద్దడమే లక్ష్యం- ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి



హైదరాబాద్, జూన్ 17 (ప్రజాకలం) :
విధ్వంసమైన విద్యా వ్యవస్థను వికాసం వైపు నడిపిండంలో భాగంగానే తెలంగాణ పబ్లిక్ స్కూల్స్ ఏర్పాటు చేస్తున్నామని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. రంగారెడ్డి జిల్లా మంచాల మండలం ఆరుట్ల గ్రామంలో తెలంగాణ పబ్లిక్ స్కూల్ ను ప్రారంభించి విద్యార్థులకు అంకితమిచ్చారు. తెలంగాణ భవిష్యత్ అద్దాల మేడలు రంగుల గోడల్లో లేదని, తరగతి గదుల్లోనే ఉందని తాము సంపూర్ణంగా విశ్వసించామన్నారు. అందుకే విద్యాకమిషన్ నివేదిక ప్రకారం ప్రభుత్వం పాఠశాలలల్ని బలోపేతం చేస్తూ ముందుకు వెళుతున్నామని తెలిపారు. తెలంగాణ పబ్లిక్ స్కూల్ కేవలం ఆరుట్ల గ్రామానికి, ఇబ్రహీంపట్నం నియోజకవర్గానికి మాత్రమే స్ఫూర్తి కాదని, తెలంగాణలోని 27 లక్షల మంది ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ఇది స్ఫూర్తిగా నిలుస్తుందన్నారు. ఆరుట్ల తెలంగాణ పబ్లిక్ స్కూల్ లో ఇప్పటికే 1,814 మంది విద్యార్థులు చేరారని, ఒక ప్రభుత్వ పాఠశాలకు నో అడ్మిషన్ బోర్డు పెట్టే పరిస్థితి ఉందంటే విద్యా ప్రమాణాల్లో ప్రభుత్వ చిత్తశుద్ధి ఎలాంటిదో స్పష్టమవుతోందని చెప్పారు.

తరువాయి 2వ పేజీలో...

## గుడిసెలు లేని తెలంగాణే
# ప్రభుత్వ లక్ష్యం

### రెండో విడత ఇందిరమ్మ ఇండ్లలో గుడిసెల వాసులకే తొలి ప్రాధాన్యత
### రూఫ్ రీప్లేస్‌మెంట్ పథకం కింద రూ.2 లక్షల వరకు ఆర్థిక సాయం
### ప్రతి నియోజకవర్గానికి 500 ఇళ్లు రాష్ట్రవ్యాప్తంగా 50 వేల కుటుంబాలకు లబ్ధి
### రాష్ట్ర రెవెన్యూ,హౌసింగ్ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

హైదరాబాద్, జూన్ 17 (ప్రజాకలం) :
రాష్ట్రంలో ఒక్క నిరుపేద కుటుంబం కూడా గుడిసెల్లో జీవించకుండా, ప్రతి కుటుంబం సురక్షితమైన సొంత ఇంటిలో గౌరవప్రదంగా జీవించేలా చేయడమే ప్రజా ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార ఒ పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు. గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణను గుడిసెలు లేని రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణతో ముందుకు సాగుతోందన్నారు.బుధవారం హౌసింగ్ శాఖ అధికారులతో నిర్వహించిన టెలికాన్ఫరెన్స్ లో ఇందిరమ్మ ఇండ్ల రెండో విడత అమలు, గుడిసెల గుర్తింపు, రూఫ్ రీప్లేస్‌మెంట్ పథకం, అసంపూర్తి గృహాల వివరాల సేకరణ తదితర అంశాలపై మంత్రి గారు అధికారులకు పలు కీలక ఆదేశాలు జారీ చేశారు. రెండో విడత ఇందిరమ్మ ఇండ్ల మంజూరులో గుడిసెల్లో నివసిస్తున్న నిరుపేద కుటుంబాలకే మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని ఆదేశించారు. గుడిసెల్లో నివసిస్తున్న అర్హులందరికీ ఇళ్లు మంజూరు చేసిన తర్వాతే ఇతర దరఖాస్తులను పరిగణనలోకి తీసుకోవాలని పేర్కొన్నారు.



**గుడిసెల గుర్తింపునకు ప్రత్యేక సర్వే**
రాష్ట్రంలోని ప్రతి గ్రామం, వార్డు, మున్సిపాలిటీ పరిధిలో ఉన్న గుడిసెలను యుద్ధప్రాతిపదికన

తరువాయి 2వ పేజీలో...



## ఇందిరమ్మ రాజ్యంలో పేదల సొంతింటి కల
# నెరవేరుస్తున్నాం

### ఇందిరమ్మ ఇల్లు గృహ ప్రవేశానికి హాజరైన మంత్రి
### ప్రతి ఊరికి ఇందిరమ్మ ఇళ్లు ఇస్తున్నామన్న మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్

ఎండపల్లి, జూన్ 17 :
( ప్రజా కలం ప్రతినిధి )
జగిత్యాల జిల్లా ధర్మపురి నియోజకవర్గ ఎండపల్లి మండలం కొండాపూర్ గ్రామం లో ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశానికి హాజరైన మంత్రి మాట్లాడుతూ ఇందిరమ్మ రాజ్యంలో పేద ప్రజల స్వంతింటి కల నెరవేర్చుతున్నామని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. బుధవారం రోజున జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలం కొండాపూర్ గ్రామం లో ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశ కార్యక్రమం లో మంత్రి పాల్గొన్నారు. కొండాపూర్ గ్రామానికి మంజూరైన ఇందిరమ్మ ఇళ్లలో 9 ఇందిరమ్మ ఇండ్లు పూర్తి కాగా బుధవారం రోజున గృహ ప్రవేశాలు నిర్వ హించారు గృహప్రవేశ వేడుకలకు హాజరైన మంత్రి లక్ష్మణ్ కుమార్ మాట్లా డుతూ గత బీఆర్ఎస్ ప్రభుత్వ కాలం లో ఏనాడు పేదల

తరువాయి 2వ పేజీలో...

## అభివృద్ధిపై ఉప ముఖ్యమంత్రి భట్టితో ప్రభుత్వ విప్ భేటీ



పెద్దపల్లి, జూన్17: ప్రజాకలం జిల్లా ప్రతినిధి
పెద్దపల్లి నియోజకవర్గ సమగ్ర అభివృద్ధిని లక్ష్యంగా చేసుకుని ప్రభుత్వ విప్,పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు కీలక చర్యలు చేపట్టారు.ఇందులో భాగంగా హైదరాబాద్‌లోని డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ సచివాలయంలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కని ఆయన మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా నియోజకవర్గంలోని ప్రస్తుత అభివృద్ధి పనుల పురోగతిపై,అలాగే రాబోయే రోజుల్లో చేపట్టాల్సిన కీలక ప్రాజెక్టులపై ఉప ముఖ్యమంత్రితో సుదీర్ఘంగా చర్చించారు.నియోజకవర్గంలోని మౌలిక వసతుల కల్పన,పెండింగ్‌లో ఉన్న సంక్షేమ పథకాల అమలు,నిధుల కేటాయింపు వంటి అంశాలను ఉప ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లి,వాటిని త్వరితగతిన పూర్తి చేసేలా సహకరించాలని కోరారు.విజయరమణ రావు విన్నవించిన అంశాలపై ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సానుకూలంగా స్పందించినట్లు సమాచారం.నియోజకవర్గ సమస్యల పరిష్కారం కోసం నిరంతరం ప్రజాప్రతినిధులతో,అధికారులతో సమన్వయం చేసుకుంటూ విజయరమణ రావు ముందుకు సాగుతుండటంతో స్థానిక శ్రేణులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.విజయరమణ రావు పాటు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కని కలిసిన వారిలో మాజీ ఎంపీపీ గోపగాని సారయ్య గౌడ్,ఓదెల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మూల ప్రేమ్ సాగర్ రెడ్డి,ఇతర ముఖ్య నాయకులు ఉన్నారు.

## TGMSIDC సంస్థ పారదర్శకంగా
# సేవలు అందించాలి

## CMS కేంద్రాలకు శాశ్వత భవనాలు

### టెండర్లలో పారదర్శకత కోసం 5 కమిటీలు
### హిమోఫిలియా బాధితులకు ప్రభుత్వం అండగా ఉంటుంది
### హిమోఫిలియా బాధితులకు ఉచితంగా మందులు అందించాలి
### అన్ని స్థాయిల ఆసుపత్రులకు ప్రామాణిక ఎక్విప్మెంట్ జాబితా
### మందుల సరఫరా వ్యవస్థ బలోపేతానికి అదనంగా
### CURE ఏరియా లో మరో 4 కొత్త CMS కేంద్రాలు
### సమీక్షలో వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ ఆదేశం

హైదరాబాద్, జూన్ 17 (ప్రజాకలం) :
రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి శ్రీ దామోదర్ రాజనర్సింహ హైదరాబాదులోని రాజీవ్ ఆరోగ్యశ్రీ హెల్త్ కేర్ ట్రస్ట్ సమావేశ మందిరంలో తెలంగాణ రాష్ట్ర వైద్య సేవలు మౌలిక సదుపాయాలభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సెంట్రల్ మెడిసిన్ స్టోర్స్‌ల పనితీరుపై ఉన్నత స్థాయి సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమీక్ష సమావేశంలో సెంట్రల్ మెడిసిన్ స్టోర్స్

తరువాయి 2వ పేజీలో...



## బాసర త్రిబుల్ ఐటీ లో
# ఏం జరుగుతుంది..?

### - మళ్లీ మొదలైన వివాదాల పర్వం
### - కళాశాలకు చెందిన ఓ విద్యార్థిని ఘటనపై అధికారుల గోప్యత



నిర్మల్ జూన్ 18, (ప్రజా కలం జిల్లా ప్రతినిధి):
తెలంగాణ రాష్ట్రంలోని నిర్మల్ జిల్లా , బాసర లో గ్రామీణ పేద విద్యార్థుల కోసం ప్రతిష్టాత్మక ఇంజనీరింగ్ విద్య అందించాలని లక్ష్యంతో దివంగత మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి బాసర త్రిబుల్ ఐటీ స్థాపించగా ఇప్పటివరకు కళాశాలలో దాదాపు 9 విద్యార్థిని విద్యార్థులు ఇంజనీరింగ్ విభాగంలో ఆరు సంవత్సరాల సమీకృత విద్యను అభ్యసిస్తారు. ఇటీవలనే మహబూబ్నగర్ తో పాటు బాసర త్రిబుల్ ఐటీ కు మొదటి జాబితా తో పాటు రెండవ జాబితా విడుదల కాగా అదేవిధంగా కళాశాలకు ఎన్నికైన విద్యార్థుల ప్రక్రియ కొనసాగించిగా త్వరలోనే కళాశాలలో ఎంపికైన విద్యార్థులకు తరగతులు ప్రారంభం

తరువాయి 2వ పేజీలో...

# పేదలు సన్న బియ్యం తినాలి

### రైతులు ఆర్థికంగా ఎదగాలి
### రైతు సంక్షేమమే ప్రజా ప్రభుత్వ సంకల్పం
### లాభదాయక వ్యవసాయం వైపు తెలంగాణ అడుగులు
### ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క



హైదరాబాద్, జూన్ 17 (ప్రజాకలం) :
రైతాంగాన్ని ఆదుకునేందుకు ప్రజాప్రభుత్వం ఎల్లప్పుడూ సంసిద్ధంగా ఉందని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలిపారు. బాబాసాహెబ్ అంబేద్కర్ సచివాలయంలో జరిగిన కేబినెట్ సబ్ కమిటీలో చెప్పారు. జాతీయంగా, అంతర్జాతీయంగా డిమాండ్ ఉన్న మేలు రకాల సాగుకు రైతులను ప్రోత్సహించాలని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. పేదలు కూడా సన్న బియ్యం తినాలి.. రైతులను ఆర్థికంగా ఆదుకోవాలి అనే సంకల్పంతో ప్రజా ప్రభుత్వం నిర్ణయాలను తీసుకుని ముందుకు వెళుతోందని ఆయన అన్నారు.

ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అధ్యక్షతన సచివాలయంలో జరిగిన కేబినెట్ సబ్ కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, తుమ్మల నాగేశ్వర్ రావు హాజరయ్యారు. రాష్ట్రంలో వ్యవసాయ ఉత్పత్తి, ధాన్యం కొనుగోలు కార్యకలాపాలు, నిల్వ సదుపాయాలు, వానకాలం సాగు పై కేబినెట్ సబ్ కమిటి చర్చించింది. ఈ సందర్భంగా రైతులకు లాభదాయకమైన BPT 5204, తెలంగాణ సోనా, KNM-1638, జై శ్రీరామ్, హెచ్ఎంటీ రకాల వంగడాలను రైతులు పెద్ద ఎత్తున సాగు చేసుకునేలా ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టాలని రైతు కమిషన్ ప్రభుత్వానికి సిఫారసు చేసింది.

తరువాయి 2వ పేజీలో...

# తరగతి గదుల్లోనే తెలంగాణ భవిష్యత్

మొదటి పేజీ తరువాయి...

ఈ సందర్భంగా మెరుగైన విద్యను అందిస్తూ ప్రభుత్వ పాఠశాలల్లో అడ్మిషన్ల పెరిగేందుకు కృషి చేస్తున్న ఉపాధ్యాయులను ముఖ్యమంత్రి అభినందించారు.

తెలంగాణలో ప్రతీ శాసన సభ నియోజకవర్గంలో ఒక తెలంగాణ పబ్లిక్ స్కూల్ ను ఏర్పాటు చేసే యోచనలో ప్రభుత్వం ఉందని, ఈ స్కూల్స్ ద్వారా వచ్చే ఫలితాలు, సమస్యలను అవగాహన చేసుకుని రాష్ట్రంలో మరిన్ని తెలంగాణ పబ్లిక్ స్కూళ్లను ఏర్పాటుపై ముందుకు వెళతామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. మట్టిలో మాణిక్యాలను వెలికి తీసేందుకే ప్రభుత్వ పాఠశాలలను పునరుద్ధరిస్తున్నామని, ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకున్న వారు ఎందరో గొప్ప నాయకులుగా, అధికారులుగా ఎదిగారని చెప్పారు. మాజీ ప్రధాని పీవీ నర్సింహారావు ప్రభుత్వ బడిలో చదువుకున్న వారేనని, తాను కూడా ప్రభుత్వ పాఠశాలలో చదువుకుని ముఖ్యమంత్రి స్థాయికి చేరుకున్నానని గుర్తు చేశారు. తల్లిదండ్రులు ఆత్మగౌరవంతో బ్రతికేలా విద్యార్థులంతా విద్యలో రాణించాలని సూచించారు. ఐఏఎస్ లు, ఐపీఎస్ లు, అధికారులుగా, రాజకీయ నాయకులుగా విద్యార్థులు ఎదగాలని ఆకాంక్షించారు. విద్యా వ్యవస్థను బలోపేతం చేసేందుకు ప్రభుత్వం ఎన్నో విప్లవాత్మక నిర్ణయాలు తీసుకుందని సీఎం గుర్తు చేశారు. విద్యార్థులకు నాణ్యమైన యూనిఫాంతో పాటు కిట్స్ ను అందిచే ప్రణాళికతో ప్రభుత్వం ముందుకు వెళుతోందన్నారు. విద్యార్థుల మధ్య కుల వివక్షను దూరం చేసేందుకు యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ ను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. విద్యార్థులకు నైపుణ్య శిక్షణ అందించేందుకు యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ ఏర్పాటు చేశామని, డిసెంబరు 9న యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ భవనాన్ని ప్రారంభించుకోబోతున్నట్లు సీఎం వెల్లడించారు. ఒలింపిక్స్ లక్ష్యంగా యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ ఏర్పాటు చేశామని, ఇందుకోసం విద్యార్థులకు క్రీడల్లో శిక్షణ అందించే కార్యక్రమాన్ని చేపట్టామన్నారు. క్రీడలను ప్రోత్సహించడంలో భాగంగా ఫుట్ బాల్ దిగ్గజం మెస్సీని హైదరాబాద్ నగరానికి తీసుకువచ్చి విద్యార్థులతో ఫుట్ బాల్ ఆడించామని తెలిపారు. దీనిపై కొందరు రాజకీయ విమర్శలు చేశారని, కడుపులో కుల్లు పెట్టుకుని రాజకీయం చేయాలనుకుంటున్న వాళ్లకు భవిష్యత్ లో ప్రజలు ప్రతిపక్ష హోదా కూడా మిగల్చరని హెచ్చరించారు. విమర్శించే వాళ్లకు ఆరుట్ల తెలంగాణ పబ్లిక్ స్కూల్ ను చూపించాలని పిలుపునిచ్చారు. ప్రజా ప్రభుత్వానికి అంతా అండగా నిలిస్తే అద్భుతాలని సృష్టిస్తామని, తెలంగాణను దేశానికి రోల్ మోడల్ గా తీర్చి దిద్దుతామని ఆయన అన్నారు.

ఈ కార్యక్రమంలో మంత్రి మంత్రి శ్రీధర్ బాబు, ప్రభుత్వ సలహాదారు కే.కేశవరావు, ఎంపీలు వేం నరేందర్ రెడ్డి, రఘువీర్ రెడ్డి, శాసన మండలి చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి, ఎమ్మెల్యేలు మల్ రెడ్డి రంగారెడ్డి, యెన్నం శ్రీనివాస్ రెడ్డి, విద్యా కమిషన్ ఛైర్మన్ ఆకునూరి మురళి, సభ్యులు, వివిధ కార్పోరేషన్ల ఛైర్మన్లు పాల్గొన్నారు.

**హెలిప్యాడ్ నుంచి స్కూల్ బస్సులో...**

తెలంగాణ ప్రభుత్వం ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థుల కోసం ఏర్పాటు చేసిన తెలంగాణ పబ్లిక్ స్కూల్ బస్సును ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పరిశీలించారు. హెలికాప్టర్ నుంచి దిగిన అనంతరం మంత్రి శ్రీధర్ బాబు, ఎంపీలు, ఎమ్మెల్యేలతో కలిసి హెలిప్యాడ్ నుంచి స్కూల్ ప్రాంగణం వరకు స్కూల్ బస్సులోనే ప్రయాణించారు. స్కూల్ ప్రాంగణానికి చేరుకున్న అనంతరం పైలాన్ ఆవిష్కరించి స్కూల్ మేనేజ్ మెంట్ కమిటీలతో సంభాషించారు. థాంక్యూ సీఎం అంటూ తనకు స్వాగతం పలికిన విద్యార్థులను ఆప్యాయంగా పలకరించారు.

**పూరీ చేసి.. కిచెన్ ను పరిశీలించి..**

విద్యార్థులతో కలిసి బ్రేక్ ఫాస్ట్ చేసిన సీఎం, బ్రేక్ ఫాస్ట్ తయారు చేసే కిచెన్ పరిశీలించారు. నేను మీలా పూరీ చేయగలనా అంటూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పూరీ చేసి వంట చేసే మహిళలతో సరదాగా సంభాషించారు. అనంతరం ప్రీ-ప్రైమరీ తరగతి గదులను సందర్శించి చైల్డ్ లెర్నింగ్ యాక్టివిటీని సీఎం పరిశీలించారు. పాఠశాలలో లైబ్రరీ, తరగతి గదులు, ఇన్నోవేషన్ ల్యాబ్, ఫిజిక్స్, బాటనీ, కెమిస్ట్రీ ల్యాబ్స్ ను సందర్శించారు.

**జామ మొక్కను నాటిన సీఎం**

తెలంగాణ పబ్లిక్ స్కూల్ ప్రారంభోత్సవం సందర్భంగా పాఠశాల ఆవరణలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జామ మొక్కను నాటారు. అనంతరం డాన్స్, మ్యూజిక్ రూమ్ ను సందర్శించి అక్కడి యాక్టివిటీని తెలుసుకున్నారు. అటు నుంచి ఫుట్ బాల్ గ్రౌండ్ కు వెళ్లి విద్యార్థులతో కాసేపు ఫుట్ బాల్ ఆడారు. అనంతరం బహిరంగ సభకు చేరుకుని విద్యార్థులు, స్థానికులను ఉద్దేశించి ప్రసంగించారు.

# ఇందిరమ్మ రాజ్యంలో పేదల సొంతింటి కల నెరవేరుస్తున్నాం

మొదటి పేజీ తరువాయి...

సంక్షేమాన్ని పట్టించు కోలేదని అన్నారు. ఇంది రమ్మ ఇళ్ల నిర్మాణం తో రాష్ట్రంలోని పేద ప్రజల సొంతింటి కలను నిజం చేస్తూ ముందుకు సాగుతు న్నామని మంత్రి అడ్లూరి తెలిపారు. బీఆర్ఎస్ పాలన లో ఒక డబుల్ బెడ్ రూమ్ ఇంటి నిర్మాణం చేయలేదని మంత్రి అన్నారు. ధర్మపురి నియోజకవర్గాన్ని నియంతల ఏలిన కొప్పుల ఈశ్వర్ ఏనాడైనా ఒక గ్రామం లో ప్రభుత్వం తరఫున ఇండ్లు నిర్మించి గృహ ప్రవేశం లో పాల్గొన్నారా అని ప్రశ్నించారు. పేదల కోసం నిర్మిస్తున్న ఇళ్లపై సైతం బీఆర్ఎస్ నాయకులు విషం కక్కుతున్నారని మంత్రి అడ్లూరి ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజా ప్రతినిధిగా గృహ ప్రవేశ వేడుకల్లో పాల్గొనడం సంతోషంగా ఉందని మంత్రి లక్ష్మణ్ కుమార్ అన్నారు. ఇంది రమ్మ ఇంటి లబ్ధిదారులకు ప్రభుత్వం నేరుగా వారి ఖాతాల్లో డబ్బులు జమ చేస్తుందని మంత్రి తెలిపారు. అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి రానున్న రోజుల్లో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం చేస్తామని మంత్రి హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా కొండాపూర్ ప్రభుత్వ పాఠశాల లో ఏర్పాటుచేసిన సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమం లో మంత్రి పాల్గొన్నారు. ఇట్టి కార్యక్రమం లో పిసిసి మెంబెర్ వెల్గటూర్ మండల అధ్యక్షులు తాటిపర్తి శైలేందర్ రెడ్డి, డి రాజిరెడ్డి, ఎండపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గెల్లు చంద్రశేఖర్ యాదవ్, ప్రధాన కార్యదర్శి కందికట్ల రాజేశం, సింగిల్ విండో ఛైర్మన్ గూడ రాంరెడ్డి, ఉపసర్పంచ్ విజయ్, సర్పంచ్ లు గొల్లపల్లి మల్లేశం గౌడ్, లావణ్య-మొగిలి, తిరుపతి, సోమిశెట్టి రమేష్, గాజుల విజయ్, గెల్లు శ్రీనివాస్, హో?లోజ్ శ్రీనివాస్, శ్రవణ్ రెడ్డి, జితేందర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# తెలంగాణ యువతకు అంతర్జాతీయ విద్యా అవకాశాలపై చర్చ

## చిచెస్టర్ విశ్వవిద్యాలయ ప్రతినిధులతో మంత్రి వాకిటి శ్రీహరి ప్రత్యేక సమావేశం



హైదరాబాద్, జూన్ 17 (ప్రజాకలం) :

తెలంగాణ యువతకు ప్రపంచ స్థాయి విద్య, నైపుణ్యాభివృద్ధి అవకాశాలు కల్పించే దిశగా రాష్ట్ర ప్రభుత్వం మరో అడుగు ముందుకు వేసింది. యునైటెడ్ కింగ్‌డమ్‌లోని ప్రతిష్టాత్మక చిచెస్టర్ విశ్వవిద్యాలయం ప్రతినిధులతో రాష్ట్ర పశుసంవర్ధక, పాడి పారిశ్రామిక అభివృద్ధి, మత్స్య, క్రీడలు ఒ యువజన సర్వీసుల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి బుధవారం ప్రత్యేక సమావేశం నిర్వహించి విద్యా సహకారం, విద్యార్థుల మార్పిడి కార్యక్రమాలు, ఉన్నత విద్యా అవకాశాలపై విస్తృతంగా చర్చించారు.

హైదరాబాద్‌లో జరిగిన ఈ సమావేశంలో తెలంగాణ రాష్ట్రం మరియు చిచెస్టర్ విశ్వవిద్యాలయం మధ్య విద్యా, పరిశోధన, నైపుణ్యాభివృద్ధి రంగాల్లో పరస్పర సహకార అవకాశాలను పరిశీలించారు. రాష్ట్ర యువత అంతర్జాతీయ స్థాయి విద్యను అందిపుచ్చుకుని ప్రపంచ ఉద్యోగ మార్కెట్‌లో పోటీపడేలా భాగస్వామ్య కార్యక్రమాలు రూపొందించాలని మంత్రి వాకిటి శ్రీహరి సూచించారు.

ఈ సందర్భంగా విశ్వవిద్యాలయ ప్రతినిధులు తమ విద్యా కార్యక్రమాలు, పరిశోధన అవకాశాలు, అంతర్జాతీయ విద్యార్థుల కోసం అమలు చేస్తున్న ప్రత్యేక పథకాలు, విద్యార్థుల మార్పిడి కార్యక్రమాల గురించి వివరించారు. తెలంగాణ విద్యార్థులకు నాణ్యమైన ఉన్నత విద్య, గ్లోబల్ ఎక్స్‌పోజర్ కల్పించేందుకు సహకరించేందుకు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు.

అనంతరం మంత్రి వాకిటి శ్రీహరి చిచెస్టర్ విశ్వవిద్యాలయ ప్రతినిధులను శాలువాతో సన్మానించి అభినందించారు.

ఈ సమావేశంలో రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ ఛైర్మన్ శివసేనారెడ్డి, చిచెస్టర్ విశ్వవిద్యాలయ ప్రతినిధి ఒలివియా మెక్‌లాగ్లిన్, సంబంధిత శాఖల అధికారులు, ఇతర ప్రతినిధులు పాల్గొన్నారు.

## బాసర త్రిబుల్ ఐటీ లో

# ఏం జరుగుతుంది..?

మొదటి పేజీ తరువాయి...

కానున్న నేపథ్యంలో బుధవారం కళాశాలలో ఓ ఘటన చోటుచేసుకుంది. సంగారెడ్డి జిల్లాకు చెందిన అస్మిత, ఈ2 అనే విద్యార్థిని బాలికల వసతి గృహం పై నుండి ప్రమాదవశాత్తు దూకింద లేదా ఆత్మహత్యకు పాల్పడిందా అనే కోణంలో సందిగ్ధంగా ఉండడంతో ఇప్పటివరకు అధికారులు ఎలాంటి ప్రకటన జారీ చేయకపోవడంతో, కనీసం విషయాన్ని బయట పెట్టకుండా ప్రస్తుతం చికిత్స నిమిత్తం బాలికను నిజాంబాద్ ఆసుపత్రికి తరలించినట్లు విశ్వాసనీయ సమాచారం ఈ నేపథ్యంలో బాసర త్రిబుల్ ఐటీలు అసలు ఏం జరుగుతుంది...? అని కొందరు కళాశాలలో చదువుతున్న విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులతో పాటు స్థానికులు ఆశ్చర్యానికి గురవుతున్నారు. ఇలా జరగటానికి కారణం ఎవరు విద్యార్థుల లోపమా అధికారుల శాపమా.. అంటూ కొందరు తమ తమ అభిప్రాయాలను వ్యక్తం చేస్తున్నారు. ఈ ఘటన జరగడం వలన ఎందుకు గోప్పేంద ఉంచడం జరుగుతుందని కొన్ని సంఘ నాయకులతో పాటు ప్రజాప్రతినిధులు పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు

# పేదలు సన్న బియ్యం తినాలి

మొదటి పేజీ తరువాయి...

ఆయా పంటలకు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో మంచి డిమాండ్ ఉండడం వల్ల రైతులకు మేలు జరుగుతుందని అన్నారు. మేలుజాతి వంగడాలు సమృద్ధిగా ఉన్నాయని.. కాబట్టి వీటిని సాగు చేస్తే రైతులకు ఆదాయం గణనీయంగా ఉంటుదని వ్యవసాయ కమిషన్ తెలిపింది. ప్రభుత్వం ఈ వంగడాలకు అత్యంత ప్రాధాన్యత ఇచ్చి, గ్రామ గ్రామాన రైతులను చైతన్యపరచడానికి ప్రత్యేక అవగాహన సదస్సులు ఏర్పాటు చేయాలని కమిషన్ తెలిపింది. రాబోయే సీజన్లలో ఈ రకాలను పెద్ద ఎత్తున ప్రోత్సహించడం ద్వారా అటు రైతులకు అదనపు ఆదాయం, ఇటు మార్కెట్ రంగానికి పూర్తి ప్రయోజనం చేకూరుతుందని, వరి సాగులో తెలంగాణ రాష్ట్రం మరింత లాభదాయకమైన దిశగా అడుగులు వేస్తుందని వ్యవసాయ కమిషన్ సైతం కేబినెట్ సబ్ కమిటీకి నివేదించింది. ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా.. కొనుగోళ్ళకు తగ్గిస్తూ మనల్ని ఇబ్బంది పెడుతోందని వ్యవసాయ కమీషన్ తెలిపింది. అంతేకాక బాయిల్డ్ రైస్ ను ఏమాత్రం కొనుగోలు చేయడం లేదని స్పష్టం చేసింది. రాష్ట్ర రైతాంగాన్ని కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఇబ్బందులకు గురిచేస్తోందని తెలిపింది. ఈ సమావేశంలో రైతు కమిషన్ ఛైర్మన్ కోదండరెడ్డి, సీడ్ కార్పోరేషన్ ఛైర్మెన్ అన్వేష్ రెడ్డి, సివిల్ సప్లై కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర, జాతీయ మిల్లర్ల సంఘం అధ్యక్షుడు దేవేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# గుడిసెలు లేని తెలంగాణే ప్రభుత్వ లక్ష్యం

మొదటి పేజీ తరువాయి...

గుర్తించేందుకు సమగ్ర సర్వే చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ వద్ద ఇప్పటికే ఉన్న సమాచారాన్ని క్షేత్రస్థాయిలో ధృవీకరించి, వాస్తవ పరిస్థితులను పరిశీలించి అర్హుల జాబితాను సిద్ధం చేయాలని సూచించారు. ప్రజాపాలన కార్యక్రమంలో రాష్ట్రవ్యాప్తంగా సుమారు 75 వేల మంది తాము గుడిసెల్లో నివసిస్తున్నామని దరఖాస్తు చేసుకున్నారని, ఆ దరఖాస్తులన్నింటినీ ప్రత్యక్షంగా పరిశీలించి నిజమైన అర్హులను గుర్తించాలని ఆదేశించారు. ఎంపీడీవో స్థాయిలో జాబితాలను సిద్ధం చేసి సంబంధిత ఇన్‌చార్జి మంత్రుల ఆమోదానికి పంపించాలని సూచించారు. సర్వే ప్రక్రియలో పూర్తి పారదర్శకత పాటించాలని, అర్హుల ఎంపికలో కులం, మతం, పార్టీ అనే తేడా లేకుండా ఎటువంటి పొరపాట్లు, వివక్షకు తావు లేకుండా అనర్హుల చొరబాటుకు అవకాశం లేకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని మంత్రి గారు స్పష్టం చేశారు.

**దరఖాస్తు చేసుకోని గుడిసెల వాసులకు అవకాశం**

గుడిసెల్లో నివసిస్తూ గతంలో ప్రజాపాలన లేదా ఇతర కార్యక్రమాల్లో దరఖాస్తు చేసుకోని నిరుపేద కుటుంబాలు ఇప్పుడు కూడా స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవచ్చని మంత్రి గారు తెలిపారు. అటువంటి దరఖాస్తులను కూడా క్షేత్రస్థాయిలో పరిశీలించి అర్హులైన వారికి అవకాశం కల్పించనున్నట్లు వెల్లడించారు.

**రెండో విడతలో 2.50 లక్షల ఇళ్లు**

రెండో విడతలో రాష్ట్రవ్యాప్తంగా 2.50 లక్షల ఇళ్ల నిర్మాణానికి ప్రభుత్వం నిర్ణయం తీసుకున్న నేపథ్యంలో క్షేత్రస్థాయిలో అన్ని ఏర్పాట్లు వేగవంతం చేయాలని మంత్రి గారు సూచించారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి 2,000 ఇళ్ల చొప్పున మంజూరు చేసిన నేపథ్యంలో అర్హుల ఎంపికను పూర్తిస్థాయి పారదర్శకతతో నిర్వహించాలని అధికారులను ఆదేశించారు.

**రూఫ్ రీప్లేస్‌మెంట్ పథకానికి ప్రత్యేక ప్రాధాన్యత**

పేదల నివాస భద్రతను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం రూఫ్ రీప్లేస్‌మెంట్ పథకాన్ని అమలు చేస్తున్నామని మంత్రి గారు తెలిపారు. రెండో విడతలో భాగంగా ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి 500 ఇళ్ల చొప్పున రాష్ట్రవ్యాప్తంగా 50 వేల ఇళ్లను ఈ పథకం కింద ఎంపిక చేయనున్నట్లు వెల్లడించారు.

గోడలు, పునాదులు బలంగా ఉన్నప్పటికీ పైకప్పులు టార్పాలిన్ షీట్లు, రేకులు, నాపరాళ్లు లేదా ప్రమాదకర పరిస్థితుల్లో ఉన్న పైకప్పుల కింద నివసిస్తూ ఇబ్బందులు పడుతున్న కుటుంబాలను గుర్తించి వారికి ఆర్‌సీసీ స్లాబ్ నిర్మాణం కోసం రూ.2 లక్షల వరకు ఆర్థిక సహాయం అందించనున్నట్లు తెలిపారు.

**అసంపూర్తి ఇళ్లకు కూడా అవకాశం**

గతంలో వివిధ గృహ నిర్మాణ పథకాల కింద మంజూరై ఇప్పటికీ అసంపూర్తిగా ఉన్న ఇళ్లను క్షేత్రస్థాయిలో మరోసారి పరిశీలించాలని మంత్రి ఆదేశించారు. పాత ఇందిరమ్మ పథకం కింద మంజూరై బేస్మెంట్ స్థాయి లేదా పైకప్పు స్థాయిలో నిలిచిపోయిన ఇళ్లను కూడా ఈ పథకంలో చేర్చవచ్చని పేర్కొన్నారు.

అలాగే గృహలక్ష్మి పథకం కింద నిర్మాణాలు మధ్యలో నిలిచిపోయిన గృహాలను కూడా గుర్తించి రూఫ్ అప్‌గ్రేడేషన్ కార్యక్రమం ద్వారా పూర్తి చేయడానికి చర్యలు తీసుకోవాలని సూచించారు.

**లబ్ధిదారుడే ఇంటి నిర్మాణదారు...**

బీఎల్‌సీ విధానంలో లబ్ధిదారుడే తన ఇంటిని నిర్మించుకొనే అవకాశం కల్పించామని మంత్రిగారు తెలిపారు. ప్రధానంగా పట్టణ ప్రాంతాల్లో స్థలాల కొరతను దృష్టిలో పెట్టుకొని చిన్న స్థలాలు కలిగిన లబ్ధిదారులకు అవసరాన్ని బట్టి గ్రౌండ్ ప్లస్ వన్ నిర్మాణాలకు కూడా అనుమతి ఇవ్వవచ్చని పేర్కొన్నారు. గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో కేవలం రెండున్నర సంవత్సరాల కాలం లో దశాబ్దాల పేదల సొంతింటి కలలను సాకారం చేస్తున్నామని మొదటి విడత ఇందిరమ్మ ఇళ్ల పథకం విజయవం తమైందని, ఇందిరమ్మ ఇండ్ల రెండో విడత ద్వారా లక్షలాది పేద కుటుంబాల జీవితాల్లో వెలుగులు నింపబోతున్నాం అని మంత్రి గారు అన్నారు.

## ‘సర్’ ప్రక్రియలో ముస్లింల ఓట్లే

# టార్గెట్ చేస్తారు

## - మంత్రి అజారుద్దీన్ సంచలన ఆరోపణలు



హైదరాబాద్, జూన్ 17 : ‘సర్’ ప్రక్రియతో ముస్లింల ఓట్లను తొలగించే అవకాశముందని తెలంగాణ మంత్రి అజారుద్దీన్ షాకింగ్ కామెంట్స్ చేశారు. ‘సర్’ అందరి అంశమైనా.. ముస్లింల ఓట్లనే టార్గెట్ చేస్తారని ఆరోపించారు. పశ్చిమబెంగాల్, బిహార్‌లో ముస్లింల ఓట్లు తొలగించి బీజేపీ అధికారంలోకి వచ్చిందని విమర్శించారు. తెలంగాణలోనూ అలాంటి కుట్రలకు పాల్పడే ఛాన్స్ ఉందని ఆరోపించారు. బుధవారం గాంధీభవన్‌లో మీడియాతో మంత్రి అజారుద్దీన్ మాట్లాడారు. ‘సర్’ అంశంలో ప్రజలు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ఎవరి ఓటుని వాళ్లే కాపాడుకునే బాధ్యత తీసుకోవాలని సూచించారు. ‘సర్’లో తొలగించే ఓట్లతో గెలుపు, ఓటములు ఆధారపడి ఉంటాయని పేర్కొన్నారు.

**తెలుగులో మాట్లాడటం ఇబ్బందిగా ఉంటుంది..**

తాను ఎప్పుడూ మాట్లాడినా.. నిజాయితీగా మాట్లాడుతానని మంత్రి అజారుద్దీన్ తెలిపారు. తనకు తెలుగు రాయడం, చదవడం వచ్చు అని వివరించారు. తెలుగులో మాట్లాడటం మాత్రం కొంత ఇబ్బందిగా ఉంటుందని అన్నారు. చిన్నప్పుడు తెలుగులో రాయడం, చదవడం ప్రాక్టీస్ చేసేవాడినని తెలిపారు. తెలుగులో మాట్లాడితే తప్పులు పోతే కొంత ఇబ్బందిగా ఉంటుందని చెప్పారు. తనకు సులువుగా ఉండే భాషలోనే తాను మాట్లాడుతానని అన్నారు. తమ ప్రభుత్వంపై ప్రతిపక్షాలు అనవసరపు విమర్శలు చేస్తూనే ఉంటాయని ధ్వజమెత్తారు. సీఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలో తెలంగాణలో అద్భుతమైన పాలన అందిస్తున్నామని వ్యాఖ్యానించారు.

**విద్యారంగంపై సీఎం ప్రత్యేక శ్రద్ధ..**

విద్యారంగంపై సీఎం ప్రత్యేక శ్రద్ధ చూపిస్తున్నారని మంత్రి ఉద్ఘాటించారు. కేసీఆర్ హయాంలో పెండింగ్‌లో పెట్టిన ఫీజు రీయింబర్స్‌మెంట్‌ని తమ ప్రభుత్వం చెల్లిస్తోందని స్పష్టం చేశారు.

తాను మంత్రిగా బాధ్యతలు స్వీకరిం చిన తర్వాత చాలామంది పేదలకు సాయపడ్డానని.. పలు సమస్యలు పరిష్కరించానని తెలిపారు. తనకు పబ్లిసిటీపై మోజు లేదని అన్నారు. 200 మందికి పైగా ఆయా సమస్యలు పరిష్కరించాలని తనకు దరఖాస్తులు ఇచ్చారని తెలిపారు. ప్రజల సమస్యలను వెంటనే పరిష్కరించాలని అధికారులకు సూచించానని మంత్రి అజారుద్దీన్ పేర్కొన్నారు.

## TGMSIDC సంస్థ పారదర్శకంగా

# సేవలు అందించాలి

మొదటి పేజీ తరువాయి...

కేంద్రాల కు 15 శాశ్వత భవనాల నిర్మాణం కోసం ప్రతిపాదనలు సిద్ధం చేయాలని మంత్రి దామోదర్ రాజనర్సింహ టీజీఎంసిడీసీ అధికారులను ఆదేశించారు. సంస్థ ద్వారా కొనుగోలు చేస్తున్న మందులు, సర్జికల్స్, రీజెంట్స్, ఎక్విప్మెంట్స్ కొనుగోలు చేస్తున్న టెండర్లను పారదర్శకంగా ఉండేలా విధివిధానాలను రూపొందించాలని మంత్రి శ్రీ దామోదర్ రాజనర్సింహ అధికారులను ఆదేశించారు. టెండర్లలో పారదర్శకతను మరింత పెంచేందుకు ప్రస్తుతం ఉన్న 2 కమిటీలకు అదనంగా మరో 3 కమిటీలను కొత్తగా ఏర్పాటు చేసి, మొత్తం 5 కమిటీలను నియమించాలని మంత్రి ఆదేశించారు. సంస్థలో దీర్ఘకాలంగా పనిచేస్తున్న అధికారులను తక్షణమే బదిలీ చేయాలని మంత్రి సంస్థ వీణ గౌరవ్ ఉప్పల్ గారిని ఆదేశించారు. డైరెక్టర్ మెడికల్ ఎడ్యుకేషన్, తెలంగాణ వైద్య విధాన పరిషత్ ఆస్పత్రులలో TGMSIDC ద్వారా కొనుగోలు చేస్తున్న మందులు, ఎక్విప్మెంట్స్, సివిల్ వర్క్ లను రెగ్యులర్ గా పర్యవేక్షించడానికి తక్షణమే నోడల్ ఆఫీసర్స్ ను నియమించాలని మంత్రి ఆదేశించారు. TGMSIDC లో టెండర్ల ద్వారా కొనుగోలు చేస్తున్న మందులు, ఎక్విప్మెంట్, సర్జికల్, రీజెంట్స్ లను నెలవారీగా, విధిగా సమీక్షించుకోవాలని మంత్రి శ్రీ దామోదర్ రాజనర్సింహ అధికారులను ఆదేశించారు.అన్ని స్థాయిల ఆసుపత్రులకు (ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, సామాజిక ఆరోగ్య కేంద్రాలు, ఏరియా ఆసుపత్రులు, జిల్లా ఆసుపత్రులు) అవసరమైన ఎక్విప్మెంట్ కు సంబంధించి ఒక ప్రామాణిక జాబితాను తయారు చేసి, నిర్వహించాలని మంత్రి అధికారులను ఆదేశించారు. దీని వలన అన్ని స్థాయిల ఆసుపత్రులలో ఏకరూపత ఉంటుందన్నారు మంత్రి శ్రీ దామోదర్ రాజనర్సింహ .మందుల సరఫరా వ్యవస్థను మరింత బలోపేతం చేసేందుకు, CURE ప్రాంతంలో ప్రస్తుతం ఉన్న 2 జమీ కేంద్రాలకు అదనంగా మరో 4 కొత్త జమీ కేంద్రాలను ఏర్పాటు చేయాలని మంత్రి దామోదర్ రాజనర్సింహ ఆదేశించారు .ఈ సమీక్షలో హిమోఫిలియా బాధితులకు ప్రభుత్వం అండగా ఉందన్నారు. హిమోఫిలియా బాధితులకు నెల వారిగా అవసరమైన మందులను ఉచితంగా అందించాలని మంత్రి దామోదర్ రాజనర్సింహ అధికారులను ఆదేశించారు. ఈ మందులను జనరల్ ఆసుపత్రుల ద్వారా బాధితులకు అందుబాటులో ఉంచాలని మంత్రి స్పష్టం చేశారు. హిమోఫిలియా - A రోగులకు ఉపయోగించే Emicizumab మందులను ప్రస్తుతం ఉస్మానియా, గాంధీ, నీలోఫర్ హాస్పిటల్ లో అందుబాటులో ఉందని మంత్రి కి కార్పొరేషన్ అధికారులు వివరించారు. అదనంగా ఖమ్మం, వరంగల్ ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో అందుబాటులో ఉండేలా చర్యలు చేపట్టాలని మంత్రి శ్రీ దామోదర్ రాజనర్సింహ గారు అధికారులు ఆదేశించారు.ఈ సమీక్ష సమావేశంలో TGMSIDC కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ గౌరవ్ ఉప్పల్, కార్పొరేషన్ అధికారులు జుణ ఇంచార్జి వెంకటేశ్వర్లు,సంస్థ అధికారులు పాల్గొన్నారు.

# నిధుల మంజూరు కి కోరుట్ల ఎమ్మెల్యే వినతి

## – ఇరిగేషన్ శాఖ ఈఎన్‌సీ రమేష్ బాబు ను కలిసిన ఎమ్మెల్యే



మెట్ పల్లి:కోరుట్ల ప్రతినిధి జూన్ 17 ( ప్రజా కలం) కోరుట్ల నియోజక వర్గ సాగునీటి అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయాలని తెలంగాణ రాష్ట్ర ఇరిగేషన్ శాఖ ఈఎన్‌సీ రమేష్ బాబు కు వినతిపత్రం అందించినట్లు కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ బుధవారం ఇక్కడ విలేకరులకు వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మెట్‌పల్లి పట్టణంలో కోర్టు భవన నిర్మాణానికి అవసరమైన స్థలాన్ని ఇరిగేషన్ శాఖ ఆధీనంలోని భూమి నుంచి కేటాయించాలని కోరినట్లు ఎమ్మెల్యే సంజయ్ తెలిపారు. చెరువుల పునరుద్ధరణ, కాలువల మరమ్మతులు, సాగునీటి వసతుల కోసం వివిధ అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయాలని, ఇబ్రహీంపట్నం, మల్లాపూర్, కోరుట్ల, మెట్‌పల్లి మండలాలకు సంబంధించిన పలు పనుల వివరాలను అందజేసినట్లు వివరించారు. ఇబ్రహీంపట్నం మండలం వేములకుర్తి గంగనాలా ప్రాజెక్టుకు శాశ్వత మరమ్మతుల కోసం రూ.123 లక్షల పనులు మంజూరు చేయాలని కోరారు. ఎర్రాపూర్ ఇదులకుంట చెరువుకు రూ.15.40 లక్షలతో శాశ్వత మరమ్మతులు చేపట్టాలని,మల్లాపూర్ మండలం రేగుంట మాటు కాలువ పునరుద్ధరణకు రూ.227.80 లక్షలు, వల్గొండ జగదేవిపూర్ వాగుపై సర్‌ప్లస్ వీర్–1 పునర్నిర్మాణం, బ్రీచ్ మూసివేతకు రూ.95.10 లక్షలు, గొర్రెపల్లి కొత్తకుంట చెరువు పునరుద్ధరణకు రూ.78 లక్షలు, చిట్టాపూర్ పెద్ద చెరువు గండి మూసివేతకు రూ.16.80 లక్షలు మంజూరు చేయాలని వినతిపత్రం ఇచ్చినట్లు తెలిపారు. కొరుట్ల మండలం మాదాపూర్ సమీపంలోని కొరుట్ల వాగుపై పాత ఆయకట్టు పునరుద్ధరణ, ఫీడర్ ఛానల్, గైడ్‌వాల్ తదితర పనులకు రూ.294.30 లక్షలు, కొరుట్ల ఇన్‌స్పెక్షన్ బంగ్లా నిర్వహణకు రూ.11 లక్షలు, సంగెం వద్ద కాకతీయ ప్రధాన కాలువ డి–38 డిస్ట్రిబ్యూటరీ మరమ్మతులకు రూ.19.10 లక్షలు, జోగినపల్లి డి/51 కాలువ డ్రాప్ నిర్మాణ మరమ్మతులకు రూ.9.65 లక్షలు, డి-40 డిస్ట్రిబ్యూటరీపై స్లాబ్ కల్వర్టు నిర్మాణానికి రూ.18.70 లక్షలు మంజూరు చేయాలని కోరినట్లు పేర్కొన్నారు.మెట్‌పల్లి మండలం రాములచెక్కపేట వద్ద ఐఎఫ్‌ఎఫ్‌సీపై సూపర్ పాసేజ్ వంతెన, ఫుట్ బ్రిడ్జి నిర్మాణానికి రూ.2230 లక్షలు, జగ్గాసాగర్ వద్ద హాయిస్ట్ ప్లాట్‌ఫారం, గేట్లు, రెగ్యులేటర్ల మరమ్మతులకు రూ.58 లక్షలు, జగ్గాసాగర్ పెద్ద చెరువు స్లూయిస్ మరమ్మతులకు రూ.9.30 లక్షలు, ఐఎఫ్‌ఎఫ్‌సీ ఇన్‌స్పెక్షన్ పాత్, డౌల్ బ్యాంక్ మరమ్మతులకు రూ.32 లక్షలు మంజూరు చేయాలని, రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని సాగునీటి వ్యవస్థను మరింత బలోపేతం చేయడానికి ఈ పనులు అత్యంత అవసరమని ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ తెలిపారు. ఈ అభ్యర్థనలపై సానుకూలంగా పరిశీలించి త్వరితగతిన చర్యలు తీసుకోవాలని ఈఎన్‌సీ రమేష్ బాబు ని కోరినట్లు వెల్లడించారు.

# సేవాపథంలో యువతకు ఆదర్శం

## – ఘనంగా యూత్ కాంగ్రెస్ నాయకుడు ఆలగుంట రాజేశం జన్మదిన వేడుకలు



పెద్దపల్లి,జూన్17:(ప్రజాకలం జిల్లా ప్రతినిధి)

సమాజ సేవలోనే నిజమైన పరమార్థం దాగి ఉందని,నేటి యువత సామాజిక బాధ్యతతో ముందుకు సాగాలని యూత్ కాంగ్రెస్ నాయకులు ఆలగుంట రాజేశం పిలుపునిచ్చారు.మంగళవారం ఆయన జన్మదిన వేడుకలను పురస్కరించుకుని అంతర్గాం మండల కేంద్రంతో పాటు రామగుండంలోనూ పలు సేవా కార్యక్రమాలను ఆయన అనుచరులు,యువనాయకులు ఎంతో అర్థవంతంగా నిర్వహించారు.హంగూ ఆర్భాటాలకు తావులేకుండా,సామాజిక స్పృహతో రాజేశం జన్మదిన వేడుకలను నిర్వహించడంపై పలువురు హర్షం వ్యక్తం చేశారు.ఇందులో భాగంగా అంతర్గాం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేయగా,సుమారు 30 మంది యువనాయకులు,కార్యకర్తలు ఉత్సాహంగా పాల్గొని రక్తదానం చేశారు.ఈ సందర్భంగా రాజేశం మాట్లాడుతూ రక్తాన్ని మనం సృష్టించలేం,ప్రాణాపాయ స్థితిలో ఉన్న ఒకరిని కాపాడటానికి రక్తదానం ఎంతో దోహదపడుతుంది.ప్రతి ఒక్కరూ రక్తదానాన్ని ఒక బాధ్యతగా స్వీకరించాలని పేర్కొన్నారు.అనంతరం ఆస్పత్రిలోని రోగులకు పండ్లు పంపిణీ చేశారు.అదేవిధంగా రామగుండంలోని తబిత బాలల సంరక్షణ ఆశ్రమంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఆశ్రమ పిల్లల మధ్య రాజేశం కేక్ కట్ చేసి,వారికి స్వీట్లు పంచిపెట్టారు.ఆ తర్వాత పిల్లలతో కలిసి సహపంక్తి భోజనం చేస్తూ వారితో ఆనందాన్ని పంచుకున్నారు.ఆశ్రమ నిర్వాహకులు,పిల్లలు రాజేశంకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.రక్తదానం,అన్నదానం వంటి సేవా కార్యక్రమాల ద్వారా తన పుట్టినరోజును జరుపుకోవటం ద్వారా ఆలగుంట రాజేశం నేటి యువతకు ఆదర్శంగా నిలిచారని తోటి నాయకులు కొనియాడారు.ఈ కార్యక్రమంలో దొబ్బల తరుణ్ కుమార్,ఒల్లెపు సాయికుమార్,అలకుంట సంజీవ్,బానాల రాజేష్, దండుగుల రఘు,కార్తిక్ నాయక్,దరంగుల రాజ్‌కుమార్, వరప్రసాద్, దొబ్బల వంశీ, లక్ష్మీనారాయణ,నంద తదితరులతో పాటు యూత్ కాంగ్రెస్ నాయకులు,స్థానిక యువత,వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# యాప్ ద్వారానే యూరియా కొనుగోలు చేయాలి

## జిల్లాలో రైతులకు సరిపడా యూరియా నిల్వలు – జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్

## ఎరువుల గోదాం.. విక్రయ కేంద్రాల్లో కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ



జగిత్యాల్ ప్రతినిధి జూన్ 17 (ప్రజా కలం)

జిల్లాలో రైతులకు సరిపడా యూరియా నిల్వలు అందుబాటులో ఉన్నాయని జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ తెలిపారు. బుధవారం జగిత్యాల రూరల్ మండలం పొలాస గ్రామంలోని పీఏసీఎస్ ఆధ్వర్యం లో నిర్వహిస్తున్న ఎరువుల విక్రయ కేంద్రాన్ని కలెక్టర్ అకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా యూరియా అప్ ద్వారా విక్రయాల ను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూ రైతులకు కావలిసిన యూరియా నిల్వలు జిల్లాలో అందుబాటులో ఉన్నాయని అన్నారు. సహకార శాఖ ఆధ్వర్యంలో నిర్వహించ తలపెట్టిన గోదాముల నిర్మాణానికి సంబంధించి పనులు తక్షణమే చేపట్టాలని జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ జిల్లా సహకార అధికారి మనోజ్ కుమార్ ను ఆదేశించారు.జగిత్యాల రూరల్ మండలం జాబితాపూరు గ్రామంలో గోదాముల నిర్మాణానికి సంబంధించి ప్రదిపాదిత స్థలాన్ని పరిశీలించారు.జిల్లాలో పెరుగుతున్న పంటల దిగుబడికి అనుగుణంగా గోదాముల నిర్మాణానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. నాబార్డ్ సహకారంతో సహకార శాఖ ఆధ్వర్యంలో ప్రతిపాదిత గోదాముల నిర్మాణం తో జాబితాపూరు ప్రాంతం జిల్లాలో ధాన్యం నిల్వ కేంద్రంగా మారుతుందని అన్నారు. రాష్ట్ర గిడ్డంగుల సంస్థ ఆధ్వర్యంలో నిర్మిస్తున్న గోదాముల నిర్మాణాన్ని పరిశీలించారు. అదేవిధంగా అంతర్గాం గ్రామంలో ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణానికి స్థలాన్ని పరిశీలించారు. ఈ పరిశీలనలో జిల్లా సహకార అధికారి చెరుకు మనోజ్ కుమార్, జిల్లా వ్యవసాయ అధికారి వి.భాస్కర్, ఏ డి ఏ నాయక్, రూరల్ తాశీల్దార్ హకీం మరియు తదితరులు ఉన్నారు.

# పేకాట స్థావరంపై పోలీసుల దాడి

మెట్ పల్లి:(కోరుట్ల) ప్రతినిధి జూన్ 17 (ప్రజాకలం) విశ్వసనీయ సమాచారం మేరకు కోరుట్ల పోలీస్ స్టేషన్ పరిధిలోని ఐలాపూర్ గ్రామ శివారులో ఓ స్థావరంపై దాడులు నిర్వహించగా పేకాట ఆడుతున్న ఆరుగురిని పట్టుకున్నట్లు కోరుట్ల ఎస్ ఐ చిరంజీవి తెలిపారు. వారి వద్ద నుండి పేకాట నిర్వహణకు ఉపయోగించిన నగదు రూ.12,280, ఆరు మొబైల్ ఫోన్లు, 3 మోటార్ సైకిళ్లను స్వాధీనం చేసుకున్నట్లు ఆయన తెలిపారు. నిందితులపై సంబంధిత చట్టాల ప్రకారం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వివరించారు. ముఖ్యంగా చట్టవిరుద్ధ కార్యకలాపాలకు దూరంగా ఉండాలని, పేకాట వంటి జూద కార్యకలాపాలలో పాల్గొనరాదని కోరుట్ల పోలీసులు సూచించారు. అక్రమ కార్యకలాపాల గురించి సమాచారం తెలిసిన వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని వెల్లడించారు.

# బాలసదన్‌లో ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానం

## – జిల్లా ఇంచార్జ్ సంక్షేమ అధికారి కాళిందిని



పెద్దపల్లి,జూన్17:(ప్రజాకలం జిల్లాప్రతినిధి)

మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో సుల్తానాబాద్‌లో శ్రీ రామ టాకీస్ సమీపంలో నిర్వహిస్తున్న బాలసదన్ లో ప్రవేశాల కోసం దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ఇంచార్జ్ జిల్లా సంక్షేమ అధికారి కాళిందిని బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. అనాథలు, విడిచిపెట్టబడిన వారు,క్లిష్ట పరిస్థితులను ఎదుర్కొంటున్న 6 నుండి 18 సంవత్సరాల లోపు బాలికలు ప్రవేశానికి అర్హులని ఆయన పేర్కొన్నారు. అర్హత కలిగిన బాలికల తల్లిదండ్రులు,సంరక్షకులు, సంబంధిత అధికారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రవేశాలకు సంబంధించిన మరిన్ని వివరాల కోసం 6300398362 ఫోన్ నంబర్‌ను సంప్రదించవచ్చని జిల్లా సంక్షేమ అధికారి ఆ ప్రకటనలో తెలిపారు.

# ప్రతి భవన నిర్మాణ కార్మికుడు లేబర్ కార్డు పొందాలి

## - భవన నిర్మాణ కార్మిక సంఘ జిల్లా నిర్మాణ మహాసభ సక్సెస్

## - ముఖ్య అతిథిగా పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షుడు మారగోని ప్రవీణ్ కుమార్ - కార్మిక హక్కులు, సంక్షేమ పథకాల అమలుపై నేతల కీలక చర్చ



మెట్ పల్లి:(కోరుట్ల) ప్రతినిధి జూన్ 17 (ప్రజాకలం) ప్రతి భవన నిర్మాణ కార్మికుడు లేబర్ కార్డు పొందాలని మారగోని ప్రవీణ్ కుమార్ వెల్లడించారు. మెట్‌పల్లి పట్టణంలోని లిమ్రా గార్డెన్స్‌లో తెలంగాణ రాష్ట్ర భవన నిర్మాణ కార్మిక సంఘం జగిత్యాల జిల్లా నిర్మాణ మహాసభను నిర్వహించారు. ఈ మహాసభకు జిల్లా అధ్యక్షుడు ఏశమేని గణేశ్, ప్రధాన కార్యదర్శి రామిల్ల రాంబాబు లు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా, భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మారగోని ప్రవీణ్ కుమార్ పతాక ఆవిష్కరణ చేసి కార్యక్రమాన్ని సభను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో విశిష్ట అతిథులుగా,సిపిఐ జగిత్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి చెన్న విశ్వనాథం, రాష్ట్ర సహాయ కార్యదర్శి , జిల్లా ఇంచార్జి కడారి రాములు, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు సుతారి రాములు, ప్రధాన కార్యదర్శి ఎం.డి. ముక్రం తదితరులు హాజరై కార్మికుల సమస్యలపై విస్తృతంగా మాట్లాడారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు మారగోని ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ ప్రతి భవన నిర్మాణ కార్మికుడు తప్పనిసరిగా లేబర్ కార్డు పొందాలని సూచించారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. అలాగే 60 ఏళ్లు పైబడిన కార్మికులకు నెలకు రూ.6,000 పెన్షన్ అమలు చేయాలని, మ్యారేజ్ గిఫ్ట్, బర్త్ క్లెయిమ్, డెత్ క్లెయిమ్ వంటి సంక్షేమ పథకాలను త్వరితగతిన విడుదల చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. కార్మికుల వేతనాలు సకాలంలో చెల్లింపు, పని స్థలాల్లో భద్రతా ప్రమాణాల అమలు, ప్రమాద భీమా సౌకర్యాల పెంపు, ఇఎస్ఐ సౌకర్యాల విస్తరణ, అలాగే భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు ద్వారా నిధుల పారదర్శక వినియోగం వంటి అంశాలపై కూడా నేతలు, కార్మికులకు మౌలిక సదుపాయాలు, ఆరోగ్య భద్రత, శిక్షణ కార్యక్రమాలు, సంక్షేమ పథకాల అమలులో జాప్యం లేకుండా చర్యలు తీసుకోవాలని సమావేశంలో ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమనికి, ఏఐటీయూసీ నాయకులు ఎండి ఉస్మాన్, మేడిశెట్టి కిరణ్ కుమార్ మామిడి రాజన్న, హనుమంతు, ఉపాధ్యక్షుడు గద్దల బాలరాజ్, బిజినపల్లి మనోహర్, మాతంగి శ్రావణ్, చౌదరి శివకుమార్, బజరంగ్, సంజీవ్, దప్పు శీను, నల్ల రాజయ్య, శ్రీను, ఊదాల రాకేష్, భీమనాతి విజయ్, ఆరేపల్లి గంగాధర్,లతోపాటు, పదకొండు మండలాల ప్రతినిధులు, సుమారు 200 మంది సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# జిల్లాలో సమృద్ధిగా యూరియా నిల్వలు

## జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష - రైతులకు ఎలాంటి కొరత లేకుండా పకడ్బందీగా ఎరువుల సరఫరా



పెద్దపల్లి,జూన్17:(ప్రజాకలం జిల్లాప్రతినిధి) ప్రస్తుత వానాకాలం–2026 సీజన్‌కు సంబంధించి పెద్దపల్లి జిల్లాలో యూరియా నిల్వలు సమృద్ధిగా అందుబాటులో ఉన్నాయని,రైతులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఒక ప్రకటనలో తెలిపారు.జిల్లాలో ప్రస్తుతం18,750 మెట్రిక్ టన్నుల యూరియా సుమారు 4,12,511 బస్తాలు నిల్వ ఉందని,ఇవి యూరియా బుకింగ్ యాప్ ద్వారా పంపిణీకి సిద్ధంగా ఉన్నాయని ఆయన వివరించారు. రామగుండం ఫర్టిలైజర్స్ అండ్ కెమికల్స్ లిమిటెడ్ తో పాటు ఇతర కంపెనీల నుంచి నిరంతరం ఎరువుల నిల్వలు జిల్లాకు అందుతున్నాయని పేర్కొన్నారు.వానాకాలం సీజన్‌లో రైతులకు ఎరువుల సరఫరాలో ఎటువంటి ఇబ్బందులు లేకుండా వ్యవసాయ శాఖ అన్ని ఏర్పాట్లు చేసిందని కలెక్టర్ స్పష్టం చేశారు.అయితే, ఎల్‌నినో ప్రభావంతో వర్షాలు ఆశించిన స్థాయిలో కురవకపోవడం వల్ల విత్తనాలు వేయడంలో కొంత జాప్యం జరుగుతోందని,ఈ నేపథ్యంలోనే యూరియా బుకింగ్ యాప్‌ను తాత్కాలికంగా నిలిపివేసినట్లు తెలిపారు.మరో రెండు మూడు రోజుల్లోనే యాప్‌ను తిరిగి అందుబాటులోకి తెస్తామని,రైతులందరికీ ఎరువులు పక్కా ప్రణాళికతో అందజేస్తామని ఆయన భరోసానిచ్చారు.

# గ్రామాల్లో శాంతిభద్రతల పరిరక్షణే లక్ష్యం

## సుల్తానాబాద్ సీఐ రంజిత్‌రావు – గంగారంలో పోలీసుల కార్డన్ సెర్చ్



పెద్దపల్లి,జూన్ 17:(ప్రజాకలం జిల్లా ప్రతినిధి)

గ్రామీణ ప్రాంతాల్లో నేరాల నియంత్రణ మరియు శాంతిభద్రతల పరిరక్షణే ధ్యేయంగా పోలీసులు క్షేత్రస్థాయిలో తనిఖీలు నిర్వహిస్తున్నారని సుల్తానాబాద్ సీఐ రంజిత్‌రావు స్పష్టం చేశారు.బుధవారం కాల్వ శ్రీరాంపురం మండలం గంగారం గ్రామంలో ఎస్ఐ వెంకటేష్‌తో కలిసి ఆయన విస్తృత స్థాయిలో కార్డన్ సెర్చ్ నిర్వహించారు. గ్రామంలోని ప్రధాన రహదారులు,నివాస గృహాలు మరియు వాహనాలను పోలీసులు క్షుణ్ణంగా తనిఖీ చేశారు.ఈ తనిఖీలలో సరైన పత్రాలు లేని 40 ద్విచక్ర వాహనాలను పోలీసులు స్వాధీనం చేసుకోగా,గ్రామంలో అక్రమంగా విక్రయిస్తున్న 20 గుడుంబా ప్యాకెట్లను సైతం సీజ్ చేశారు.అనంతరం సీఐ రంజిత్‌రావు మాట్లాడుతూ గ్రామాల్లో అనుమానాస్పదంగా తిరిగే అపరిచిత వ్యక్తులపై నిఘా ఉంచాలని,అలాంటి వారి సమాచారాన్ని వెంటనే స్థానిక పోలీసులకు తెలియజేయాలని గ్రామస్తులను కోరారు.ముఖ్యంగా అపరిచిత వ్యక్తులకు ఎవరూ ఆశ్రయం కల్పించవద్దని సూచించారు.ఈ సందర్భంగా సైబర్ నేరాలు,గంజాయి నియంత్రణ,ట్రాఫిక్ నిబంధనలు,కొత్తచట్టాలు,మూఢనమ్మకాలపై ప్రజలకు పూర్తి అవగాహన కల్పించారు. నేరాల నియంత్రణలో ప్రజల భాగస్వామ్యం అత్యంత కీలకమని,సీసీ కెమెరాల ఏర్పాటుతో నేరస్తులను త్వరగా గుర్తించడం సులభతరమవుతుందని ఆయన స్పష్టం చేశారు.గంగారం గ్రామంలో 22 సీసీ కెమెరాలను ఏర్పాటు చేసేందుకు ముందుకు వచ్చిన సర్పంచ్ రేకుల జ్యోతి రమేష్,ఉపసర్పంచ్ వేడి అశోక్,పాలకవర్గ సభ్యుల చొరవను సీఐ అభినందించారు.ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బందితో పాటు గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

ప్రజా కలం
గురువారం, జూన్ 18, 2026

# మళ్లీ అఖండ కాంగ్రెస్..

ప్రధాని నరేంద్ర మోదీని, ఎన్డీయే ఎదుర్కోడానికి కాంగ్రెస్ భారీ స్కెచ్ వేస్తోంది. "అఖండ కాంగ్రెస్" దిశగానే అడుగులు వేస్తోంది. ప్రాంతీయ పార్టీలను కాంగ్రెస్ లో విలీనం చేయాలన్న ప్రతిపాదనలు పంపుతోంది. దీంతో రాజకీయ సమీకరణాలు మారుతున్నట్లు తెలుస్తోంది. కాంగ్రెస్ నుంచి బయటకువెళ్లి, పార్టీలు పెట్టిన నేతలను సొంతగూటికి తీసుకువచ్చేందుకు ప్రయత్నాలను మొదలు పెట్టింది. నేతలే కాదు, పార్టీలు సైతం విలీనానికి ప్రాథమిక దశలో సానుకూలంగా వుంటూ, చర్చలు సాగిస్తున్నట్లు సమాచారం. కాంగ్రెస్ లో కలిపేసి, బలమైన శక్తిగా మారాలని ఆ ప్రాంతీయ పార్టీల నేతలు ఆలోచనలో వున్నారు. ఇప్పటికే వీటికి సంబంధించిన చర్లు కూడా కొనసాగుతున్నాయి.మొదట ఈ విలీన ప్రతిపాదన తృణమూల్ కాంగ్రెస్ తో ప్రారంభమైంది.బెంగాల్ లో ఓటమి పాలైన తర్వాత, మమతా బెనర్జీ తృణమూల్ కాంగ్రెస్ లో తిరుగుబాటు బావుటా ఒక్క సారిగా పైకి వచ్చేసింది. ఏకంగా 20 మంది తాము ఎన్డీయేలో చేరేందుకు సిద్ధంగా వున్నామని ఎంపీలు ప్రకటించారు. దీంతో తృణమూల్ కాంగ్రెస్ లో వివాదం రేగింది. అలాగే అభిషేక్ బెనర్జీ చుట్టూ వివాదాలు చుట్టుకున్నాయి. అంతలోనే ఢిల్లీలో ఇండియా కూటమి సమావేశం కూడా జరిగింది. కొన్ని రోజులుగా ఇండియా కూటమి సమావేశాలకు మమతా దూరంగా వుంటూ వస్తున్నారు. ఎప్పుడైతే బెంగాల్ లో ఓడిపోయారో, ఇండియా కూటమి సమావేశానికి హాజరయ్యారు.ఇంతలోనే తృణమూల్ ను కాంగ్రెస్ లో కలిపేస్తున్నట్లు వార్తలు వచ్చాయి. దీని ద్వారా ఇరు పార్టీలకు కూడా లాభం చేకూరుతుందని, ఇందుకు సోనియా, ప్రియాంక, రాహుల్ డీల్ చేసినట్లు కూడా వార్తలు వచ్చాయి. అంతలోనే సోనియా, మమత భేటీ కూడా జరిగింది. అంతర్గత సంక్షోభాన్ని ఎదుర్కోడానికి విలీనం చేయాలని భావించారు. గతంలో కాంగ్రెస్ నుంచి విడిపోయి పార్టీ పెట్టుకున్న వారంతా తిరిగి కాంగ్రెస్ లో విలీనం చేయాలన్న ప్రతిపాదనలు జోరందుకున్నాయి. తాజాగా మరో వార్త కూడా హల్ చల్ చేస్తోంది. ఎన్సీపీ శరద్ పవార్ కూటమి కూడా కాంగ్రెస్ లో విలీనం అయ్యే అవకాశాలు వున్నట్లు వార్తలు వస్తున్నాయి. 1999 లో కాంగ్రెస్ తో విభేదించి శరద్ పవార్ ఎన్సీపీని స్థాపించారు. సోనియా గాంధీ విదేశీయతను పవార్ ప్రశ్నించడంతో కాంగ్రెస్ బహిష్కరించింది. అలాగే సంగ్మా, తారీఖ్ అన్వర్ ను కూడా బహిష్కరించారు. వీరు ముగ్గురు కలిసి ఎన్సీపీని స్థాపించారు. టీఎంసీ మాదిరిగానే ఎన్సీపీలోనూ సంక్షోభం వుంది. అజిత్ పవార్ నాయకత్వంలో తిరుగుబాటు బావుటా ఎగరేశారు. దీంతో పార్టీ చీలిపోయింది. అయితే విలీన ప్రతిపాదన తమ వద్దకు రాలేదని సుప్రియా సూలే ప్రకటించారు. తాము కూడా అలా అనుకోవడం లేదని ప్రకటించారు. అలాగే మరి కొందరు కూడా కాంగ్రెస్ లో విలీనం అవ్వాలని కాంగ్రెస్ ప్రతిపాదనలు పంపింది. మరో వైపు న్ని రోజులుగా తృణమూల్ పార్టీ కాంగ్రెస్ లో విలీనం అయిపోతోందన్న వార్తలు భారీగా చక్కర్లు కొడుతున్నాయి. ఈ మేరకు మమతా బెనర్జీ కాంగ్రెస్ అగ్రనేత సోనియాతో కూడా భేటీ అయ్యారు. దీంతో ఈ వార్తకు మరింత ఊతమిచ్చింది. అయితే దీనిపై కాంగ్రెస్ సంస్థాగత వ్యవహారాల ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ స్పందించారు. విలీనంపై వస్తున్న వార్తలన్నీ పూర్తిగా అవాస్తవమని కొట్టిపారేశారు. మమతా బెనర్జీ, అభిషేక్ బెనర్జీ ఇద్దరూ సోనియా గాంధీ, రాహుల్ గాంధీని కలిసిన మాట వాస్తవమేనని అంగీకరించారు. అది ఓ సాధారణ సమావేశమేనని స్పష్టం చేశారు. అసలు విలీనం గురించి చర్చలే జరగలేదన్నారు.కాంగ్రెస్ పార్టీ తన రాజకీయ కార్యాచరణను స్వతంత్రంగా కొనసాగిస్తోందని, టీఎంసీ కూడా తన పార్టీ విధానాల ప్రకారమే ముందుకు సాగుతోందని తెలిపారుకాంగ్రెస్ పార్టీలో వైసీపీ విలీనం అని కొందరు లేదు ఇండియా కూటమిలో చేరి కాంగ్రెస్ తో పొత్తులు పెట్టుకుంటారు అని మరి కొందరూ ఇలా రకరకాలైన ప్రచారం చేస్తున్నారు. అయితే ఏపీలో పొలిటికల్ సన్నివేశం పూర్తిగా వేరు అని గుర్తు చేస్తున్నారు. జగన్ ఆలోచనలు ఆయన మనస్తత్వం కాంగ్రెస్ ని జగన్ వీడిన సందర్భం ఇవన్నీ గుర్తు చేసుకుంటున్న వారు మాత్రం వైసీపీ ఎట్టి పరిస్థితుల్లోనూ కాంగ్రెస్ లో విలీనం అయ్యే ప్రసక్తి లేదని అంటున్నారు. ఏపీలో ఈ రోజుకీ ఒంటరిగానే 40 శాతం ఓటు షేర్ ని సాధించి రేపటి ఎన్నికల్లో గెలిచే పార్టీగా ముద్ర ఉన్న వైసీపీకి కాంగ్రెస్ ని కౌగిలించుకోవడం అవసరమా అన్న ప్రశ్న కూడా రాజకీయ విశ్లేషకులు పలువురు వేస్తున్నారు.ఏపీ రాజకీయాలలో చూస్తే కనుక జగన్ ఒంటరిగానే ఉండేందుకు ఇష్టపడుతున్నారు అని అంటున్నారు. జాతీయ స్థాయిలో బీజేపీకి సందర్భానుసారం విధానాల ప్రాతిపదికన అంటూ బిల్లులకు వైసీపీ మద్దతు ఇస్తోంది. ఆ విధంగా బీజేపీ పెద్దల వద్ద వైసీపీ గుడ్ విల్ సంపాదించుకుంది. అందుకే ఏపీలో టీడీపీ కూటమి మీద ధీటుగా పోరు చేస్తోంది అని అంటున్నారు. ఇక 2029 లో బీజేపీ టీడీపీ జనసేన కూటమిగా వచ్చినా కూడా వైసీపీ ఒంటరిగానే పోరుకు సిద్ధపడుతుందని చెబుతున్నారు. జనాలు నచ్చకపోతే కూటములను అయినా ఓడిస్తారు అన్నది దేశంలో చాలా ఎన్నికలు నిరూపించాయని కూడా వైసీపీ నేతలు అంటున్నారు. పైగా వైసీపీకి చెక్కు చెదరని ఓటు బ్యాంక్ 40 పర్సెంట్ ఉందని మరో పది శాతం తెచ్చుకుంటే అధికారం సొంతం అవుతుందని కూడా లెక్క వేస్తున్నారు. ఇక 2029 ఎన్నికలు చూస్తే కచ్చితంగా ఏ కూటములకు పూర్తి స్థాయిలో మెజారిటీ దక్కే సీన్ ఉండదని కూడా అంటున్నారు. బీజేపీని మూడు సార్లు చూసిన జనాలు ఈసారి పూర్తిగా ఏకపక్షంగా నెత్తికెత్తుకోరు అని అంటున్నారు. అదే సమయంలో కాంగ్రెస్ నాయకత్వంలోని ఇండియా కూటమి బలం పెరిగినా కూడా మ్యాజిక్ ఫిగర్ కి దగ్గరగా రాలేరని అంటున్నారు. దాంతో న్యూట్రల్ గా ఉండే పార్టీలకు ఆ ఎన్నికల తరువాత డిమాండ్ పెరుగుతుందని అపుడు వైసీపీ లాంటి పార్టీలే కీలకంగా జాతీయ స్థాయిలో మారుతాయని కూడా ఫ్యాన్ పార్టీ నేతలు లెక్క వేస్తున్నారు. : ఈ క్రమంలో వైసీపీ అన్ని ఆప్షన్లూ ఓపెన్ గా ముందు పెట్టుకుంటుంది అని అంటున్నారు. అంతే తప్ప పొత్తుల పేరుతో ముందే కమిట్ అయిపోతే ఆ తరువాత కీలక నిర్ణయాలు తీసుకునే చాన్స్ కోల్పోతామని అంటున్నారు. ఏపీలో ఎలా చూసుకున్నా కాంగ్రెస్ అయితే ఈ రోజుకీ లేదని అంటున్నారు. మరో మూడేళ్ళలో కూడా అద్భుతాలు జరిగి కాంగ్రెస్ ఎదుగుతుందని కూడా ఎవరూ అనుకోవడం లేదని అంటున్నారు. అందువల్ల కాంగ్రెస్ తో పొత్తులు కానీ విలీనాలు కానీ వైసీపీకి అవసరం లేదని అంటున్నారు. పైగా జగన్ ని నాడు కాంగ్రెస్ అగ్రనాయకత్వం అవమానించిందని అందుకే బయటకు రావాల్సి వచ్చిందని అంటున్నారు. ఇక జగన్ మీద నాడు సీబీఐ కేసులు పెట్టడంతోనే ఆయన పదహారు నెలల పాటు జైలు జీవితాన్ని అనుభవించాల్సి వచ్చిందని కూడా గుర్తు చేస్తున్నారు. మొత్తానికి చూస్తే వైసీపీ కాంగ్రెస్ అనేది కలవడం అంటే అది ఇప్పట్లో జరిగేది కాదని అంటున్నారు ఒకవేళ 2029 ఎన్నికల తరువాత కాంగ్రెస్ నాయకత్వంలోని కూటమి అధికారానికి దగ్గరగా వస్తే కనుక అపుడు ఆలోచించే వీలు ఉందని కూడా అంటున్నారు. సో ప్రస్తుతానికి వస్తున్నవి అన్నీ ఊహాగానాలే అని కూడా అంటున్నారు.

# ఉచిత వైద్యం కోసం హైదరాబాద్‌కు పయనమైన గ్రామస్తులు




పెద్దపల్లి,జూన్ 17:(ప్రజాకలం జిల్లా ప్రతినిధి)

పెద్దపల్లి మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన పలువురు రోగులు మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్‌కు తరలి వెళ్లారు.గ్రామ సర్పంచ్ పేర్క రిబ్కా సంతోష్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో భాగంగా,రోగులను ప్రత్యేక వాహనంలో హైదరాబాద్‌లోని మమత అకాడమీ ఆఫ్ మెడికల్ సైన్సెస్ కు తరలించారు. ఈ సందర్భంగా అన్నపూర్ణ స్వచ్ఛంద సంస్థ నిర్వాహకులు రాజేష్ నాయక్ మాట్లాడుతూ ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు చెందిన వారికి నిపుణులైన వైద్యులచే పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి ఉచితంగా చికిత్సతో పాటు శస్త్రచికిత్సలు అందించడమే తమ లక్ష్యమని తెలిపారు. గ్రామీణ ప్రాంత ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. రోగులతో పాటు వారి కుటుంబ సభ్యులు కూడా ఈ ప్రయాణంలో పాలుపంచుకోగా,ఈ సేవా కార్యక్రమాన్ని స్థానిక ఉపసర్పంచ్ సిరాలపు శ్రీనివాస్, గ్రామ పెద్దలు చొప్పరి శంకర్,కలవేన శ్రీనివాస్,ఈరవేన చంద్రమోహన్ కిరణ్ అభినందించారు. పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ఇటువంటి కార్యక్రమాలు నిరంతరం కొనసాగుతాయని నిర్వాహకులు స్పష్టం చేశారు.

# మెట్‌పల్లి మున్సిపల్ టౌన్ ప్లానింగ్ అధికారి సస్పెండ్

## – ఔట్సోర్సింగ్ ఉద్యోగి లింబాద్రి విధుల్లో నుండి తొలగింపు

మెట్ పల్లి:(కోరుట్ల), ప్రతినిధి జూన్ 17(ప్రజాకలం) :లంచం డిమాండ్, స్వీకరించడం, నకిలీ సంతకాలతో అక్రమ అనుమతి జారీ ఆరోపణలపై మెట్ పల్లి మున్సిపల్ టౌన్ ప్లానింగ్ అధికారి ఆర్. రాజేంద్రప్రసాద్ ను విధుల నుండి సస్పెండ్ చేసినట్లు జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. మెట్‌పల్లి మున్సిపాలిటీకి చెందిన టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ ఆర్. రాజేంద్రప్రసాద్, అతని సహాయకుడు జె.జి. లింబాద్రి లు రూ. 2,00,000 డిమాండ్ చేసి, స్వీకరించారని మెట్ పల్లి పట్టణానికి చెందిన జగ్గుల లావణ్య ఫిర్యాదు చేసిందని, బాధితురాలి వద్ద పెద్ద మొత్తంలోనే డబ్బులు వసూలు చేయడంతో పాటు నకిలీ సంతకాలతో అక్రమ అనుమతి జారీ చేసి, లావణ్య ను బెదిరించారని బాధితురాలు ఆరోపించారని కలెక్టర్ జారీ చేసిన ఉత్తర్వుల్లో వివరించారు. ప్రభుత్వ ఉద్యోగుల సర్వీసు ప్రకారం అతనిపై క్రమశిక్షణా చర్యలకు ఉపక్రమించగా, వ్యక్తి ఇచ్చిన వివరణ కూడా సంతృప్తికరంగా లేదని, అందుబాటులో ఉన్న సాక్ష్యాధారాలను పరిశీలించి, కేసు తీవ్రత, పరిస్థితులను పరిగణనలోకి తీసుకుని మెట్ పల్లి మున్సిపల్ టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ ఆర్. రాజేంద్రప్రసాద్‌ను సస్పెన్షన్ చేసినట్లు కలెక్టర్ పేర్కొన్నన్నారు. అంతేకాకుండా మెట్‌పల్లి మున్సిపల్ టౌన్ ప్లానింగ్ అధికారి ఆర్.




రాజేంద్రప్రసాద్ ను తక్షణమే సస్పెండ్ చేస్తూ, క్రమశిక్షణా చర్యలు ముగిసే వరకు, సస్పెన్షన్‌లో కొనసాగుతారని, టీపీఓ ముందస్తు అనుమతి లేకుండా పట్టణం విడిచి వెళ్ళరాదని కూడా జారీ చేసిన ఉత్తర్వుల్లో సత్యప్రసాద్ పేర్కొన్నారు. ఇదిలా ఉండగా టీపీఓ రాజేంద్రప్రసాద్ సహాయకుడు లింబాద్రి అవినీతి అక్రమాలకు పాల్పడిన ఘటన విధుల్లో నుండి తొలగించినట్లు మెట్ 2 మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ గౌడ్ స్థానిక విలేకరులకు తెలిపారు.

# ప్రభుత్వ బడుల్లోనే మంచి విద్య అందుతుంది



## - జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా

నిర్మల్ జూన్ 17 (ప్రజా కలం జిల్లా ప్రతినిధి)

ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య అందుతుందని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా పేర్కొన్నారు. బుధవారం కుంటాల మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆదర్శ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఆయన, విద్యార్థుల హాజరు, ఉపాధ్యాయులు, సిబ్బంది వివరాలను తెలుసుకున్నారు. విద్యార్థుల సంఖ్య పెంచేందుకు ఉపాధ్యాయులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, బడికి హాజరుకాని విద్యార్థుల తల్లిదండ్రులతో మాట్లాడి ప్రతి విద్యార్థి పాఠశాలకు వచ్చేలా చూడాలని ఆదేశించారు. పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని సూచిస్తూ, అపరిశుభ్రతపై అధికారులపై అసంతృప్తి వ్యక్తం చేశారు. పదో తరగతి విద్యార్థులతో ముచ్చటించిన కలెక్టర్, చదువుతో పాటు సామాజిక అంశాలపై అవగాహన కూడా అవసరమని పేర్కొన్నారు. విద్యార్థులకు లెక్కలు చేయించి, పలు ప్రశ్నలు అడిగి వారి ప్రతిభను పరీక్షించారు. పాఠ్యాంశాలతో పాటు విద్యార్థుల నైపుణ్యాల పెంపుపై దృష్టి పెట్టాలని ఉపాధ్యాయులకు సూచించారు. పాఠశాల ప్రాంగణంలోని ట్రాన్స్‌ఫార్మర్‌ను పరిశీలించి మెరుగైన విద్యుత్ సౌకర్యం కల్పిస్తామని తెలిపారు. వసతి గృహాన్ని తనిఖీ చేసి విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలు అందించాలని ఆదేశించారు. అనంతరం కుంటాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి వైద్య సేవలు, రికార్డులను పరిశీలించారు. కాలానుగుణ వ్యాధుల నేపథ్యంలో వైద్యులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.అనంతరం అందకూర్ గ్రామ ప్రాథమిక పాఠశాలలో పూర్వ ప్రాథమిక పాఠశాలను ప్రారంభించి, చిన్నారులతో ముచ్చటించారు. విద్యార్థులకు సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి భోజన్న, వైద్యారోగ్య శాఖ అధికారి రాజేందర్, తహసీల్దార్ కమల్ సింగ్, ఎంపీడీఓ వనజ, మండల విద్యాధికారి ముత్యం, సర్పంచ్ గజేందర్ తదితరులు పాల్గొన్నారు.

# బాసర, ముధోల్ మండల కేంద్రలలో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టిన ముధోల్ ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్

నిర్మల్ జూన్17 (ప్రజా కలం జిల్లా ప్రతినిధి)

ముధోల్ నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యంగా పలు అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతున్న ముధోల్ శాసనసభ్యులు పవార్ రామారావు పటేల్ బుదువారం బాసర, ముధోల్ మండల కేంద్రలలో పలు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు నిర్వహించారు.

బాసర మండల కేంద్రంలో రూ.20 లక్షల వ్యయంతో నిర్మించనున్న ప్రాథమిక ఆరోగ్య ఉపకేంద్ర భవనానికి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే, అనంతరం ముధోల్ మండల కేంద్రంలో రూ.20 లక్షల వ్యయంతో నిర్మించనున్న ప్రాథమిక ఆరోగ్య ఉపకేంద్ర భవనానికి శంకుస్థాపన మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (ఎంజీఎన్ఆర్ఈజీఎస్) నిధులతో రూ.1 కోటి వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్లు, సీసీ డ్రెయినేజీ పనులకు భూమిపూజ చేసి పనులను ప్రారంభించారు.స్వచ్ఛ భారత్ కార్యక్రమంలో భాగంగా గ్రామ పరిశుభ్రతను మరింత మెరుగుపర్చేందుకు చెత్త సేకరణ కోసం ఏర్పాటు చేసిన నూతన వాహనాలను ప్రారంభించారు. అలాగే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రతిష్ఠాత్మక గృహ నిర్మాణ పథకమైన ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలను అర్హులైన లబ్ధిదారులకు అందజేశారు.

అదేవిధంగా ప్రభుత్వ ఆసుపత్రిలో మరమ్మతులు చేపట్టి ఆధునీకరించిన పోస్టుమార్టం గదులను పునఃప్రారంభించారు.



గ్రామ ప్రజలకు తాగునీటి సౌకర్యం కల్పించేందుకు ఏర్పాటు చేసిన నూతన బోర్‌వెల్‌ను కూడా ప్రారంభించారు. ముధోల్ లో ఇందిరమ్మ ఇళ్లు ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించిన ఎమ్మెల్యే, ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన ఆరోగ్య సేవలు, మౌలిక వసతులు, పారిశుధ్య సదుపాయాలు, తాగునీటి సౌకర్యాలు అందించడమే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రధాన లక్ష్యమని ఎమ్మెల్యే తెలిపారు. కార్యక్రమాల్లో ప్రజాప్రతినిధులు, అధికారులు, మండల నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఏ ఐ తో ఉద్యోగావకాశాలు

## - ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపల్ వేంకయ్య



మెట్ పల్లి:(కోరుట్ల) ప్రతినిధిజూన్ 17(ప్రజాకలం) :కృత్రిమ మేధస్సు తో ద్వారా ఉద్యోగావకాశాలు బాగా పెరుగుతాయని మెట్ పల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ వేంకయ్య తెలిపారు. అక్క – అన్న సభ్యత్వ నమోదు కార్యక్రమంలో మెట్ పల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బుధవారం కృత్రిమ మేధస్సు – డిజిటల్ లెర్నింగ్ అన్న అంశంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ వేంకయ్య మాట్లాడుతూ భవిష్యత్తులో కృత్రిమ మేధస్సు ద్వారా ఉద్యోగావకాశాలు బాగా పెరుగుతాయని, ఈ అవకాశాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. మాస్టర్ ట్రైనర్ ఎస్ సందీప్ మాట్లాడుతూ, విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించడం అమ్మ – అక్క మెంటార్షిప్ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం అని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఫ్యాకల్టీ మెంటర్స్ టీ.దేవన్న, బి.రాజేందర్, ఏ.మనోజ్ కుమార్ లతోపాటు బోధనేతర సిబ్బంది, విద్యార్థినీ,విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రహరీ గోడ నిర్మాణానికి నిధులు మంజూరు చేయండి

మెట్ పల్లి: (కోరుట్ల) ప్రతినిధి జూన్ 17(ప్రజాకలం) :



పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు ప్రహరీ గోడ లేదని నిధులు మంజూరు చేయాలని కోరుతూ జగిత్యాల జిల్లా కలెక్టర్ కు ఆ కళాశాల ప్రిన్సిపాల్ నేతృత్వంలో సిబ్బంది వినతి పత్రంను సమర్పించారు. కళాశాలకు ప్రహరీ గోడ నిర్మాణం లేదని, దాంతో కళాశాల ఆవరణలో అసాంఘిక కార్యక్రమాలు జరుగుతున్నాయని, వాటిని నివారించటానికి నిధులు మంజూరు చేయాలని కోరుతూ కళాశాల ప్రిన్సిపాల్ కే.వేంకయ్య అధ్వర్యంలో సిబ్బంది వినతి పత్రంను సమర్పించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ తొంటి దేవన్న, కళాశాల అకాడమిక్ కో – ఆర్డినేటర్ బిల్ల రాజేందర్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

# బూత్ స్థాయి అధికారులకు 'ఎస్ఐఆర్' పై శిక్షణ



పెద్దపల్లి,జూన్17:(ప్రజాకలం జిల్లాప్రతినిధి) ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియలో భాగంగా పెద్దపల్లి మండల పరిధిలోని బూత్ స్థాయి అధికారులు మరియు సూపర్వైజర్లకు బుధవారం స్థానిక అమర్ చంద్ కల్యాణ మందిరంలో ప్రత్యేక శిక్షణా తరగతులు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అడిషనల్ కలెక్టర్ కొప్పుల వెంకట్ రెడ్డి, రెవెన్యూ డివిజనల్ అధికారి గంగయ్య ముఖ్య అతిథులుగా హాజరై అధికారులకు దిశానిర్దేశం చేశారు. స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ లో భాగంగా,ఓటర్ల జాబితాను మరింత పారదర్శకంగా,దోషరహితంగా తయారు చేయడమే ప్రధాన లక్ష్యమని వారు స్పష్టం చేశారు. ఈ శిక్షణా కార్యక్రమంలో ఓటర్ల జాబితా సవరణ, అర్హులైన కొత్త ఓటర్ల నమోదు,జాబితాలోని తప్పుల తొలగింపు,ఇంటింటి సర్వే ప్రక్రియపై అధికారులకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించారు. ఓటర్ల జాబితా తయారీలో బూత్ స్థాయి అధికారుల పాత్ర కీలకమని,బాధ్యతాయుతంగా పనిచేస్తూ క్షేత్రస్థాయిలో వాస్తవ వివరాలను సేకరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ రాజయ్య,మాస్టర్ ట్రైనర్లు,తహసీల్దార్ కార్యాలయ సిబ్బందితో పాటు బూత్ స్థాయి అధికారులు,సూపర్వైజర్లు,ఇతర రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యార్థుల భద్రతలో రాజీ లేదు

## - నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవు

## - పెద్దపల్లి ట్రాఫిక్ సీఐ బాలసాని శ్రీనివాస్ గౌడ్

పెద్దపల్లి,జూన్ 17:(ప్రజాకలం జిల్లాప్రతినిధి) కొత్త విద్యా సంవత్సరం ప్రారంభమైన నేపథ్యంలో,పాఠశాల బస్సుల నిర్వహణలో నిబంధనలను అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని పెద్దపల్లి ట్రాఫిక్ సీఐ బాలసాని శ్రీనివాస్ గౌడ్ హెచ్చరించారు. ఈ మేరకు బుధవారం జిల్లా కేంద్రంలో ట్రాఫిక్ పోలీసులు ప్రైవేట్ పాఠశాల బస్సులపై ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా సీఐ శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ విద్యార్థుల భద్రతే తమ ప్రాథమిక బాధ్యతని స్పష్టం చేశారు. పాఠశాల యాజమాన్యాలు,డ్రైవర్లు తప్పనిసరిగా పాటించాల్సిన నిబంధనలను ఆయన వివరిస్తూ,బస్సులకు సంబంధించి ఫిట్‌నెస్ సర్టిఫికెట్లు సహా అన్ని రకాల ధృవపత్రాలు సక్రమంగా ఉండాలని,బస్సుల సామర్థ్యానికి మించి విద్యార్థులను ఎక్కించకూడదని,అలాగే సరైన డ్రైవింగ్ లైసెన్స్ ఉన్న డ్రైవర్ల ద్వారా మాత్రమే బస్సులను నడపాలని యాజమాన్యాలకు సూచించారు. నిబంధనలను బేఖాతరు చేస్తూ ఎవరైనా వ్యవహరిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. ఈ తనిఖీల్లో సీఐతోపాటు ట్రాఫిక్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# పిల్లలను ప్రభుత్వ పాఠశాలకు పంపి ఆదర్శంగా నిలిచిన సర్పంచ్



గొల్లపల్లి జూన్ 17 ప్రజాకలం ప్రతినిధి
గొల్లపల్లి మండలం లోత్తునూర్ గ్రామ సర్పంచ్ ఆకుల సుమన్ గౌడ్ వారి పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించి అందరికీ ఆదర్శంగా నిలిచి ప్రత్యేకతను చాటుకున్నారు. ఇటీవల ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలకు పిల్లలను పంపాలని ప్రవేటు పాఠశాలకు దీటుగా విద్యను అందించాలని ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని గ్రామంలో తన నుండే మొదలు కావాలని ప్రవేటు పాఠశాలలో చదువుతున్న తమ పిల్లలను సర్పంచ్ బుధవారం గ్రామంలోని ప్రాథమిక పాఠశాల చేర్పించగా హెచ్ ఎం విద్యార్థులను పాఠశాలలో జాయిన్ చేసుకున్నారు. గ్రామంలో ఉన్న నాయకులు, ఉద్యోగులు, ప్రజలు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలకు పంపి తమ వంతు కృషి చేయాలని సర్పంచ్ కోరారు.

# భైంసాలో ప్రజల ఫిర్యాదులు స్వీకరించిన జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల

## – ప్రతీ ఫిర్యాదు పై తక్షణ స్పందన – బాధితులకు సత్వర న్యాయం జరిగేలా చూడాలని అధికారులకు ఆదేశం




నిర్మల్ జూన్ 17(ప్రజా కలం జిల్లా ప్రతినిధి)
నిర్మల్ జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల బుదువారం భైంసా ఎస్పీ క్యాంప్ కార్యాలయంలో నిర్వహించిన గ్రీవెన్స్ డే కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా భైంసా సబ్‌డివిజన్ పరిధిలోని వివిధ గ్రామాల నుంచి వచ్చిన 11 మంది అర్జిదారుల నుండి ఫిర్యాదులను స్వీకరించి, ప్రతి ఫిర్యాదుపై తక్షణమే స్పందించారు. ఫిర్యాదు దారుల ఎదుటే సంబంధిత పోలీస్ స్టేషన్ల అధికారులతో ఫోన్ ద్వారా మాట్లాడి, బాధితులకు చట్టపరంగా అవసరమైన సహాయాన్ని వెంటనే అందించాలని సూచించారు. సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు చేపట్టాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

కుటుంబ వివాదాల పరిష్కారంలో 'షీ టీం' పాత్ర:
ఈ కార్యక్రమంలో వచ్చిన కొన్ని కుటుంబ సమస్యలపై షీ టీం సిబ్బంది ఇరు వర్గాలకు కౌన్సిలింగ్ నిర్వహించారు. కౌన్సిలింగ్ ద్వారా కుటుంబాలు తిరిగి కలుసుకోవడం జరిగింది. ప్రజలు నిర్మల్ వరకు రావడం కష్టంగా ఉండగా, భైంసాలోనే కౌన్సిలింగ్ కల్పించడం పై ఎస్పీ గారు చూపిన ఆలోచనను బాధితులు సంతృప్తిని వ్యక్తం చేశారు.

పెండింగ్ ఫిర్యాదులపై సమీక్ష: ఈ సందర్భంగా గతంలో గ్రీవెన్స్‌లో వచ్చిన ఫిర్యాదుల పరిష్కార స్థితి, ఇంకా పెండింగ్‌లో ఉన్న ఫిర్యాదుల పురోగతిని అధికారులను అడిగి తెలుసుకుని పెండింగ్ లో ఉన్న వాటిని వేగంగా పరిష్కరించాలన్నారు.

# పీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ గౌడ్ ను కలిసిన నందిగామ పాత్రికేయులు



నందిగామ జూన్ 17 ప్రజా కలం ప్రతినిధి
షాద్నగర్ నియోజకవర్గం జహంగీర్ పీర్ దర్గాని సందర్శించేందుకు విచ్చేసిన తెలంగాణ రాష్ట కాంగ్రెస్ పార్టీ కమిటీ అధ్యక్షుడు బొమ్మ మహేష్ గౌడ్ ని కలిసిన నందిగామ గ్రామ పంచాయతీ ఉప సర్పంచ్ సారా వెంకటేష్ గౌడ్, వార్డ్ సభ్యులు,చించెట్టి లతశివకుమార్ గౌడ్ అగ్గి మమతసురేష్ గౌడ్, లు పూల గుచ్ఛము అందచేసిన అభినందనలు తెలియజేసారు . ఈ సందర్భంగా ఇన్ముల్ నర్వ సర్పంచ్ గోపాల్ నాయక్ స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ గారిని శాలువా వేసి సన్మానించారు. ఈ కార్యక్రమంలో కొత్తూరు మండల పార్టీ అధ్యక్షుడు శేఖర్ రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు అన్వర్ పాషా తదితరులు పాల్గొన్నారు.

# మాటతప్పని మడమతిప్పని ప్రజా నాయకుడు

**– నాడు మాటిచ్చాడు నేడు ఇల్లు ఇచ్చాడు**

**– ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ గారికి కృతజ్ఞతలు తెలిపిన అక్కమోని లక్ష్మమ్మ**

(నందిగామ జూన్ 17 ప్రజా కలం ప్రతినిధి ) ప్రజల కష్టాలను తీరుస్తూ ప్రజా సేవలో విలీనమైన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ నిలువ నీడలేక గుడిసెలో



తలదాచుకుంటున్న అభాగ్యురాలు అక్కమోని లక్ష్మమ్మ రెండు నెలల క్రితం నందిగామకు వచ్చిన ఎమ్మెల్యేకు చేతులు జోడించి తనకు రేషన్ కార్డు, ఇల్లు ఇవ్వమని కన్నీతో మొరపెట్టుకుంది. రేషన్ కార్డు ఇస్తా ఇల్లు ఇస్తానని భరోసా ఇచ్చిన షాద్నగర్ నియోజకవర్గం శాసనసభ్యులు వీర్లపల్లి శెంకర్ ఆమెకు ఇచ్చిన మాట ప్రకారం మూడు రోజుల్లో రేషన్ కార్డు ఇప్పించాడు ఇప్పుడు ఏకంగా డబుల్ బెడ్ రూమ్ ఇల్లు ఇచ్చి మాట తప్పని ..మడమ తిప్పని మహా నేతగా నిలిచారు. బుధవారం నందిగామ మండల కేంద్రంలో ఉన్న డబుల్ బెడ్ రూమ్ (104) ను నందిగామ గ్రామ సర్పంచ్ కొమ్ము కృష్ణ,మరియు ఉప సర్పంచ్ సారా వెంకటేష్ గౌడ్ లు కేటాయించారు. మాట ప్రకారం తనకు రేషన్ కార్డు ఇల్లు ఇచ్చిన ఎమ్మెల్యే గారికి లక్ష్మమ్మ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో షాద్నగర్ ఏఎంసీ డైరెక్టర్ చాకలి నర్సింలు, వార్డు సభ్యులు అగ్గిప్రసాద్ గౌడ్ ,శివగల్ల సురేష్, టైలర్ కృష్ణ, కేశమోని రామచంద్రి తదితరులు పాల్గొన్నారు.

# ఐఐటీలో సీటు సాధించిన విద్యార్థిని సన్మానించిన ఎమ్మెల్యే



తానూర్, జూన్ 17(ప్రజా కలం) మండలంలోని ఎల్వి గ్రామానికి చెందిన బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి యాతలం చిన్నారెడ్డి కుమార్తె యాతలం దీక్షిత రెడ్డి ఐఐటీలో సీటు సాధించారు, ఈ సందర్భంగా ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్ విద్యార్థినిని అభినందించి, శాలువాతో సత్కరించారు, దేశంలోని ప్రతిష్ఠాత్మక విద్యాసంస్థల్లో మన ప్రాంత విద్యార్థులు ప్రవేశాలు పొందడం శుభపరిణామమని ఆయన అన్నారు,విద్యార్థులు లక్ష్య సాధన దిశగా కష్టపడి చదవాలని సూచించారు,కార్యక్రమంలో బీజేపీ నాయకులు సోలంకి భీమ్ రావ్, వెంగల్ రావ్ తదితరులు పాల్గొన్నారు.

# సవారమ్మ , కర్రెమ్మ అవ్వ ను దర్శించుకున్న ఎమ్మెల్యే బండ్ల

## గ్రామ దేవతలు అమ్మ వారి దేవర సందర్భంగా అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే

గద్వాల ప్రతినిధి (ప్రజాకలం న్యూస్)
గద్వాల నియోజకవర్గం గద్వాల మండలం పరిధిలోని పరుమాల గ్రామంలోని గ్రామదేవత సవారమ్మ అవ్వ, కర్రెప్ప అవ్వ, దేవర సందర్భంగా అమ్మవారిని దేవాలయం లో బుధవారం ఎమ్మెల్యే శ్రీ బండ్ల కృష్ణమోహన్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించి, అమ్మవారి ఆశీస్సులను పొందడం జరిగినది.ఎమ్మెల్యే కి గ్రామ సర్పంచ్ సంధ్య ఆంజనేయులు, ఉప సర్పంచ్ డి.నాగరాజు శాలువా కప్పి పుష్పగుచ్ఛం ఇచ్చి ఘనంగా సత్కరించారు.ఎమ్మెల్యే మాట్లాడుతూగ్రామంలోని గ్రామ దేవతలను పూజించడం వల్ల గ్రామానికి ఇలాంటి చెడుగాలి సుఖకుండా గ్రామం పై ఎలాంటి నరదృష్టి రాకుండా గ్రామదేవతలు కాపాడడం జరుగుతుంది.గ్రామంలో ప్రతి ఇంట్లో దేవర సందర్భంగా పండగ వాతావరణం నెలకొంది.గ్రామదేవతలు ఆశీస్సులతో గ్రామంలోని ప్రజలు సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో



అష్టైశ్వర్యాలతో నిండు నూరేళ్లు నూరేళ్లు జీవించాలని మనస్ఫూర్తిగా అమ్మవారిని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ మాజీ చైర్మన్ జంబురామన్ గౌడ్,మాజీ ఎంపీపీ విజయ్,జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షుడు రాజశేఖర్, మాజీ సర్పంచ్ వాసు, నాయకులు నాగరాజు, శ్రీకాంత్ యాదవ్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఓటు హక్కును కాపాడుకోవాలి:డాక్టర్ డికె. స్నిగ్ధ రెడ్డి



గద్వాల ప్రతినిధి (ప్రజాకలం న్యూస్)
జోగులాంబ గద్వాల జిల్లా గట్టు మండల కేంద్రంలో మండల బిజెపి పార్టీ ఆఫీస్ కార్యాలయంలో మధుసూదన్ అయ్యా అధ్యక్షతన ఓటర్ల జాబిత సమగ్ర సవరణ ప్రక్రియ బూత్ లెవెల్ ఏజెంట్ల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా యువ నాయకురాలు డికె. స్నిగ్ధ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా యువ నాయకురాలు డికె. స్నిగ్ధ రెడ్డి మాట్లాడుతూ ఓటు హక్కును కాపాడుకోవాల్సిన బాధ్యత మన అందరిపై ఉందని అన్నారు. స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియ ద్వారా చనిపోయిన వారు, ఇల్లు మారిన వారు ,డబల్ ఎంట్రీ ల పేర్లను తొలగించి 18 ఏళ్లు నిండిన అర్హులైన పతి భారతీయుడిని ఓటరు జాబితాలో చేర్పించాలన్నారు. ఈనెల ప్రారంభమయ్యే ఇంటింటి సర్వేలో కార్యకర్తలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.ఓటర్ల జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ ప్రజాస్వామ్య పరిరక్షణలో అత్యంత కీలకమని అన్నారు.ప్రతి అరుదైన ఓటర్ పేరు జాబితాలో ఉండేలా బిఎల్ఎలు అప్రమంతంగా పనిచేయాలని సూచించారు.. నిజమైన ఓటర్లు ఇబ్బంది పడకుండా ప్రజలకు అండగా నిలవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు రామాంజనేయులు ,జిల్లా ఉపాధ్యక్షుడు బలిగేరా నల్లా రెడ్డి ,బిజెపి సీనియర్ నాయకులు బబుల్ రెడ్డి, సురేష్, వీర శేఖర్ గౌడ్ తదితరులు ఉన్నారు.

# మృతురాలు కుటుంబానికి అండగా నిలిచిన బిఆర్ఎస్ పార్టీ మాజీ అధ్యక్షులు దామాల రవి

పాలేరు జూన్ 17(ప్రజా కలం న్యూస్ )
ఖమ్మం పట్టణ పరిధిలోని 59 డివిజన్ దానవాయిగూడెం కి చెందిన. చల్లా వెంకటలక్ష్మి, మృతి చెందిన విషయం తెలుసుకున్న పాలేరు మాజీ శాసన సభ్యులు కందాల ఉపేందర్ రెడ్డి, అభిమాని, బెల్లం వేణు, అనుచరుడు 59వ డివిజన్ బి.ఆర్.యస్ పార్టీ. మాజీ అధ్యక్షులు దామాల రవి, వారి కుటుంబాన్ని పరామ్మించి. దశదిన కార్యక్రమానికి ఆర్థిక సహాయం 5.000/- రూపాయలు ఇవ్వడం జరిగింది. దామాల రవి, వారి కుటుంబాన్నీ ఓదార్చి, కుటుంబ సభ్యులతో మాట్లాడుతూ ఎల్లవేళలా మీ కుటుంబానికి బి.ఆర్. యస్ పార్టీ, నేను అండగా ఉంటానని, ఏ ఆపద వచ్చిన ఆదుకుంటామని వారికి ధైర్యాన్ని, ఆత్మస్థైర్యాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో 59 డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు నల్లూరి మధుబాబు, అనబత్తుల వెంకటేశ్వర్లు, మద్దెల ఉపేందర్, నాగటి బిక్షం.లింగారెడ్డి.వెంపటి సంతోష్ బత్తుల



రవి,మరపాక కరుణాకర్,కొట్టే పాపారావు, జాల కోటయ్య, బత్తుల వెంకన్న, నాగంటి. సంగయ్య. గురుమూర్తి,షేక్ నాగులమీరా, పసుపులేటి కృష్ణ,జానీ.మద్దెల ఉదయ్, చిటిక వినయ్ం, దార నాగరాజు. మద్దెల వినయ్ం. షేక్ అంజాద్,దామాల ప్రసాద్. మట్టపల్లి ఉదయ్, రాసుల్. వెలుపుల మల్లి కార్జున్. పెంద్రా ప్రసాద్. బండి శ్రీకాంత్. వల్లెపు ప్రవీణ్. బండి కార్తీక్. రాజేష్. నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాల లో ఘనంగా సామూహిక అక్షరాభ్యాసం బుక్స్ పంపిణీ



ఇబ్రహీంపట్నం జూన్ 17 (ప్రజా కణం ప్రతినిధి)
ఇబ్రహీంపట్నం మండలం లోనిడబ్బా గ్రామం లో ప్రభుత్వ పాఠశాల లో ఈ రోజు ఘనంగా సామూహిక అక్షరాభ్యాసం మరియు బుక్స్ పంపిణీ కార్యక్రమం జరిగింది ఈ కార్యక్రమం లో డబ్బా ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు తనుగుల రమేష్, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ శ్రీమతి లింగంపల్లి లక్ష్మి, డబ్బా గ్రామ సర్పంచ్ శ్రీమతి శ్రీ పుప్పాల లక్ష్మి -మహేష్, ఉప సర్పంచ్ రాపెల్లి మహేష్, మాజీ ఎం. పి. టీ. సి. దెశెట్టి జీవన్, మాజీ వి. డి. సి చైర్మన్ జాన శంకర్, ఉపాధ్యాయులు మండలోజు అశోక్, అల్లకట్టు సత్యనారాయణ, చిలుముల రాజేష్, అల్లాడి హరి ప్రసాద్, బొల్లు శంకర్, గైని జ్యోతి, వేముల మౌనిక, అంగన్వాడీ టీచర్ సుందరగిరి గంగామణి, గ్రామ పెద్దలు, రాజేశ్వర్, తల్లి -తండ్రులు విద్యార్థులు పాల్గొన్నారు.కార్యక్రమం అనంతరం అరటి పండ్లు మిఠాయి పంపిణీ చేసారు

## భక్తి శ్రద్ధలతో బండోనీగూడలో

# గుంటి మల్లన్న విగ్రహావిష్కరణ

## - ముఖ్య అతితిగా ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి





నందిగామ జూన్ 17 ప్రజా కలం ప్రతినిధి : నందిగామ మండల కేంద్రంలోని బండోనీగూడ గ్రామంలో భక్తి శ్రద్ధలతో గుంటి మల్లన్న విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి అతిథిగా హాజరై విగ్రహావిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా గ్రామ అభివృద్ధి, ఆధ్యాత్మిక పరిరక్షణకు తన వంతు సహకారంగా గుంటి మల్లన్న విగ్రహం ఏర్పాటుకు గాను తన వంతు సహాయంగా రూ.3.50 రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందించిన ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డికి గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించి, భక్తులకు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ నగరకుంట నవీన్ రెడ్డి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ఆధ్యాత్మిక అభివృద్ధికి తన వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని తెలిపారు. గ్రామ ప్రజల ఐక్యత, భక్తి భావానికి ఈ విగ్రహం ప్రతీకగా నిలుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పూజారులు శివానందం, కర్ణాకర్ చేగుర్ సింగిల్ విండో డైరెక్టర్ జాలగూడెం అనిత సాములయ్య, మాజీ సింగిల్ విండో డైరెక్టర్ బండ మల్లేష్, మాజీ వార్డు నెంబర్ బండ నరసింహ, నర్సప్ప గూడ టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు జంగిల్ కుమార్, బండ శ్రీశైలం, బండ కుమార్, జెట్ట మహేందర్, చేగుర్ పబ్బే నరేందర్, ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, యువకులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని విగ్రహావిష్కరణను విజయవంతం చేశారు.

# జెపి ధర్గను సందర్శించిన పీసీసీ అధ్యక్షుడు బొమ్మ మహేష్ గౌడ్

## – ఘన స్వాగతం పలికిన ఎమ్మెల్యే వీర్లపల్లి శెంకర్, మాజీ ఎంపీపీ యం శివశెంకర్ గౌడ్



నందిగామ జూన్ 17 ప్రజా కలం ప్రతినిధి
షాద్‌నగర్ నియోజకవర్గంలోని జేపీ దర్గాను సందర్శించేందుకు విచ్చేసిన తెలంగాణ రాష్ట కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్‌కు షాద్నగర్ నియోజకవర్గం శాసనసభ్యులు వీర్లపల్లి శంకర్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. పప్పరస్పోర్ట్ ఆవరణలో నిర్వహించిన స్వాగత కార్యక్రమంలో మాజీ ఎంపీపీ ఎం. శివశంకర్ గౌడ్, నందిగామ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దేపల్లె కుమారస్వామి గౌడ్, వెంకమ్మగూడ సర్పంచ్ గొల్లపల్లి అశోక్, చేగుర్ సర్పంచ్ మంకాల శ్రీశైలం, బుగ్గోనీగూడ సర్పంచ్ బుగ్గ సాలయ్య, నందిగామ మండల ఉపసర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు ఆవులమంద శివశంకర్‌తో పాటు పలువురు ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. మహేష్ గౌడ్‌కు పూలమాలలు వేసి ఆత్మీయ స్వాగతం పలికిన నాయకులు, జేపీ దర్గా సామరస్యానికి, ఆధ్యాత్మిక విశ్వాసాలకు ప్రతీకగా నిలుస్తోందని పేర్కొన్నారు. ప్రత్యేక పూజల అనంతరం రాష్ట్ర ప్రజల శ్రేయస్సు, అభివృద్ధి, సుభిక్షత కోసం ప్రార్థనలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి భారీ సంఖ్యలో కాంగ్రెస్ శ్రేణులు, అభిమానులు హాజరై విజయవంతం చేశారు.

# బీఆర్ఎస్‌లో చేరికలు

**– ధన్సింగ్ తండా, చాకలిదానిగుట్ట తండా గ్రామ గిరిజన నాయకుడు వినోద్ నాయక్ గులాబీ కండువాతో పార్టీలోకి చేరిక**

షాద్నగర్ జూన్ 17 ప్రజా కలం ప్రతినిధి
షాద్ నగర్: బీఆర్ఎస్ పార్టీ సిద్ధాంతాలు, అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితుడై నందిగామ మండలం చాకలి దానిగుట్ట తండాకు చెందిన కాంగ్రెస్ నాయకుడు వినోద్ నాయక్ బుధవారం గులాబీ గూటికి చేరారు. షాద్‌నగర్ పట్టణ కేంద్రంలో జరిగిన కార్యక్రమంలో పార్టీ నాయకులు అంజయ్య యాదవ్, సబితా ఇంద్రారెడ్డి ఆయనకు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం వినోద్ నాయక్ మాట్లాడుతూ గిరిజనుల అభ్యున్నతికి బీఆర్ఎస్ ప్రభుత్వం చారిత్రాత్మక నిర్ణయాలు తీసుకుందని అన్నారు. తండాలను గ్రామపంచాయతీలుగా గుర్తించడం, మౌలిక వసతుల అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలుతో గిరిజన సమాజం అభివృద్ధి పథంలో పయనించిందని పేర్కొన్నారు. ప్రజల ఆశీస్సులతో బీఆర్ఎస్ పార్టీ తిరిగి అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ ఈటా గణేష్, సీనియర్ నాయకుడు పరశురాం నాయక్,మల్లేశ్ నాయక్, సంతోష్ నాయక్ మరియు ఇతర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



### ఆర్థిక ఇబ్బందుల వల్ల చీరతో
# ఉరి వేసుకుని మహిళ మృతి

– అక్క మృతి ఎవరిపై ఎలాంటి అనుమానం లేదని తమ్ముడు ఫిర్యాదు
– మృతురాలు తమ్ముడు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన ఎస్ఐ



ఎండపల్లి, జూన్ 17 :(ప్రజాకలం ప్రతినిధి) జగిత్యాల జిల్లా ధర్మపురి నియోజకవర్గం ఎండపల్లి మండలం గుల్లకోట గ్రామానికి చెందిన మడ్డి ఇందిరా భర్త రామయ్య వయస్సు (43) సంవత్సరాలు గౌడ్ కులం అను ఆవే ఆర్థిక ఇబ్బందుల వల్ల బాధపడుతూ జీవితం పై విరక్తి చెంది తేదీ 16.06.2026 మంగళవారం రోజున రాత్రి 10 గంటలకు తన కొడుకు మణికంఠ పడుకున్న తర్వాత ఇంట్లో గల ఇనుప కొక్కెనకి చీర తో ఉరి వేసుకుని మరణించి నదని తన మృతిపై ఎవరిపై ఎలాంటి అనుమానం లేదని ఆమె తమ్ముడు బైరి వినోద్ నివాసం నేరేళ్ల గ్రామం ఇచ్చిన ఫిర్యాదు మేరకు వెల్గటూర్ పోలీసు వారు కేసు నమోదు చేసి దర్యాప్తు లో భాగంగా అట్టి మృత దేహానికి శవ పంచానామా నిర్వహించి బంధువులకు అప్పగించినట్లు వెల్గటూర్ ఎస్సై పులిచెర్ల ఉదయ్ కుమార్ తెలిపారు.

## అర్జీలు స్వీకరించిన ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి

కరీంనగర్ : కరీంనగర్ జిల్లా మానకొండూర్ ఎమ్మెల్యే, తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఎస్సీ సెల్ చైర్మన్ డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మంగళవారం ఎల్ఎండీ కాలనీలోని ప్రజాభవన్‌లో నిర్వహించిన ప్రజా దర్బార్ కార్యక్రమంలో ప్రజల నుంచి వినతి పత్రాలు స్వీకరించారు. నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలు తమ వ్యక్తిగత, సామాజిక,అభివృద్ధికి సంబంధించిన పలు సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వినతి పత్రాలు పరిశీలించడమే కాకుండా బాధితుల సమస్యలను ఓపికగా విన్నారు. పాఠశాలలు, కళాశాలల్లో ప్రవేశాలు,ఇందిరమ్మ ఇళ్లు,పింఛన్లు, తాగునీరు, రహదారులు, విద్యుత్, భూసంబంధ సమస్యలు తదితర అంశాలపై ప్రజలు తమ ఫిర్యాదులను సమర్పించారు. సమస్యల పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు ఎమ్మెల్యే సూచనలు చేశారు. కొన్ని అత్యవసర సమస్యల విషయంలో అక్కడికక్కడే సంబంధిత శాఖల అధికారులతో ఫోన్‌లో మాట్లాడి త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు.

## విజయవాడలో స్వచ్ఛ భరత్ లో పాల్గొన కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషి

విజయవాడ : ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి చెందితేనే దేశం కూడా అభివృద్ధి చెందుతుందనే ఆలోచనతో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రభుత్వం పనిచేస్తోందని కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషి అన్నారు. విజయవాడలో నిర్వహించిన స్వచ్ఛతా కార్యక్రమంలో పాల్గొన్న ఆయన, అనంతరం మీడియాతో మాట్లాడుతూ దేశ ఆర్థిక ప్రగతి, అమరావతి రాజధాని అభివృద్ధిపై కీలక వ్యాఖ్యలు చేశారు. గతంలో చంద్రబాబు నాయుడు హయాంలో హైదరాబాద్ నగరం ఏ విధంగానైతే అభివృద్ధి చెందిందో, అదే విధంగా రాబోయే రోజుల్లో మోదీ, బాబు నాయకత్వంలో అమరావతి కూడా ఒక ప్రపంచ స్థాయి నగరంగా అభివృద్ధి చెందుతుందని తెలిపారు.

# చిన్నారి మిస్సింగ్ కేసు

కాకినాడ : కాకినాడలో అదృశ్యమైన చిన్నారి జానును అటవీ మృగాలు లాక్కెళ్లి ఉంటాయని అనుమానంగా ఉందని జిల్లా ఎస్పీ బింధూ మాదవ్ అన్నారు. సీసీటీవీ ఫుటేజ్ ఆధారంగా చిన్నారిని ఎవరూ తీసుకెళ్లినట్లు లేదు కాబట్టి అడవి జంతువులు లాక్కెళ్లాయని అనుమానిస్తున్నాము. కానీ ఏ కోణంలోనూ ఇప్పటివరకు స్పష్టమైన ఆధారాలు దొరకలేదు. పాప అదృశ్యమైన రోజు వర్షం పడింది, ఇలాంటి కొండ ప్రాంతంలో వర్షపు నీరు జారుతూ ఉంటుంది. అలా వరద నీటిలో కిందకి జారుతూ వెళ్ళిందా అనే కోణంలోనూ దర్యాప్తు చేస్తున్నాము. ప్రస్తుతానికి థర్మల్ డ్రోన్ల సహాయంతోనూ గాలింపు చర్యలు చేపడుతున్నామని వెల్లడించారు.

### అక్రమ ఇసుక ట్రాక్టర్లు పట్టుకున్న
## పోలీసులపై కాంగ్రెస్ నాయకుడు దాడి

యాదాద్రి భువనగిరి : ఆలేరు నియోజకవర్గంలో రాత్రి వేళల్లో ఎలాంటి పర్మిషన్ లేకుండా అక్రమ ఇసుక తరలింపును పోలీసులు గుర్తించారు. ఇసుక ట్రాక్టర్లు పట్టుకున్న పోలీసులపై కాంగ్రెస్ నాయకుడు ఆలేరు మాజీ ఎంపీపీ, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గందమల్ల అశోక్ పోలీస్ స్టేషన్కు వెళ్లి మరీ చిందులేస్తూ, బెదిరించాడు. ఇలా బెదిరిస్తే తాము పని చేయలేమని ఆలేరు పోలీసులు వాపోతున్నారు.

## చిక్కడపల్లి లైబ్రరీ వద్ద నిరుద్యోగుల మెరుపు ధర్నా

హైదరాబాద్ : చిక్కడపల్లి సిటి సెంట్రల్ లైబ్రరీ దగ్గర నిరుద్యోగులు సోమవారం రాత్రి మెరుపు ధర్నాకు దిగారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ అశోక్ నగర్ వరకు ర్యాలీ తీసారు. నిరసన తెలుపుతున్న నిరుద్యోగులను పోలీసులు అడ్డుకుని అరెస్ట్ చేసారు. సిన పోలీసులు

## వర్షాలకు కూలిన ప్రభుత్వ పాఠశాల భవనం..

నాగర్కర్నూల్ : అచ్చంపేట మండలం చౌటపల్లి గ్రామంలో ప్రభుత్వ పాఠశాల భవనం కూలిపోయింది. శిథిలావస్థకు చేరిన ప్రాథమికోన్నత పాఠశాల భవనం భారీ వర్షాలకు కూలిపోయింది. తరగతి గదులు నేలమట్టం కావడంతో గ్రామస్తులు ఆందోళనలో వున్నారు. పాఠశాలకు సెలవులు ఉండటంతో విద్యార్థులు లేకపోవడంతో భారీ ప్రమాదం తప్పింది. ఉపాధ్యాయులు భవనం కూలిన దృశ్యాలను చూసిగ్భ్రాంతికి గురైయారు. ముఖ్యమంత్రి, విద్యాశాఖ మంత్రి ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రాంతంలోనే పాఠశాల భవనం కూలిపోవడంపై చర్చనీయంశాయమయింది.

# నిర్మల్ జిల్లాలో ఉద్రిక్తత

### గిరిజనులను అరెస్ట్ చేసిన పోలీసులు

నిర్మల్ : కడెం మండలం మైసంపేట్ పునరావాస గ్రామస్తులకు వ్యవసాయ భూముల హద్దులు చూపిస్తూ హద్దు రాళ్లను పాతుతున్న రెవిన్యూ అధికారులను గిరిజనులు అడ్డుకున్నారు. తమ గ్రామ గిరిజనులకు భూములు కేటాయించిన తర్వాతే హద్దులు చూపించాలని నచ్చన్ ఎల్లాపూర్ గోండుగూడ గిరిజనులు డిమాండ్ చేసారు. అడ్డుకున్న గిరిజనులను అటవీశాఖ అధికారులు, పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. దాదాపు 20 మంది ఆందోళన కారులను అదుపులోకి తీసుకొని జన్నారం మండలం ఇంధన్ పల్లి అటవీ రేంజ్ కార్యాలయానికి తరలించారు. 150 మంది పోలీసులు, అటవీశాఖ అధికారులు, సిబ్బంది భారీ బందోబస్తు మధ్య మైసంపేట్ పునరావాస గ్రామస్తులకు కేటాయించిన భూములను చదును చేస్తూ రెవెన్యూ హద్దు రాళ్లను పాతుతూ వారి పట్టా నెంబర్లను అధికారులు వేస్తున్నారు. అయితే ఈ భూములలో కొంత నచ్చన్ ఎల్లాపూర్ గోండుగూడ గిరిజనులు గతంలో పొరుకులు కొట్టుకొని తాము సాగు చేశామని ఆ భూములను తమకు కేటాయించిన తర్వాతే మైసంపేట్ గ్రామస్తులకు భూములు పంపిణీ చేయాలని నచ్చన్ ఎల్లాపూర్ గోండుగూడ గిరిజనులు డిమాండ్ చేస్తున్నారు. మైసంపేట్ పునరావాస గ్రామస్తులకు కేటాయించిన భూముల సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

### ఉన్నత విద్యతో ఉన్నత శిఖరాలకు
# మాదిగ విద్యార్థులు చేరాలి

**ఎస్సీ వర్గీకరణ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలి**

**విదేశీ విద్య, ఉద్యోగాలపై యువత దృష్టి సారించాలి : జిల్లా ధర్మయ్య మాదిగ**



జూన్ 17 ప్రజాకలం ప్రతినిధి: (వరంగల్ /వర్ధన్నపేట)

మాదిగ, మాదిగ ఉపకులాలకు చెందిన విద్యార్థులు చదువుకు దూరం కాకుండా విద్యను కొనసాగించి ఉన్నత విద్యాభ్యాసం చేసి, మంచి ఉద్యోగాలు సాధించి జీవితంలో ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని వర్ధన్నపేట మండల ఎంఆర్పీఎస్, ఎంఎస్పీ ఇన్‌చార్జి జిల్లా ధర్మయ్య మాదిగ పిలుపునిచ్చారు. విద్యాసంస్థలు ప్రారంభమైన నేపథ్యంలో డ్రాప్‌అవుట్ విద్యార్థులను గుర్తించి తిరిగి పాఠశాలలు, కళాశాలల్లో చేర్పించే దిశగా ప్రత్యేక చర్యలు చేపట్టాలని ఆయన సూచించారు. పద్మశ్రీ పురస్కార గ్రహీత మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు నిర్వహించిన "గో టు విలేజ్" కార్యక్రమంలో మాట్లాడిన ఆయన, ఎస్సీ వర్గీకరణ కోసం 32 సంవత్సరాల పాటు సాగిన ఉద్యమ ఫలితాలను మాదిగ బిడ్డలు పూర్తిగా వినియోగించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ప్రభుత్వం కల్పిస్తున్న విద్యా, ఉపాధి అవకాశాలను సద్వినియోగం చేసుకుంటూ విదేశీ విద్య, ఉన్నత ఉద్యోగాల సాధన వైపు యువత ముందుకు రావాలని కోరారు. విద్యే సమాజ అభ్యున్నతికి బాటలు వేస్తుందని, ప్రతి కుటుంబం తమ పిల్లల చదువుపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు. అలాగే జూలై 7న నిర్వహించనున్న ఎంఆర్పీఎస్ 32వ ఆవిర్భావ దినోత్సవాన్ని గ్రామాలు, మండల కేంద్రాల్లో జెండా పండుగగా ఘనంగా నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి వర్ధన్నపేట మండల ఎంఎస్పీ అధ్యక్షుడు ముత్యాల మల్లేశం మాదిగ అధ్యక్షత వహించగా, ఎంఆర్పీఎస్ ఉపాధ్యక్షుడు చాడ కర్ణాకర్ మాదిగ, మహనీయుల కమిటీ చైర్మన్ మారపెల్లి ఎల్లయ్య మాదిగ, ల్యాభర్తి గ్రామ ఉపసర్పంచ్ సంకినేని గంగరాజు మాదిగ, వార్డు సభ్యుడు ముళ్లపెల్లి ప్రశాంత్ మాదిగ, బడితపురం ఉపేందర్ మాదిగ, సురేష్ మాదిగ, గణేష్ మాదిగ, రఘు మాదిగ తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## ప్రత్యేక ఓటర్ల సమగ్ర సవరణ కార్యక్రమం లో బూత్ లెవల్ అధికారులు కీలక పాత్ర పోషించాలి

( వరంగల్/ పర్వతగిరి) జూన్ 17, ప్రజాకలం ప్రతినిధి.

ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమం విజయవంతానికి బూత్ లెవల్ అధికారులు (బీఎల్ఓలు) కీలక పాత్ర పోషించాలని పర్వతగిరి తహసిల్దార్ టి. వెంకటస్వామి సూచించారు. బుధవారం పర్వతగిరి మండల జడ్పీ ఎచ్ ఎస్ పాఠశాల భావనంలో స్థాయి మాస్టర్ ట్రైనర్లతో పర్వతగిరి మండల పరిధిలోని 45 పోలింగ్ కేంద్రాలకు ఏఈఆర్వోలు, ఏఈఆర్వో సిబ్బందికి నిర్వహించిన శిక్షణ తరగతులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ, బీఎల్ఓలందరు పోలింగ్ కేంద్రాల వారీగా బ్యాచ్‌లుగా శిక్షణ అందించిన విధంగా , భారత ఎన్నికల కమిషన్ జారీ చేసిన మార్గదర్శకాలపై పూర్తి అవగాహన కల్పించిన విధంగా శిక్షణ కార్యక్రమాలు సమర్థవంతంగా జరిగేలా సంబంధిత అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని ఆదేశించారు. బీఎల్ఓలు ఎన్నికల ప్రక్రియపై స్పష్టమైన అవగాహనతో విధులు నిర్వహించేలా శిక్షణ ఇవ్వాలని సూచించారు. జూన్ 26 నుంచి జూలై 24 వరకు నిర్వహించే ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమంలో




భాగంగా ప్రతి బీఎల్ఓ తమ పరిధిలోని ప్రతి ఇంటిని సందర్శించి డిక్లరేషన్ ఫారాలను పంపిణీ చేయాలని తహసీల్దార్ ఆదేశించారు. అర్హులైన ప్రతి ఓటరు పేరు ఓటరు జాబితాలో నమోదు అయ్యేలా చర్యలు తీసుకోవాలని, ఏ ఒక్క అర్హుడూ ఓటరు జాబితా నుంచి మినహాయించబడకుండా ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. ఎన్నికల కమిషన్ నిర్దేశించిన నిబంధనలను కచ్చితంగా అమలు చేసి ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తహసీల్దార్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాస్టర్ ట్రైనర్లు ఏవీఆర్ చార్యులు, సురేష్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

# కిషన్ రెడ్డిపై యుద్ధానికి రేవంత్ పక్కా హోంవర్కు?

హైదరాబాద్ : మహానగరంలో మెట్రో విస్తరణకు సంబంధించి తాజాగా చోటు చేసుకుంటున్న పరిణామాలు సరికొత్త మలుపు తిరిగినట్లుగా చెప్పాలి. జపాన్ నుంచి నిధులు వచ్చినప్పటికి వాటిని రాష్ట్రానికి మళ్లించకుండా అడ్డుకోవటం.. అందుకు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి కీలక పాత్ర పోషిస్తున్నట్లుగా ముఖ్యమంత్రి రేవంత్ ప్రెస్ మీట్ పెట్టి మరీ చేసిన సంచలన ఆరోపణలు ఇప్పుడు హాట్ టాపిక్ గా మారాయి. రాజకీయంగా సంచలనంగా మారిన ఈ వ్యవహారంలో ముఖ్యమంత్రి రేవంత్ తీరు చూస్తే.. ఈ మొత్తం ఎపిసోడ్ మీద పూర్తిస్థాయిలో హోంవర్కు చేసిన తర్వాతే రంగంలోకి దిగినట్లుగా కనిపిస్తోంది. ఈ వాదనకు బలం చేకూరేలా ఆయన కేంద్రమంత్రి కిషన్ రెడ్డి మీద తప్పించి.. మిగిలిన కేంద్రమంత్రుల మీద కానీ.. ప్రధాని నరేంద్ర మోడీ మీద కానీ.. కేంద్రప్రభుత్వం మీద కాని పల్లెత్తు మాట అనలేదు. కిషన్ రెడ్డి ఒత్తిడి తెస్తున్నప్పుడు.. మిగిలిన కేంద్ర మంత్రులు ఏమీ చేయలేకపోతున్నారనే మాట సీఎం రేవంత్ నోటి నుంచి వస్తోంది. అన్నింటికి కిషన్ రెడ్డి మాత్రమే కారణం తప్పించి.. ఇంకెవరు కాదన్న విషయాన్ని చాలా స్పష్టంగా చెబుతున్నారు సీఎం రేవంత్. ఇప్పుడున్న పరిస్థితుల్లో తనవైపు తప్పులు ఉంచుకొని.. కేంద్రమంత్రి కిషన్ రెడ్డి మీద విరుచుకుపడితే.. సీఎం రేవంత్ కు మొదటికే మోసం వచ్చే ప్రమాదం ఉంది. అందుకే కాబోలు.. పక్కాగా హోంవర్కు చేసి.. రాష్ట్రం తరఫున ఎలాంటి తప్పులు లేకుండా జాగ్రత్తలు తీసుకున్న తర్వాతే.. కిషన్ రెడ్డి మీద సమర శంఖాన్ని పూరించినట్లుగా కనిపిస్తోంది. మెట్రో అంశంపై సీఎం రేవంత్ హోంవర్కు చేశారన్న దానికి నిదర్శనంగా పలు అంశాల్ని ప్రస్తావిస్తున్నారు. సాధారణంగా కేంద్రం నిధులు ఆపేందుకు రాష్ట్రాల ఆర్థిక క్రమశిక్షణ లేదంటే ఎఫ్ఆర్ బీఎం పరిమితులను సాకుగా చూపించే వీలుంది. అందుకే రేవంత్ ఈ డీల్ ను నేరుగా కాకుండా ఎల్ అండ్ టీ



సంస్థ.. హైదరాబాద్ మెట్రో రైల్ లిమిటెడ్.. ఐఆర్ఎఫ్ సీ మధ్య త్రైపాక్షిక ఒప్పందం ద్వారా రీఫైనాన్సింగ్ రూట్ లో డిజైన్ చేయటం గమనార్హం. దీంతో రాష్ట్ర ప్రభుత్వం నేరుగా అప్పు తీసుకున్నట్లుగా ఉండదు. ప్రాజెక్టును టేకోవర్ చేసే ప్రక్రియ కిందకు వస్తుంది. ఈ టెక్నికల్ లూప్ హోల్ ను పక్కాగా ప్లాన్ చేసిన తీరు చూస్తే.. రాష్ట్రాన్ని టార్గెట్ చేయటం కష్టమవుతుంది. అంతేకాదు రాష్ట్రం తరఫున చెల్లించాల్సిన రూ.1400 కోట్ల మార్జిన్ మనీ మాత్రమే కాదు రూ.84 కోట్ల ప్రాసెసింగ్ ఫీజును చెల్లించి రశీదుల వివరాల్ని తన వద్ద ఉంచుకోవటం రేవంత్ హోం వర్క్ కు నిదర్శనంగా చెప్పాలి. ఈ నిధులు మొత్తం ఐఆర్ఎఫ్ సీ అకౌంట్ లోకి చేరాయన్న విషయాన్ని నిర్ధారించుకున్న తర్వాతే ప్రెస్ మీట్ పెట్టటం గమనార్హం. తాజా ప్రెస్ మీట్ లో ఎల్ అండ్ టీ నష్టాలకు.. తాము జపాన్ నుంచి తీసుకొచ్చిన వడ్డీ రేటును గణాంకాల ద్వారా వివరించటమే కాదు.. ఏటా రూ.150 కోట్ల వడ్డీ ఆదా చేస్తున్న సునిశితమైన విషయాన్ని ప్రస్తావించిన వైనం చూస్తే.. రేవంత్ ఈ అంశంపై పూర్తిస్థాయి హోంవర్కు చేసినట్లుగా చెప్పాలి. ఇక్కడే రేవంత్ చతురతకు నిదర్శనంగా మరో అంశాన్ని ప్రస్తావించాలి.

## 20 వరకు ప్రజాసంక్షేమ వికసిత్ భారత్ సంకల్ప సమ్మేళనాలు

సిరిసిల్ల : ప్రధాన మంత్రి నరేంద్రమోదీ పదవి చేపట్టి 12 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా జిల్లావ్యాప్తంగా ఈనెల 20వ తేదీవరకు ప్రజాసం క్షేమ వికసిత్ భారత్, సంకల్ప సమ్మేళనాలను ఖచ్చితంగా చేపట్టా లని భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షుడు రెడ్డబోయిన గోపి కోరారు. సిరిసిల్ల పట్టణంలోని తన నివాసంలో జిల్లా పదాధికారులు, మండల అధ్యక్షులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గోపి మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో 12 సంవత్సరాల కాలంలో దేశం ప్రపంచ వేదికపై మరింత బలంగా నిలిచిందన్నారు. కేంద్ర, రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు ఈనెల 20వ తేదీ వరకు జిల్లాలోని సిరిసిల్ల, వేములవాడ నియోజకవర్గాలు, వివిధ మండలాలు, శక్తి కేంద్రాలు, బూత్ స్థా యిల్లో వికసిత్ భారత్ సంకల్ప సమ్మేళనాలు నిర్వహించాలన్నా రు. ఈ కార్యక్రమాల్లో ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్య కర్తలు, వివిధ వర్గాల ప్రముఖులు కలిసి కేంద్ర ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని పిలుపునిచ్చా రు. అదేవిధంగా ప్రతి అసెంబ్లీ పరిధిలో వికసిత్ భారత్ సంకల్పసభ లు, ప్రెస్‌మీట్‌లు, మేధావులతో సమావేశాలు, లబ్ధిదారుల సమ్మేళనా లు, యువత, మహిళలతో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు.సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శులు పొన్నాల తిరుపతిరెడ్డి, సిరికొండ శ్రీనివాస్, పార్లమెంట్ కోకన్వీనర్ ఆడెపు రవీందర్, రాష్ట్ర కౌన్సి ల్ మెంబర్ మ్యాన రాంప్రసాద్, జిల్లా ఉపాధ్యక్షులు శీలం రాజు, బండ మల్లేశం, కార్యదర్శి సురేందర్‌రావు, కోశాధికారి ఆసాని రామలింగా రెడ్డి, సిరిసిల్ల పట్టణ అధ్యక్షుడు దుమాల శ్రీకాంత్, ఆయా మండలాల అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

## ఆపదలో స్నేహితునికి అండగా నిలిచిన బాల్యమిత్రులు



(వరంగల్/ పర్వతగిరి) జూన్ 17, ప్రజాకలం ప్రతినిధి. వరంగల్ జిల్లా పర్వతగిరి మండలం వడ్లకొండ గ్రామానికి చెందిన ఎల్దండ రాజు సతీమణి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. ఈ విషాద సమయంలో బాల్యమిత్రులు రాజును పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. అలాగే, రాజు కుటుంబానికి అండగా నిలుస్తూ రూ.10,000 ఆర్థిక సహాయాన్ని అందజేశారు. అధైర్యపడవద్దని, భవిష్యత్తులో కూడా తమ సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో జుట్టుకొండ మధుకర్, వడ్డే దేవేందర్, డెక్క రవిచందర్, బైరి అశోక్, పట్టాపురం రాజ్‌కుమార్, చింతకాయల సురేష్, చదల రాజు, మాచర్ల అనిల్‌కుమార్, మహమ్మద్ రఫీ, రావుల రాజు, అలుగులూరి రాజు, తంద్ర భాస్కర్, వల్లందాస్ రంగయ్య, వల్లందాస్ రమేష్, నరుకుడు రజిత, కవిత, అనిత, సరస్వతి, సమ్మక్క తదితరులు పాల్గొన్నారు.

## అందోళన బాటలో బిల్డింగ్ కాంట్రక్టర్లు

హైదరాబాద్ : ఆత్మహత్య లు చేసుకుంటున్న కాంట్రాక్టర్ల కుటుంబాలకు భరోసా ఇవ్వడం కోసమే మేము చలో హైదరాబాద్ కార్యక్రమం చేపట్టామని బిల్డింగ్ కాంట్రాక్టు అసోసియేన్ అధ్యక్షుడు డివిఎన్ రెడ్డి అన్నారు. అయన మీడియాతో మాట్లాడారు.రెండు సార్లు డిప్యూటీ సీఎంను కలిశామం. దశలవారిగా మాకు బిల్లులు చెల్లిస్తారని చెప్పారు. మరొక సారి డిప్యూటీ సీఎంను కలుస్తాం.సాయంత్రం మా చలో హైదరాబాద్ నిర్ణయాన్ని ప్రకటిస్తామని అన్నారు. మాకు డిజిల్ కు కూడా డబ్బులు లేవు. మూడు నెలలలో 3వేల కోట్ల బిల్లులను చెల్లిస్తే మాకు సంతోషం. ఛాంబర్ ముందు ధర్నా చేసింది మా అసోసియేషన్ కాదు.

## లంబాడి ఉద్యోగులను ఏసీబీ టార్గెట్ చేసింది

### - గిరిజన విద్యార్థి సంఘం ఆరోపణ

హైదరాబాద్ : లంబాడి ఉద్యోగస్తులు, ఉన్నత అధికారులపై ఏసీబీ దాడులను నిరసిస్తూ గిరిజన విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో హైదరాబాద్ లోని ఉన్న ఏసీబీ కార్యాలయాన్ని ముట్టడించడం జరిగింది. రాజకీయ కుట్రలో భాగంగా తెలంగాణ రాష్ట్ర గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎక్కడికక్కడ లంబాడి ఉద్యోగస్తులను అవినీతి నిరోధక శాఖ ద్వారా ఇబ్బందులకు గురి చేస్తూ , ఒకే కులానికి చెందిన అధికారులపై దాడులు చేస్తున్నారని ఆరోపించారు. నిరసనకు దిగిన విద్యార్థి సంఘం జాతీయ కార్యనిర్వాహక అధ్యక్షులు వెంకట్ బంజారా, లంబాడి హక్కుల పోరాట సమితి పున్ని బాయి, లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుధీర్ నాయక్, గిరిజన సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కొర్ర లకపతి నాయక్, బంజారా గిరిజన విద్యార్థి సమైక్య రాష్ట్ర అధ్యక్షులు శివా నాయక్ లతో పాటు పాల్గొని పోలీసులు అదుపులోకి తీసుకొని స్టేషన్కు తరలించారు.

## ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయాలి

హైదరాబాద్ : ఆర్టీసీ సంస్థను ప్రభుత్వంలో విలీనం చేయాలని తెలంగాణ మజ్దూర్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు థామస్ రెడ్డి అన్నారు. హైదరాబాద్ ఎస్వికే లో ఆర్టీసీ సంస్థ ఆవిర్భవించి 94 సంవత్సరాల వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా థామస్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ఆర్టీసీ సంస్థను ప్రభుత్వ రంగంలో విలీనం చేయాలని ఆకాంక్షించారు. అంతేకాకుండా యూనియన్ లను ఏర్పాటు చేసి ఎన్నికలను నిర్వహించడంపై హర్షించదగ్గ విషయమన్నారు. ప్రతి నెల ఆర్టీసీ కార్మికుల్లో రిటైర్డ్ అవుతున్న వారికి డబ్బులు రావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. సంస్థలో పనిచేసే వారికి ప్రభుత్వం ప్రమోషన్లు కల్పించాలనివిన్నవించారు.సీఎం రేవంత్ రెడ్డి మహిళలకు 200 నూతన బస్సులను కేటాయించడంపై హర్షం వ్యక్తం చేశారు. యూనియన్ ఎన్నికల ముందు ఆర్టీసీ విలీనమే ముఖ్యమని ఉద్ఘాటించారు. ఇప్పటికైనా సీఎం రేవంత్ రెడ్డి సత్వరమే చర్యలు తీసుకుని రిటైర్డ్ అయిన స్థానంలో నూతన ఉద్యోగులను చేర్చుకోవాలని, రిటైర్డ్ మెంట్ బెనిఫిట్, పీఎఫ్ డబ్బులు సత్వరమే చెల్లించాలని కోరారు.

### బాలికపై అత్యాచారం కేసులో
## నిందితుడికి 10 ఏళ్ల జైలు శిక్ష

మేడ్చల్: 11 ఏళ్ల క్రితం బాలికపై జరిగిన అత్యాచార కేసులో నిందితుడికి కోర్టు కఠిన శిక్ష విధించింది. మేడ్చల్ పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన ఈ పోక్సో కేసును విచారించిన ప్రత్యేక న్యాయస్థానం, నిందితుడికి 10 ఏళ్ల కఠిన కారాగార శిక్షతో పాటు జరిమానా విధిస్తూ తీర్పునిచ్చింది. అలాగే బాధితురాలికి రూ.లక్ష పరిహారం చెల్లించాలని కోర్టు ఆదేశించింది.

## అనుమతులు లేకుండా పాఠశాల నిర్వహణ

**బుక్స్ విక్రయాలపై నారాయణ హై స్కూల్ వద్ద విద్యార్థి సంఘాల నిరసన**

బోడుప్పల్: మేడ్చల్ జిల్లా బోడుప్పల్లోని నారాయణ హై స్కూల్లో అనుమతులు లేకుండా పాఠశాల నిర్వహిస్తున్నారని, అదేవిధంగా విద్యార్థులకు పుస్తకాలు విక్రయిస్తున్నారని ఆరోపిస్తూ అంబేద్కర్ స్టూడెంట్ ఫెడరేషన్, అంబేద్కర్ స్టూడెంట్ యూనియన్, మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో పాఠశాల ఎదుట నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా విద్యార్థి సంఘాల నాయకులు మాట్లాడుతూ.. నారాయణ హై స్కూల్కు అవసరమైన అనుమతులు లేకుండానే తరగతులు నిర్వహిస్తున్నారని ఆరోపించారు. పాఠశాల యాజమాన్యం నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తూ విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి పుస్తకాల పేరుతో డబ్బులు వసూలు చేస్తోందని విమర్శించారు. విద్యాశాఖ అధికారులు కార్పొరేట్ పాఠశాలలపై సరైన పర్యవేక్షణ చేయకుండా నిర్లక్ష్యం వహిస్తున్నారని, యాజమాన్యాలతో కుమ్మక్కై ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని ఆరోపించారు. విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటమాడుతున్న ఇలాంటి పాఠశాలలపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అనుమతులు లేకుండా నడుస్తున్న విద్యాసంస్థలను వెంటనే నియంత్రించాలని కోరారు.

### లంగర్ హౌస్‌లో స్కూల్, కాలేజ్ బస్సులపై
# ఆర్టీవో ప్రత్యేక తనిఖీలు

హైదరాబాద్ : లంగర్ హౌస్ టిప్పు ఖాన్ పూల్ వద్ద రంగారెడ్డి ఆర్టీవో అధికారులు స్కూల్, కాలేజ్ బస్సులపై ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు. విద్యార్థుల భద్రత దృష్ట్యా బస్సుల్లో ఫిట్‌నెస్ సర్టిఫికెట్, ఫైర్ సేఫ్టీ పరికరాలు, ఫస్ట్ ఎయిడ్ బాక్సులు ఉన్నాయా లేదా అనే అంశాలను పరిశీలించారు.అలాగే బస్సు డ్రైవర్లకు చెల్లుబాటు అయ్యే డ్రైవింగ్ లైసెన్స్ ఉందా లేదా అనే విషయాన్ని కూడా అధికారులు తనిఖీ చేశారు. 60 సంవత్సరాలు దాటిన డ్రైవర్లతో స్కూల్, కాలేజ్ బస్సులు నడపించవద్దని విద్యాసంస్థల యాజమాన్యాలకు సూచనలు జారీ చేసినట్లు తెలిపారు.ఉదయం 7 గంటల నుంచి 9 గంటల వరకు కొనసాగిన ఈ తనిఖీలను మూడు బృందాలుగా విభజించి వివిధ ప్రాంతాల్లో నిర్వహించినట్లు అధికారులు వెల్లడించారు. ఇప్పటివరకు సుమారు 50 నుంచి 60 స్కూల్, కాలేజ్ బస్సులను తనిఖీ చేయగా, ఫైర్ సేఫ్టీ నిబంధనలు పాటించని ఆరు బస్సులకు చలాన్లు విధించినట్లు తెలిపారు.

# పాపం మహేష్ గౌడ్...



హైదరాబాద్ : తెలంగాణ కాంగ్రెస్‌లో కొంతకాలంగా అంతర్గతంగా సాగుతున్న లీకుల రాజకీయం ఇప్పుడు పరాకాష్టకు చేరింది. ఏఐసీసీ వేదికగా జరిగిన ఒక అనూహ్య పరిణామం.. టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ కుర్చీకే ఎసరు పెట్టే స్థాయికి చేరడం పొలిటికల్ సర్కిల్స్‌లో పెను సంచలనంగా మారింది. కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ స్వయంగా ఎంపిక చేసి బరిలోకి దింపిన మీనాక్షి నటరాజన్ రాజ్యసభ నామినేషన్ తిరస్కరణకు గురికావడం వెనుక.. తెలంగాణ కాంగ్రెస్‌కు చెందిన కీలక నేతలే వెన్నుపోటుకు పాల్పడ్డారనే పక్కా ఆధారాలు ఢిల్లీ పెద్దలకు చిక్కాయి. ఈ తీవ్రమైన క్రమశిక్షణా రాహిత్యంపై రాహుల్ గాంధీ అత్యంత ఆగ్రహంతో ఉన్నట్లు సమాచారం. మీనాక్షి నటరాజన్ అంటే రాహుల్ గాంధీ కోటరీలో అత్యంత నమ్మకమైన, విలువలతో కూడిన రాజకీయాలు చేసే సీనియర్ నాయకురాలిగా పేరుంది. మధ్యప్రదేశ్‌లో ఆమె నామినేషన్‌ను తిరస్కరించడానికి బేస్‌గా మారిన తెలంగాణ పాత ప్రైవేట్ కంప్లైంట్ వివరాలను.. ఇక్కడి కాంగ్రెస్ నేతలే స్వయంగా బీజేపీకి లీక్ చేశారనే అంశంపై ఏఐసీసీ ఇప్పటికే ఒక ప్రత్యేక విచారణ కమిటీని రంగంలోకి దించింది. పూర్తిగా కాంగ్రెస్ అంతర్గత కుమ్ములాటలు, గ్రూపు రాజకీయాల వల్లనే పార్టీ జాతీయ స్థాయిలో ఇంతటి అవమానాన్ని ఎదుర్కోవాల్సి వచ్చిందని రాహుల్ గాంధీకి ప్రాథమికంగానే ఒక స్పష్టత వచ్చేసింది. తన సొంత ఎంపికపైనే దెబ్బకొట్టిన ఈ అంతర్గత శత్రువులను క్షమించే ప్రసక్తే లేదని ఆయన గట్టిగా భావిస్తున్నట్లు ఢిల్లీ వర్గాలు చెప్తున్నాయి. ఈ లీకేజీ వ్యవహారం కేవలం ఒక రాజ్యసభ సీటును కోల్పోవడం కాదు, రాహుల్ గాంధీ నాయకత్వానికే విసిరిన సవాల్‌గా ఢిల్లీ పెద్దలు చూస్తున్నారు. అందుకే, బాధ్యులపై చర్యలతో పాటు తెలంగాణ కాంగ్రెస్‌ను రూట్ లెవెల్ నుండి ప్రక్షాళన చేయాలని డిసైడ్ అయ్యారు. ఈ మొత్తం వ్యవహారంలో పార్టీ రాష్ట్ర అధ్యక్షుడిగా ఉన్న మహేష్ కుమార్ గౌడ్ పాత్రపై తీవ్రమైన స్క్రూటినీ నడుస్తోందన్న గుసగుసలు వినిపిస్తున్నాయి. పీసీసీ అధ్యక్షుడిగా ఉండి కూడా రాష్ట్రంలో పార్టీ అంతర్గత సమాచారాన్ని, రహస్యాలను కాపాడటంలో, సొంత నేతలను కంట్రోల్ చేయడంలో ఆయన పూర్తిగా విఫలమయ్యారనే బలమైన అభిప్రాయానికి హైకమాండ్ వచ్చింది. ఫలితంగా, తెలంగాణలో పార్టీ వ్యవస్థను గాడిలో పెట్టేందుకు మహేష్ కుమార్ గౌడ్‌ను పక్కన పెట్టి.. గ్రూపులు అణచగల ఒక అత్యంత సీనియర్, పవర్‌ఫుల్ లీడర్‌ను టీపీసీసీ అధ్యక్ష పీఠంపై కూర్చోబెట్టడం దాదాపు ఖాయంగా కనిపిస్తోంది. ఈ మేరకు ఇప్పటికే ఏఐసీసీ బ్యాక్‌ఎండ్ వర్క్ కూడా ప్రారంభించినట్లు సమాచారం. ఈ ప్రక్షాళన ప్రభావం కేవలం పార్టీ కమిటీలకే పరిమితం కాకుండా, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కేబినెట్ పై కూడా తీవ్రంగా పడబోతోంది. ముఖ్యంగా, ఖమ్మం జిల్లాకు చెందిన ఇద్దరు మంత్రులు, ఒక డిప్యూటీ సీఎం మధ్య సాగుతున్న భీకరమైన వర్గపోరు.. ఈ లీకేజీ వ్యవహారానికి ప్రధాన కారణమనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఈ జిల్లాల్లోని కొందరు మంత్రుల వెనుక ఉన్న ఒక బడా బిజినెస్ లాబీ.. కాంగ్రెస్‌లో ఉంటూనే సమాచారాన్ని బీజేపీకి చేరవేసే డబుల్ గేమ్ ఆడుతోందని, ఈ నటరాజన్ ఇష్యూలో కూడా ఆ వ్యాపారవేత్తల హస్తం స్పష్టంగా ఉందని నిఘా నివేదికలు చెప్తున్నాయి. దీంతో ఖమ్మం జిల్లాకు చెందిన హెవీవెయిట్ మంత్రుల పోర్ట్‌ఫోలియోలను మార్చడం లేదా వారిపై కఠినమైన చర్యలు తీసుకోవడం ఖాయంగా మారింది. మరోవైపు, ఈ కొరకోతల్ని ఒక సామాజిక సమీకరణాల మార్పుకు కూడా వేదికగా వాడుకోవాలని కాంగ్రెస్ అధిష్ఠానం ప్లాన్ చేస్తోంది. చాలా కాలంగా రాష్ట్రంలో వెనుకబడిన వర్గాల నుంచి వస్తున్న మంత్రివర్గ ప్రాతినిధ్య డిమాండ్‌ను నెరవేర్చడానికి.. ఈ లీకుల వ్యవహారంలో దొరికిపోయిన నాన్-పెర్ఫార్మర్ల మంత్రులను కేబినెట్ నుండి తప్పించనున్నారు. ఆ ఖాళీ అయ్యే స్థానాల్లో బీసీ నేతలకు, సీనియర్లకు చాన్స్ ఇవ్వబోతున్నారని తెలుస్తోంది. ఈ సర్జికల్ స్ట్రైక్ సమయంలో ప్రభుత్వం ఇబ్బంది పడకుండా ఉండేందుకు పార్టీని శాసించగల కొందరు అత్యంత పవర్‌ఫుల్ మంత్రులను ప్రస్తుతానికి టచ్ చేయకుండా.. కేవలం 'వాచ్ లిస్ట్' లో ఉంచి, తగిన సమయంలో వారి సంగతి తేల్చాలని ఏఐసీసీ భావిస్తోంది. మొత్తానికి, మధ్యప్రదేశ్‌లో తిరస్కరణకు గురైన మీనాక్షి నటరాజన్ నామినేషన్ ఎపిసోడ్, ఊహించని విధంగా తెలంగాణ కాంగ్రెస్‌లో ఒక పెను రాజకీయ భూకంపానికి దారితీసింది.

# వైసీపీది విధ్వంసం.. టీడీపీది ఆదర్శం

టంగుటూరు (కొండపి): రాష్ట్రాన్ని విధ్వంసం చేసిన పాలన వైసీపీదని - ఆదర్శ పాలన చంద్రబాబుదని రాష్ట్ర సాంఘిక సంక్షేమశాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీబాలవీరాంజనేయస్వామి అన్నారు. టంగుటూరులోని ఓ ప్రైవేటు కల్యాణ మండపంలో నిర్వహించిన 'రెండేళ్ల నమ్మకం - అభివృద్ధి - సంక్షేమం' కొండపి నియోజకవర్గస్థాయి విజయోత్సవ సభలో మంత్రి స్వామి మాట్లాడారు. రెండేళ్లలో నియోజకవర్గంలో రూ.532 కోట్ల మేర అభివృద్ధి పనులు చేశామన్నారు. మరో రూ.500 కోట్ల సంక్షేమం ప్రజలకు ప్రభుత్వం అందించిందన్నారు. వెలిగొండ నుంచి పాలేరుకు 0.6 టీఎంసీలు, సాగర్ కాలువల నుంచి 0.6 టీఎంసీల నీటిని ముసికి కేటాయించిన అపరభగీరథుడు చంద్రబాబు అని మంత్రి స్వామి కొనియాడారు. కొండపి నియోజకవర్గాన్ని రానున్న కాలంలో పారిశ్రామికంగా అభివృద్ధి చేస్తామన్నారు. రాష్ట్రంలో యువతకు 21 లక్షల ఉద్యోగాలు కల్పించాలన్న సత్సంకల్పంతో టీడీపీ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేష్ పనిచేస్తున్నారన్నారు. ప్రైవేటు రంగంలో ఇప్పటికే రెండు లక్షల ఉద్యోగాలు కల్పించారన్నారు. రానున్న స్థానిక ఎన్నికల్లో వంద శాతం విజయానికి నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని పిలుపునిచ్చారు. రాష్ట్రాన్ని నాశనం చేసిన వైసీపీ నాయకులు ఏముఖం పెట్టుకుని రోడ్డెక్కుతున్నారని మంత్రి స్వామి ప్రశ్నించారు. మద్యం స్కాం పునాదులు జగన్ వైపే చూపిస్తున్నాయని, ఆయన తగిన మూల్యం చెల్లించుకోక తప్పదన్నారు. ఏపీ మారిటైం బోర్డు చైర్మన్ దామచర్ల సత్య మాట్లాడుతూ.. రెండేళ్లలో సీఎం చంద్రబాబు సారథ్యంలో రాష్ట్రం గణనీయమైన అభివృద్ధి సాధించిందన్నారు. భవిష్యత్‌లో మరిన్ని కార్యక్రమాలు చేపట్టనున్నారని చెప్పారు. కొండపి నియోజకవర్గంలో కార్యకర్తల సంక్షేమం, గ్రామాల అభివృద్ధికి తాను ముందుంటానన్నారు. టీడీపీ ఒంగోలు పార్లమెంటు అధ్యక్షుడు డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి మాట్లాడుతూ వైసీపీ అసత్యాలు, కుట్రలను తిప్పి కొట్టి ప్రజల్లోకి వాస్తవాలను తీసుకెళ్లాలని నాయకులు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు. డీఎస్సీపై వైసీపీ పత్రిక రోజూ అబద్ధాలను వండి వారుస్తున్నదని ఆయన అన్నారు.

**భారీ ర్యాలీ...** విజయోత్సవ సభ సందర్భంగా టంగుటూరులోని ప్రధాన వీధుల్లో టీడీపీ నాయకులు, కార్యకర్తలు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా ఎన్టీఆర్, దామచర్ల ఆంజనేయులు విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. టంగుటూరు మండల టీడీపీ అధ్యక్షుడు చదలవాడ చంద్రశేఖర్ అధ్యక్షతన జరిగిన విజయోత్సవ సభలో పార్టీ నియోజకవర్గ పరిశీలకురాలు చందన స్రవంతి, టీడీపీ మండలాల అధ్యక్షులు పోకూరి రవీంద్రబాబు, మించల బ్రహ్మయ్య, శ్రీనివాసరెడ్డి, కొర్రపాటి వసంతరాయుడు, పోటు శ్రీనివాసమురళి, బెల్లం జయంత్‌బాబు, బెజవాడ వెంకటేశ్వర్లు, టీడీపీ ఎస్సీసెల్ రాష్ట్ర నాయకుడు దర్నాశి బ్రహ్మానందం, మద్దిరాల మమత, బొద్దులూరి ప్రసన్నలక్ష్మి, బీజేపీ నియోజకవర్గ నాయకుడు మిడసల బాలకోటయ్య, జనసేన నియోజకవర్గ నాయకుడు కనపర్తి మనోజ్‌కుమార్, ఎంపీ మాగుంట కార్యాలయ ప్రతినిధి బెజవాడ సుధాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# తమిళనాడులో స్టార్ వార్..

## - రజనీకాంత్ ను రంగంలోకి దింపిన బీజేపీ.. దళపతికి చెక్!

చెన్నై : ద్రవిడ రాజకీయం ఆసక్తికర మలుపులు తిరుగుతోంది. తమిళనాడు అసెంబ్లీ ఎన్నికలు ముగిసి కొత్త ప్రభుత్వం ఏర్పాటై నెల రోజులు గడుస్తున్నా రాజకీయ వేడి మాత్రం చల్లారడం లేదు. ప్రధానంగా పార్టీ పెట్టిన 27 నెలల్లోనే అధికారంలోకి వచ్చిన దళపతి విజయ్ లక్ష్యంగా ప్రత్యర్థి పార్టీలు అనేక వ్యూహాలు రచిస్తున్నాయి. చేతిలో అధికారం కోల్పోయిన డీఎంకే ఒకవైపు కేంద్రంలో 12 ఏళ్లుగా అధికారంలో ఉన్నా తమిళనాడు మాత్రం అందని ద్రాక్షగా మిగిలిపోవడంతో బీజేపీ మరోవైపు దళపతికి చెక్ చెప్పేలా కీలక అడుగులు వేస్తున్నాయని అంటున్నారు. ప్రధానంగా ఎలాగైనా తమిళనాడులో కాషాయ జెండా ఎగరవేయాలని ఆశిస్తున్న బీజేపీ అగ్రనాయకత్వం ద్రవిడ రాజకీయాల్లో సినీ గ్లామర్ కు ఉన్న క్రేజ్ ను వాడుకోవాలని భావిస్తోందని అంటున్నారు. ఇందుకు తాజాగా ఆ పార్టీ వేస్తున్న అడుగులను ఉదహరిస్తున్నారు. తమిళ సూపర్ స్టార్, తలైవా రజనీకాంత్ తో బీజేపీ తమిళనాడు రాష్ట్ర అధ్యక్షుడు నైనార్ నాగేంద్రన్, జాతీయ కార్యదర్శి అరవింద్ మీనన్ భేటీ కావడం రాజకీయా వర్గాల్లో హీట్ పుట్టిస్తోంది. ప్రస్తుత పరిస్థితుల్లో రజనీతో బీజేపీ నాయకులు ఎందుకు భేటీ అయ్యారంటూ పరిశీలకులు ఆరా తీస్తున్నారు. గత కొన్నాళ్లుగా బీజేపీ పెద్దలతో రజనీకాంత్ సత్సంబంధాలు కొనసాగిస్తున్నారు. అయితే ఎన్నికలకు ముందు బీజేపీతో టచ్ మీ నాట్ అన్నట్లు వ్యవహరించిన సూపర్ స్టార్.. కొత్త ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఆలోచన మార్చుకుని బీజేపీ నేతలతో ఎప్పటికప్పుడు సంప్రదింపులు చేస్తున్నారని అనుమానిస్తున్నారు. ఈ కారణంతోనే బీజేపీ రాష్ట్ర నేతలు రజనీని ప్రత్యేకంగా కలిశారని అంటున్నారు. ప్రస్తుతం తమిళనాడులో బీజేపీకి అంతమాత్రంగానే బలం ఉంది. పార్టీ మాజీ అధ్యక్షుడు అన్నామలై రాజీనామా తర్వాత ఆ బలంపైనా అనేక అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో బలమైన నాయకుడు ఉంటేనే తమిళనాడులో తాము ఆశించిన స్థానానికి వెళ్లగలమని కేంద్ర బీజేపీ పెద్దలు భావిస్తున్నారు. దీంతో రజనీకాంత్ ను మచ్చిక చేసుకుని రాజకీయాలపై ఆయన మనసు మార్చాలని బీజేపీ



పెద్దలు వ్యూహం రచించారని అంటున్నారు. గతంలో సొంత పార్టీ పెట్టాలని భావించిన రజనీ అనూహ్యంగా ఒక్క రోజులోనే తన నిర్ణయాన్ని మార్చుకున్నారు. అయితే తాజాగా దళపతి విజయ్ సాధించిన విజయం రజనీలో కొత్త ఆలోచనలు రేపుతోందని పరిశీలకులు వ్యాఖ్యానిస్తున్నారు. సరిగ్గా బీజేపీ అగ్ర నాయకత్వం కూడా ఇదే విధంగా ఆలోచిస్తోందని అంటున్నారు. అసెంబ్లీ ఎన్నిల ఫలితాలు వచ్చిన తర్వాత తమిళ సినీ ఇండస్ట్రీలో అనేక రకాల చర్చలు జరుగుతున్నాయి. ఇందులో రజనీ రాజకీయ ప్రవేశం ఇప్పుడు హాట్ టాపిక్ గా ఉందని అంటున్నారు. దళపతి మాదిరిగా రజనీ కూడా రాజకీయాల్లోకి వస్తే ముఖ్యమంత్రి అయ్యేవారంటూ తలైవా అభిమానులు అభిప్రాయపడుతున్నారు. అయితే ఇప్పుడున్న పరిస్థితుల్లో కొత్త పార్టీ పెట్టే పరిస్థితి లేదని అంటున్నారు. దీంతో తమ అభిమాన నాయకుడిని ప్రభుత్వాధినేతగా చూడాలని ఆశ పడుతున్న అభిమానులు రజనీని ఏదైనా పార్టీలో చేరాలని ఒత్తిడి చేస్తున్నట్లు చెబుతున్నారు. దీంతో బీజేపీ ఒక అడుగు ముందుకేసి రజనీతో టచ్ లోకి వెళ్లిందని అంటున్నారు. అయితే తమ భేటీకి ఎలాంటి రాజకీయ ప్రాధాన్యం లేదని చెబుతూ కేంద్ర ప్రభుత్వం 12 ఏళ్లలో సాధించిన విజయాలను వివరించేందుకు రజనీని కలిసినట్లు బీజేపీ నేతలు చెబుతున్నారు. ఇదే అనేక అనుమానాలకు తావిస్తోందని అంటున్నారు. మోదీ ప్రభుత్వ 12 ఏళ్ల అభివృద్ధిని వివరించడం వెనుక.. రాబోయే రోజుల్లో రజనీకాంత్ నుంచి నైతిక మద్దతు పొందే వ్యూహం ఉండొచ్చని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు.

# సింగూరు డ్యామ్ కు డేంజర్ బెల్స్

మెదక్ : ఉమ్మడి మెదక్ జిల్లా వ్యవసా య రంగానికి వెన్నెముకగా, హైదరాబాద్ జంట నగరాల దాహార్తిని తీర్చే ప్రధాన వనరుగా ఉన్న సింగూరు మల్టీపర్పస్ ప్రాజెక్టు (మంజీరా నది) ప్రస్తుతం అత్యంత కీలకమై న దశను ఎదుర్కొంటోంది. ప్రాజెక్టు భద్రతపై నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ (ఎన్‌డీఎస్ఏ) అభ్యంతరాలు వ్యక్తం చేయడంతో ప్రస్తుతం రిజర్వాయర్‌లో యుద్ధప్రాతిపదికన మరమ్మ తులు సాగుతున్నాయి. అయితే సింగూరు ప్రాజెక్టు మరమ్మతు పను ల్లో కాంట్రాక్టర్ నిర్లక్ష్యం, పనుల మందగమనంపై క్షేత్రస్థాయిలో తీవ్ర అసం తృప్తి వ్యక్తమవుతోంది. ఇటీవల ఎన్‌డీఎస్ఏ ఉన్నతాధికారుల తనిఖీల్లో కూడా స్పష్టమైంది. మార్చిలో నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీకి చెందిన ఉన్నత స్థాయి నిపుణుల బృందం సింగూరు ప్రాజెక్టును నేరుగా సందర్శించి, సాగుతున్న పనులను పరిశీలించింది. ఆ సమయంలో కాంట్రాక్టర్ వ్యవహరించిన తీరుపై వారు తీవ్ర అసంతృప్తిని, ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. ప్రాజెక్టు అత్యంత ప్రమాదకర స్థితిలో ఉంటే, కాంట్రాక్టర్ క్షేత్రస్థాయిలో కేవలం ఒక్క జేసీబీ, ఒక ట్రక్కును మాత్రమే ఉపయోగించి పనులు చేయడంపై అధికారులు తీవ్రస్థాయిలో మండిపడినట్లు తెలిసింది. రిజర్వాయర్ ఎర్త్ డ్యాం లోపలి భాగంలో ఎక్కడైతే రివిట్‌మెంట్ తీవ్రంగా దెబ్బతిని బుంగలు పడ్డాయో, అక్కడ మొదట పనులు ప్రారంభించాల్సింది పోయి.. డ్యాంకు ఒక చివర నుంచి సాధారణ పద్ధతిలో పనులు చేపట్టడంపై నిపుణులు తప్పుపట్టారు. అయితే కాంట్రాక్టర్‌కు ప్రభుత్వం నుంచి రావాల్సిన నిధులు రాకపోవడంతోనే పనుల్లో నిర్లక్ష్యం వహిస్తున్నారా అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. వానాకాలం సీజన్‌లో ప్రాజెక్టు పూర్తి సామర్థ్యంతో కాకుండా కేవలం 15 టీఎంసీల నీటిని మాత్రమే నిల్వ చేయాలని అధికారులు ప్రాథమికంగా నిర్ణయించారు. సింగూరు ప్రాజెక్టు పూర్తి నీటి నిల్వ సామర్థ్యం 29.91 టీఎంసీలు కాగా, రివిట్‌మెంట్‌లో ఏర్పడిన బుంగలు, లీకేజీల కారణంగా రక్షణ చర్యల్లో భాగంగా నీటిని దిగువకు విడుదల చేశారు. ప్రస్తుతం మరమ్మతు పనుల కోసం నీటి నిల్వను గతంలో 8 టీఎంసీలకు తగ్గించగా, వేసవి అవసరాల తర్వాత ప్రస్తుతం అది మరింత పరిమితమయ్యే అవకాశం ఉంది. ఈ వానాకాలంలో కర్ణాటక, మహారాష్ట్ర క్యాచ్‌మెంట్ ఏరియాల నుంచి భారీగా వరద నీరు వచ్చినా.. రక్షణ దృష్ట్యా 15 టీఎంసీలకు మించి నిల్వ చేయకుండా మిగిలిన నీటిని గేట్లు ఎత్తి దిగువకు వదలాలని నిర్ణయించారు. డ్యామ్ సేఫ్టీ రివ్యూ ప్యానెల్ (డీఎస్ఆర్పీ) హెచ్చరికల నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వం ఈ పనులను అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. ప్రాజెక్టు ఆధునీకీకరణ, గేట్లు, హోయిస్ట్ పరికరాలు, స్టాప్ లాగ్ ఎలిమెంట్స్, గ్యాంట్రీ క్రేన్ల మరమ్మతుల కోసం ప్రభుత్వం సుమారు రూ. 22 కోట్ల నిధులు మంజూరు చేయగా, పనులు చేపట్టారు. అలల తాకిడికి దెబ్బతిన్న రిజర్వాయర్ లోపలి భాగంలోని పాత రివిట్‌మెంట్లు తొలగించి, రాళ్లతో కొత్తగా పటిష్టమైన నిర్మాణాలు చేపడుతున్నారు. హైదరాబాద్‌లోని జూబ్లీహిల్స్, బంజారాహిల్స్, గచ్చిబౌలి, మాదాపూర్, మణికొండ వంటి పశ్చిమ ప్రాంతాలకు సింగూరే ప్రధాన తాగునీటి వనరు. వేసవిలో నీటి నిల్వలు తగ్గినప్పటికీ, హైదరాబాద్ జలమండలి ఎమర్జెన్సీ పంపింగ్ ద్వారా నీటి సరఫరాను క్రమబద్ధీకరించింది. ఈ సీజన్‌లో నిల్వ చేయబోయే 15 టీఎంసీల నీరు జంట నగరాల తాగునీటి అవసరాలకు (ఏడాదికి దాదాపు 4 టీఎంసీలు అవసరం), పరిశ్రమలకు పూర్తిగా సరిపోతుంది. దీంతో హైదరాబాద్ తాగునీటి సరఫరాకు ఎలాంటి ముప్పు లేదని అధికారవర్గాలు చెబుతున్నాయి. కాంట్రాక్టర్ నిర్లక్ష్యపు పనులపై వివరణ కోరేందుకు



ఇరిగేషన్ శాఖ డీఈని సంప్రదించగా ఆయన అందుబాటులోకి రాలేదు. వానాకాలం సీజన్ ముంచుకొస్తున్న వేళ.. కాంట్రాక్టర్ నిర్లక్ష్యం వల్ల పనులు మరింత ఆలస్యమైతే సాగు, తాగునీటి సరఫరాపై ప్రభావం పడనుంది. సంగారెడ్డి, మెదక్ జిల్లాల్లో అధికారికంగా దాదాపు 40 వేల ఎకరాల ఆయకట్టుకు ఈ ప్రాజెక్టు నీరందిస్తున్నప్పటికీ సుమారు 80వేల ఎకరాల వరకు సాగు చేస్తున్నారు. ప్రాజెక్టు సామర్థ్యాన్ని 15 టీఎంసీలకే పరిమితం చేస్తున్నందున, వానాకాలం సాగునీటి విడుదలపై ప్రభావం ఉండే అవకాశం ఉంది. క్యాచ్‌మెంట్ ఏరియా నుంచి వచ్చే వరద నీటిని ఎప్పటికప్పుడు అంచనా వేస్తూ పంటలకు నీరు విడుదల చేయాలని ఇరిగేషన్ శాఖ భావిస్తోంది. అయితే పూర్తి నిల్వ లేకపోవడం వల్ల రైతులు నీటిని పొదుపుగా వాడుకోవాలని అధికారులు సూచిస్తున్నారు. మరమ్మతు పనులు నత్తనడకన కొనసాగడంతో వానాకాలం సీజన్‌లో క్రాప్ హాలిడే ప్రకటించే ప్రమాదం ఉందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

అంతేగాకుండా కామారెడ్డి, నిజామాబాద్, సంగారెడ్డి జిల్లాల్లోని కొన్ని ప్రాంతాలకు మిషన్ భగీరథ నీటి సరఫరాకు ఆటంకం ఏర్పడే అవకాశం ఉంది. పనులు పూర్తి కాకపోతే ఈ వానాకాలం వరదలు వచ్చినా రక్షణ దృష్ట్యా కేవలం 15 టీఎంసీల నీటిని మాత్రమే నిల్వ ఉంచగగుతారు. మిగిలిన నీటిని వృథాగా దిగువకు వదలాల్సి వస్తుంది. ఎన్‌డీఎస్ఏ హెచ్చరికలు, ప్రభుత్వం నుండి వచ్చిన ఒత్తిడితో ఇరిగేషన్ శాఖ అధికారులు ప్రస్తుతం కాంట్రాక్టర్‌పై నిఘా పెంచారు. యంత్రాల సంఖ్యను, కూలీల సంఖ్యను పెంచి వర్షాకాలం ఉధృతి పెరగక ముందే ప్రధాన పనులను ఒక కొలిక్కి తెచ్చేందుకు ప్రయత్నాలు ముమ్మరం చేస్తున్నట్లు తెలిసింది. సింగూరు ప్రాజెక్టుపై కొన్ని చోట్ల జరుగుతున్న పనుల నాణ్యత ఎన్‌డీఎస్ఏ ప్రమాణాలమేరకు చేపట్టడంలేదని అధికారులు హెచ్చరించారు.

ఈ నిర్లక్ష్యంపై నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించారు. ప్రాజెక్టు రక్షణ విషయంలో రాజీ పడబోమని, కాంట్రాక్టర్లు ఒకే సీజన్ లోపల పనులన్నీ పూర్తిచేయాలని కఠినంగా ఆదేశించారు. పనులను వేగవంతం చేయకపోతే క్రాప్ హాలిడే (పంటల విరామం) ప్రకటించాల్సి వస్తుందని, అది రైతులకు నష్టం కలిగిస్తుందని కాంట్రాక్టర్‌ను, స్థానిక ఇరిగేషన్ అధికారులను హెచ్చరించారు. నీటి అడుగున ఎక్కడైనా పగుళ్లు లేదా లీకేజీలు ఉన్నాయా అని తెలుసుకోవడానికి సోనార్ పరీక్షలు, అండర్ వాటర్ సర్వేలు త్వరితగతిన నిర్వహించాలని మంత్రి సూచించారు.

# ఖరీఫ్ సాగుకు కష్టాలు తప్పవా?

## ఏడాది కావస్తున్నా మరమ్మతులకు నోచని షట్టర్లు

## వృథాగా పోతున్న సాగునీరు.. - మంజూరు కాని నిధులు.. ఆందోళనలో రైతులు

గరుగుబిల్లి : తోటపల్లి భారీ సాగునీటి ప్రాజెక్టు పరిధిలోని పాత రెగ్యులేటర్‌కు చెందిన ప్రధాన కాలువలు అధ్వాన స్థితిలో ఉన్నాయి. ప్రస్తుతం కుడి కాలువ గుర్రపు డెక్క, పిచ్చి మొక్కలతో నిండింది. కాలువల్లో దిగేందుకు వీలులేని పరిస్థితి. ఎడమ కాలువ ప్రాంతం కోతకు గురైంది. మరోవైపు ఏడాది కాలంగా ప్రధాన కాలువకు చెందిన షట్టర్లు కూడా మరమ్మతులకు నోచుకోవడం లేదు. దీంతో సాగునీరు వృథాగా పోతోంది. నిధులు మంజూరు కాక పోవడంతో ప్రాజెక్టు పరిధిలో పనులేవీ జరగడం లేదు. దీంతో రైతన్నలు ఆందోళన చెందు తున్నారు. ఇప్పటికే వరి విత్తనాల పంపిణీ ప్రారంభమైంది. ఖరీఫ్ రైతులు నారుమళ్లను సిద్ధం చేసుకున్నారు. అయితే అధికారులు ఇంకా సాగునీటిపై దృష్టి సారించకపోవడంతో సర్వత్రా విమర్శలు వెల్లు వెత్తుతున్నాయి.

**ఇదీ పరిస్థితి..** ఎడమ ప్రధాన కాలువ పరిధిలో సుమారు 40 వేల ఎకరాల ఆయకట్టు ఉంది. గరుగుబిల్లి నుంచి శ్రీకాకుళం జిల్లా బూర్జ మండలం పరిధిలోని పాలవలస వరకు సాగునీరు చేరుతుంది. గరుగుబిల్లి, జియ్యమ్మవలస, వీరఘట్టం, పాలకొండ పరిధిలోని రైతులకు ఈ కాలువే ప్రధాన ఆధారం. కుడి కాలువకు సంబంధించి 9 వేల ఎకరాలకు పైగా సాగునీరు సరఫరా అవుతుంది. గరుగుబిల్లి, బలిజిపేట, విజయనగరం జిల్లా వంగర మండలాలకు చెందిన రైతులకు ఈ కాలువే ప్రధాన ఆధారం. రెండు కాలువల పరిధిలో గత కొన్నాళ్లుగా అధికంగా గండ్లు పడుతున్నాయి. జల వనరులశాఖ ప్రేక్షక పాత్ర వహించడంతో రైతులే సొంతంగా గండ్లు పూడ్చుకున్న పరిస్థి తులు నెలకొన్నాయి. మొత్తంగా రెండు కాలువల పరిధిలోని రైతులు ఏటా ఖరీఫ్‌కాలంలో పడరాని పాట్లు పడుతున్నారు. గతేడాది జూలైలో కాలువల నుంచి సాగునీరు విడుదల చేశారు. అయితే షట్టర్లు మరమ్మతులకు గురవడంతో ఏడాదిగా రోజుకు 300 క్యూసెక్కులకు పైబడే నీరు వృథాగా పోతుంది.

**ఆధునికీకరణ పనులెప్పుడో..?**

పాత రెగ్యులేటర్ పరిధిలోని రెండు కాలువలను బ్రిటిష్ హయాంలో నిర్మించారు. 37.52 కిలో మీటర్లు మేర ఎడమ కాలువ, 20 కిలో మీటర్ల మేర కుడి కాలువకు ఏర్పాటు చేశారు. మొత్తంగా రెండు కాలువల పరిధిలో సుమారు 64 వేల ఎకరాలకు సాగునీరందేలా అప్పట్లో చర్యలు చేపట్టారు. అయితే రెండు కాలువలు శి?థిలావస్థకు చేరుకోవడంతో 2018లో టీడీపీ ప్రభుత్వం ఆధునికీకరణకు రూ. 193 కోట్లు మంజూరు చేసింది. ఈ నిధులతో సుమారు 23 శాతం అభివృద్ధి పనులు నిర్వహించారు. అయితే ఆ తర్వాత వైసీపీ సర్కారు అధికారంలోకి రావడంతో పనులు అర్ధాంతరంగా నిలిచాయి. 2020 సంవత్సరం నుంచి రెండు కాలువలు మరింత దయనీయంగా మారాయి. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఆధునికీకరణ కోసం రూ. 258 కోట్లతో అధికారులు ప్రతిపాదించినా.. ఇంతవరకు నిధులు మంజూరు కాలేదు. షట్టర్లు మరమ్మ తులకు మరో రూ. 46.20 లక్షలు అవసరమని సంబంధిత రెగ్యులేటర్ అధికారులు నార్త్ కోస్ట్ చీఫ్ ఇంజనీర్‌కు ప్రతిపాదనలు పంపించారు. అయితే నెల రోజులు గడిచినా.. నేటికీ ఎటువంటి సమాచారం లేదు.

**ప్రాజెక్టులో నీటి నిల్వలు ఇలా..** ప్రస్తుతం తోటపల్లి భారీ సాగునీటి ప్రాజెక్టులో 105 మీటర్లకు గాను 103.50 మీటర్ల మేర నీటి నిల్వలున్నాయి. పైప్రాంతాల నుంచి ప్రాజెక్టులోకి 475 క్యూసెక్కుల నీరు చేరుతుంది. ఇందులో 300 క్యూసెక్కులు కాలువలు, నది గుండా సరఫరా అవుతుంది. అయితే రుతు పవనాల రాక ఆలస్యమైతే వర్షాలు తక్కువగా కురిసే అవకాశం

# మున్సిపాల్టీ అభివృద్ధే ప్రధాన లక్ష్యం



కళ్యాణదుర్గం : స్థానిక మున్సిపాల్టీ అభివృద్ధే తన ప్రధాన లక్ష్యమని ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు పే ర్కొన్నారు. ఆయన పట్టణంలోని స్వగ్రామంలో కళ్యాణదుర్గం మున్సిపాల్టీ పరిధిలోని టీడీపీ క్లస్టర్, కో క్లస్టర్, యూనిట్ ఇనచార్జ్ లు, బూత ఇనఛార్జ్‌లకు సర్‌పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రానున్న స్థానిక ఎన్నికల దృష్ట్యా ఓటర్ల జాబితాపై ప్రత్యేక దృష్టి సారించాలని వారికి సూచించారు. ఇం టింటికీ వెళ్లి 18 ఏళ్లు నిండిన కుటుంబసభ్యుల పేర్లన్నీ ఓటర్ల జాబి తాలో ఉన్నాయో లేదో క్షుణ్ణంగా పరిశీలించాలన్నారు. ముఖ్యంగా దొంగ ఓట్లపై నిఘా వుంచి వాటిని తొలగించేలా చూడాలన్నారు. బీఎల్వోలతో సమన్వయం చేసుకుని ఓటర్ల జాబితాను పకడ్బందీగా తయారు చేయాలని అన్నారు. అదేవిధంగా గ్రామీణ స్థాయిలో పార్టీని బలోపేతం చేసే దిశగా

# వర్షాకాల వ్యాధుల నివారణకు ముందస్తు చర్యలు చేపట్టాలి.

### సిద్దిపేట కలెక్టర్ హైమావతి.

సిద్దిపేట ప్రజాకలం జూన్ 17.

జిల్లాలో వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ కె. హైమావతి వైద్యాధికారులను ఆదేశించారు.



బుధవారం ఐడీఓసీ సమావేశ మందిరంలో నిర్వహించిన జిల్లా వైద్య ఆరోగ్యశాఖ సమీక్ష సమావేశంలో ఆమె మాట్లాడారు. డెంగ్యూ, మలేరియా, డయేరియా వంటి వ్యాధుల నివారణపై గ్రామస్థాయిలో విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, అవసరమైన చోట మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేయాలని సూచించారు. 30 ఏళ్లు పైబడిన వారందరికీ అసంక్రమిత వ్యాధుల (ఎన్‌సీడీ) పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి చికిత్స అందించాలని ఆదేశించారు. టిబి ముక్తి అభియాన్, మాతా–శిశు సంరక్షణ, వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమాల అమలును వేగవంతం చేయాలని, ఈ నెల 28న జరిగే పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలిపారు. అన్ని ఆరోగ్య కార్యక్రమాల్లో జిల్లాను అగ్రస్థానంలో నిలిపేందుకు సిబ్బంది కృషి చేయాలని, సమయపాలన పాటించని వారిపై చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ఈ సమావేశంలో డీఎంహెచ్‌వో డాక్టర్ ధనరాజ్, వివిధ కార్యక్రమాల అధికారులు, వైద్యాధికారులు పాల్గొన్నారు.

# డబ్బు కోసం బోయినపల్లి భూమి దారదత్తం

### - ఎమ్మెల్యే శ్రీగణేష్ ఆరోపణ
### కంటోన్మెంట్ బోర్డు సమావేశంలో రసాభాస..
### ఆ భూమి రాష్ట్ర ప్రభుత్వ పరిధిలోనిదే
### - సీఈఓ అరవింద్ కుమార్




కంటోన్మెంట్: జూన్ 17: ప్రజా కలం ప్రతినిధి

బీఆర్ఎస్ హయాంలో మాజీ మంత్రి కేటీఆర్ డబ్బుల కోసం బోయినపల్లిలోని విలువైన ప్రభుత్వ భూమిని ప్రైవేట్ వ్యక్తులకు దారదత్తం చేశారని సికింద్రాబాద్ కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ ఆరోపణలు చేశారు. బుధవారం జరిగిన కంటోన్మెంట్ బోర్డు సమావేశంలో ఈ భూ వివాదంపై తీవ్ర చర్చ నడిచింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, వివాదాస్పద భూమిని ప్రైవేట్ పరం చేయడం వెనుక పెద్ద ఎత్తున క్విడ్ ప్రో కో జరిగిందని, 2023 జూన్ నెలలోనే కేటీఆర్ సుమారు 50 కోట్ల రూపాయలు తీసుకుని ఈ భూమిని ప్రైవేట్ శక్తుల చేతుల్లో పెట్టారని స్పష్టం చేశారు. గత ప్రభుత్వాలు చేసిన తప్పులను, పాపాలను ఇప్పుడు తమపై నెట్టేందుకు ప్రయత్నిస్తున్నారని ఆయన మండిపడ్డారు. ప్రభుత్వ ఆస్తిని కాపాడేందుకు చట్టప్రకారం ఎంతటి పోరాటానికైనా సిద్ధమని, న్యాయస్థానాల్లో దీనిపై గట్టిగా వాదిస్తామని ఎమ్మెల్యే శ్రీగణేష్ స్పష్టం చేశారు.

మరోవైపు బోయినపల్లి భూ వివాదంపై సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డు ముఖ్య కార్యనిర్వహణాధికారి (సీఈఓ) అరవింద్ కుమార్ ద్వివేది కీలక స్పష్టతనిచ్చారు.వివాదం లో ఉన్న సర్వే నెంబర్ 157/1 లోని ఎనిమిది ఎకరాల భూమి పూర్తిగా రాష్ట్ర ప్రభుత్వ పరిధిలోకి వస్తుందని ఆయన తేల్చి చెప్పారు.

గతంలో కొందరు ప్రైవేట్ వ్యక్తులు ఈ భూమిపై హక్కుల కోసం న్యాయస్థానాన్ని ఆశ్రయించారని, ఆ సమయంలో కోర్టు వారికి అనుకూలంగా కొన్ని కీలక ఆదేశాలు జారీ చేసిందని గుర్తుచేశారు. న్యాయస్థానం ఇచ్చిన ఆ ఆదేశాల ప్రకారమే కంటోన్మెంట్ బోర్డు నుంచి నిర్మాణ అనుమతులతో పాటు ఇతర అనుమతులను మంజూరు చేయాల్సి వచ్చిందని సీఈఓ వివరించారు. అయితే ప్రస్తుతం అనుమతులు ఇచ్చినప్పటికీ, ఈ భూ వ్యవహారంలో కోర్టు నుంచి వచ్చే తుది తీర్పు లేదా ఆదేశాల ఆధారంగానే భవిష్యత్తులో మార్పులు చేర్పులు ఉంటాయని, న్యాయస్థాన నిర్ణయానికి కట్టుబడి ఉంటామని ఆయన స్పష్టం చేశారు.




# రాజ్యసభలో ఎన్డీఏ 'సూపర్ పవర్'

### – లోక్‌సభ సంగతేంటి?



న్యూఢిల్లీ :కేంద్రంలో ప్రధాని మోదీ ప్రభుత్వం పట్టుబిగిస్తోంది. ఈ నెలలో 12 ఏళ్ల పాలన పూర్తి చేసుకున్న ప్రభుత్వం రాజ్యసభలో సూపర్ పవర్ గా నిలిచింది. ఈ 12 ఏళ్లలో రాజ్యసభలో ప్రతిపక్షాలదే హవా ఉండగా, క్రమంగా తమ పార్టీ సభ్యులను పెంచుకుంటూ వచ్చిన బీజేపీ ఇప్పుడు పెద్దల సభలో అతిపెద్ద పార్టీగా అవతరించింది. అంతేకాకుండా కీలక బిల్లుల ఆమోదానికి అవసరమైన 2/3వ వంతు మెజార్టీకి చేరువ అయింది. తాజాగా జరిగిన రాజ్యసభ ఎన్నికలతో పెద్దల సభలో బీజేపీతోపాటు ఎన్డీఏ బలం ప్రస్తుతం 163కి చేరింది. అంటే కీలక బిల్లుల సవరణ విషయంలో అవసరమైన 172 సంఖ్యకు కేవలం 9 స్థానాల దూరంలోనే ఉందని అంటున్నారు. జాతీయ స్థాయిలో చోటుచేసుకుంటున్న పరిణామాలతో ఎన్డీఏ ప్రభుత్వం రాజకీయంగా అజేయశక్తిగా మారుతోందని అంటున్నారు. ప్రధానంగా దేశంలోని మెజార్టీ రాష్ట్రాల్లో సొంత ప్రభుత్వాలు ఏర్పాటు చేసిన బీజేపీ.. అదే సమయంలో ప్రతిపక్షాలను ఛిన్నాభిన్నం చేయడంపై ఫోకస్ చేసిందని అంటున్నారు. దీనికి ఇటీవల రాజకీయాలను ఉదహరిస్తున్నారు. బెంగాల్ లో టీఎంసీ సంక్షోభం, పంజాబ్, ఢిల్లీలో ఆప్ ఎంపీల తిరుగుబాటు బీజేపీ ఆధ్వర్యంలోని ఎన్డీఏకి లాభం చేకూరుస్తోందని అంటున్నారు. ఇక రాజ్యసభలో ఎన్డీఏ తిరుగులేని మెజార్టీ సాధించడంతో కీలకమైన బిల్లుల ఆమోదంలో ప్రభుత్వం మరింత దూకుడు చూపే అవకాశం ఉందని విశ్లేషిస్తున్నారు. మరోవైపు పెద్దల సభలో చక్రం తిప్పుతున్న ఎన్డీఏకి లోక్‌సభలో మాత్రం 2/3 మెజారిటీ సాధించడం ఇంకా సవాల్ గానే ఉందని అంటున్నారు. అక్కడ రాజ్యాంగ సవరణ బిల్లుల ఆమోదం కోసం 363 స్థానాలు అవసరం కాగా, ప్రస్తుతం ఎన్డీఏ పార్టీల చేతిలో 314 స్థానాలు మాత్రమే ఉన్నాయి. అంటే ఇంకా 49 స్థానాలు తక్కువగా ఉన్నాయి. చంద్రబాబు నేతృత్వంలోని టీడీపీ, నితీష్ కుమార్ నేతృత్వంలోని జేడీయూ వంటి కీలక మిత్రపక్షాల మద్దతుతోనే ఎన్డీఏ ఇక్కడ ప్రభుత్వం నడుపుతోంది. బలమైన ప్రతిపక్షం ఉండటంతో లోక్‌సభలో ఏకపక్ష నిర్ణయాలు తీసుకోవడం ఎన్డీఏకి సాధ్యం కావడం లేదంటున్నారు. దీంతో లోక్‌సభలోనూ 2/3 వంతు మెజార్టీ సాధనకు బీజేపీ పెద్దలు ప్రణాళికలు రచిస్తున్నారని అంటున్నారు. ప్రస్తుతం టీఎంసీ తిరుగుబాటు ఎంపీలు 20 మంది ఎన్డీఏతో చేతులు కలిపేందుకు సిద్ధమవుతుండటం, తమిళనాడులో ఇండి కూటమి నుంచి డీఎంకే బయటకు రావడంతో దిగువ సభలోనూ 2/3 వంతు మెజార్టీ సాధించడం పెద్ద కష్టమేమీ కాదని కమలనాథులు భావిస్తున్నారని అంటున్నారు. ఈ పరిణామాలతో ఎన్డీఏ ఎజెండాలో ఉన్న రెండు ప్రతిష్ఠాత్మకమైన బిల్లులు ఆమోదానికి మార్గం సగమయ్యే సూచనలు కనిపిస్తున్నాయని అంటున్నారు. ప్రధానంగా 'వన్ నేషన్ – వన్ ఎలక్షన్' బిల్లుతోపాటు మహిళా రిజర్వేషన్, నియోజకవర్గాల పునర్విభజన బిల్లులను తాము అనుకున్న విధంగా ఆమోదింపజేసుకునే అవకాశాలు ఉన్నాయని అంటున్నారు. ఈ రెండు బిల్లులకు పార్లమెంటు ఆమోదముద్ర లభిస్తే దేశవ్యాప్తంగా లోక్‌సభ, అన్ని రాష్ట్రాల అసెంబ్లీలకు ఒకేసారి ఎన్నికలు నిర్వహించడంతోపాటు జనాభా ప్రాతిపదికన లోక్‌సభ స్థానాలను పెంచే అవకాశాలు ఉన్నాయని అంటున్నారు. మొత్తానికి పెద్దల సభలో ఎన్డీఏ సాధించిన మెజార్టీ భవిష్యత్తు రాజకీయాలపై తీవ్ర ప్రభావం చూపే అవకాశం ఉందని వ్యాఖ్యానిస్తున్నారు.

# ప్రతి ఎకరాకూ సాగునీరందిస్తాం

### వరికి ప్రత్యామ్నాయ పంటలు వేయాలి - మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు

టెక్కలి: 'ఆఫ్‌షోర్ ప్రాజెక్టు పనులు ఏడాదిలో పూర్తిచేస్తాం. ప్రతి ఎకరాకూ సాగు నీరందిస్తామ'ని వ్యవసాయశాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు భరోసా ఇచ్చారు. వైసీపీ హయాంలో ప్రాజెక్టులు పడకేశాయని, కనీసస్థాయిలో అభివృద్ధికి నోచుకోలేదని విమర్శించారు. రైతులకు సాగునీటి కష్టాలు తీర్చేలా కూటమి ప్రభుత్వం ప్రాజెక్టులపై ప్రత్యేక దృష్టి సారించి.. పనులు చేపడుతోందని తెలిపారు.టెక్కలి ఆదిత్య కళ్యాణమండపంలో నిర్వహించిన కూటమి ప్రభుత్వం రెండేళ్ల విజయోత్సవ సభలో ఆయన మాట్లాడారు. 'అభివృద్ధి, సంక్షేమం దిశగా కూటమి ప్రభుత్వ పాలన సాగుతోంది. వైసీపీ పాలనలో అన్ని వ్యవస్థలూ భ్రష్టు పట్టించారు. ఆఫ్‌షోర్ ప్రాజెక్టుకు ఒక్క రూపాయి కూడా నిధులు కేటాయించలేదు. టీడీపీ ప్రభుత్వ హయాంలో(2014–19 మధ్య) ఆఫ్‌షోర్ పనులకు రూ.420 కోట్లు కేటాయించాం. వచ్చే ఏడాది నాటికి పనులు పూర్తిచేస్తాం.

నేరడి బ్యారేజీ నిర్మాణం కూడా పూర్తిచేసి సాగునీరు అందజేస్తాం. ఖరీఫ్ సీజన్‌లో రైతులకు అవసరమైన ఎరువులు సమృద్ధిగా ఉన్నాయి. రాష్ట్రంలో వరిపంటకు భవిష్యత్ లేదు. రెండేళ్లకు సరిపడా బియ్యం నిల్వలు దేశంలో ఉన్నాయి. వరికి ప్రత్యామ్నాయంగా పంటలు పండించేలా రైతులు దృష్టి సారించాలి. యూరియా వినియోగాన్ని తగ్గించాల'ని మంత్రి అచ్చెన్న సూచించారు.

'నేను కానీ మా కూటమి నేతలు కానీ ఏ తప్పు చేసినా ప్రశ్నించండి. ఈ జీవితం ప్రజాస్వామ్యానికే అంకితం. కూటమి పాలనలో వైసీపీ నేతల గ్రామాలను సైతం అభివృద్ధి చేశాం. నియోజకవర్గంలో రెవెన్యూ సమస్యలు లేకుండా చర్యలు తీసుకుంటాన'ని మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు.

# తెలంగాణలో విచారణల పాలిటిక్స్




హైదరాబాద్ : తెలంగాణలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ.. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ పార్టీ నేతలకు మధ్య పలు కేసుల విచారణకు సంబంధించి రాజకీయం జోరుగా సాగుతోంది. బీఆర్ ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ హయాంలో జరిగిన.. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం సంచలనంగా మారిందని..దీనిని సీబీఐతో దర్యాప్తు చేయించాలని సీఎం రేవంత్ రెడ్డి కేంద్రానికి లేఖ రాశారు. కానీ, దీనిపై ఇప్పటి వరకు అతీ గతీ లేదని, కేసీఆర్‌ను కాపాడుతున్నారని సీఎం రేవంత్ పలుసందర్భాల్లో ఆరోపించారు. కేసీఆర్ ప్రభుత్వంలో ప్రతిపక్ష నేతలు, జర్నలిస్టులు, వ్యాపారవేత్తల ఫోన్లను అక్రమంగా ట్యాప్ చేశారనే ఆరోపణలు వచ్చాయి. స్పెషల్ ఇంటెలిజెన్స్ బ్రాంచ్ మాజీ అధికారులు కొందరు ఈ కేసులో అరెస్ట్ అయ్యారు. ఈ కేసులో ప్రధాన నిందితులుగా ఉన్న ఎస్ఐబీ మాజీ ఉన్నతాధికారులు విదేశాలకు వెళ్లిపోవడంతో, వారిపై రెడ్‌కార్నర్ నోటీసులు జారీ చేయడానికి సీబీఐ ఇంటర్‌పోల్‌కు లేఖ రాసింది. ఫోన్‌ట్యాపింగ్ కేసులో అవినీతి కోణాలు కూడా ఉన్నాయని భావించిన రాష్ట్ర ప్రభుత్వం? ఈడీ, సీబీఐ దర్యాప్తు జరిపించాలని డిమాండ్ చేస్తూ.. లేఖలు సంధించింది. కానీ, ఇప్పటి వరకు కేంద్రం నుంచి సరైన సమాధానం రాలేదన్నది సర్కారు చెబుతున్న మాట.ఈ విషయాన్ని కట్ చేస్తే.. తాజాగా బీజేపీ సీనియర్ నేత, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి రాష్ట్ర ప్రభుత్వాన్ని మరో డిమాండ్ చేశారు. సింగరేణి కేలరీస్ లో భారీ ఎత్తున కుంభకోణం జరిగిందని వార్తలు వస్తున్నాయని ఆయన తెలిపారు. దాదాపు 16 వందల కోట్ల రూపాయల విలువైన బొగ్గు దారి మళ్లిందని.. ఇదంతా ఎవరి హయాంలో జరిగింది? దీనివెనుక ఎవరు ఉన్నారు? అనే విషయాలను తేల్చాలని కిషన్ రెడ్డి ప్రశ్నించారు. ఈ వ్యవహారంపై రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే దర్యాప్తు చేయించాలని కిషన్ రెడ్డి కోరారు. అంతేకాదు.. సింగరేణి భద్రతను కట్టుదిట్టం చేయాలన్నారు.కేసీఆర్ సర్కారు కేంద్రంగా ఇటు కాంగ్రెస్, అటు బీజేపీలు పరస్పరం విమర్శలు చేసుకుంటూనే ఉన్నాయి. అంతేకాదు.. ఒకరిపై ఒకరు మీరు విచారణ చేపట్టాలంటే మీరు విచారణ చేపట్టాలని నిలదీతలు కనిపిస్తున్నాయి. ఇంతకు మించి.. ఒక్క అడుగు కూడా ముందుకు పడకపోవడం వెనుక వీటిని రాజకీయ వస్తువులుగానే వినియోగించుకునే అవకాశం ఉందన్న వాదన బలంగా వినిపిస్తుండడం గమనార్హం.కాగా.. ప్రస్తుతం కిషన్ రెడ్డి లేవనెత్తిన సింగరేణి బొగ్గు గనుల వ్యవహారం కూడా రాజకీయపరమైన అంశంగానే కనిపిస్తోందని పరిశీలకులు చెబుతున్నారు. ఎందుకంటే.. బొగ్గుగని కార్యక్రమాలు రాష్ట్ర ప్రభుత్వ పరిధిలో ఉన్నా.. గనుల నిల్వలు.. సరుకు రవాణా.. కేటాయింపు ఇలా.. అన్ని విషయాలు బొగ్గు, గనుల శాఖ మంత్రిగా కిషన్ రెడ్డి పరిధిలోనే ఉంటాయి. కాబట్టి.. ఈ రచ్చ ఇలా కొనసాగుతుందా.. లేక పరిష్కారం లభిస్తుందా? అనేది చూడాలి.

# కాక్రోచ్-జనసేన ఎఫెక్ట్: రాహుల్‌కు అంత ఈజీకాదు..!

న్యూఢిల్లీ : కాంగ్రెస్ పార్టీ అగ్రనేత, లోక్‌సభలో విపక్ష నాయకుడు రాహుల్‌గాంధీ.. వచ్చే 2029 ఎన్నికలపై చాలానే ఆశలు పెట్టుకున్నారు. కనీసం అప్పటికైనా ప్రధాని కావాలన్నది ఆయన ఆశగా ఉంది. అందుకే.. ఇండి యా కూటమిని బలోపేతం చేస్తున్నారు. వాస్తవానికి గత 12 సంవత్సరాలుగా రాహుల్ సొంత పార్టీలోనే ఎదురీదుతున్నారు. ఇండియా కూటమిలోని పార్టీలు.. ఆయన నాయకత్వాన్ని వ్యతిరేకించాయి. దీంతో వెనక్కి తగ్గక తప్పలేదు. కానీ.. ఇప్పుడు పరిస్థితి మారిందిలే అనుకున్నారు. కూటమిలోని కొన్ని పార్టీలకు తమ తమ రాష్ట్రాల్లో ఎదురు దెబ్బలు తగిలాయి. దీంతో ఇప్పుడు కూటమితో చేతులు కలిపేందుకు ముందుకు వచ్చారు. ఇది రాహుల్‌కు కలసి వచ్చిందని అంచనా వేసుకున్నారు. ఇక, తమ నాయకుడే ప్రధాని అనే భావనలో సీనియర్ నాయకులు ఉన్నారు. కానీ, ప్రస్తుతం దేశ ముఖ చిత్రాన్ని గమనిస్తే.. ఇది అంత ఈజీకాదన్న సంకేతాలు వ్యక్తమవుతున్నాయి. ముఖ్యంగా 2029 నాటికి అత్యంత బలమైన శక్తిగా మారే యువత తీరు మారిపోతోంది. గతంలో రాహుల్ యువతను దృష్టిలో పెట్టుకుని అడుగులు వేశారు. నాడు రాజకీయంగా ఆయనకు కలిసి రాలేదు. కానీ.. నేడు కూటమి పక్షాలు సహకరించేందుకు ముందుకు వచ్చాయి. కానీ, యువత తీరు మారింది. ప్రస్తుతం రెండు ప్రధాన శక్తులు.. రాహుల్‌కు సవాల్‌గా మారుతున్నాయి.

వీటిలో 1) కాక్రోచ్ జనతా పార్టీ. 2) జాతీయ స్థాయిలో విస్తరించాలని భావిస్తున్న జనసేన. ఈ రెండు కూడా.. రాహుల్‌గా ప్రధాన అడ్డంకిగా మారే అవకాశం ఉందని జాతీయ మీడియా నిపుణులు పేర్కొంటున్నారు. యువతను ఆకర్షించడంలోను.. వారి ఆవేశాన్ని.. తమదైన శైలిలో తెరమీదకు తీసుకురావడంలోను.. కాక్రోచ్ జనతా పార్టీ వ్యూహాత్మకంగా అడుగులు వేసింది. దీంతో నేడు యువత మెజారిటీ పక్షంగా.. కాక్రోచ్‌కు అనుకూలంగా మారింది. ఇక, తాజాగా దక్షిణాదిలోనే కాకుండా.. ఉత్తరాదిలోనూ విస్తరిస్తామని చెబుతున్న జనసేన కూడా యువతను ఆకట్టుకునేందుకు పక్కా ప్రణాళికతో ముందుకు సాగాలని నిర్ణయించింది. ఈ పరిణామం కూడా.. రాహుల్ యువ రాజకీయాలకు బ్రేకులు వేసే అవకాశం ఉందని అంటున్నారు.



# జిన్నారం శివాలయం అభివృద్ధికి 36 లక్షల రూపాయలు అందించిన ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

### శివాలయం మండప నిర్మాణానికి శంకుస్థాపన..
### గతంలో దేవాలయం అభివృద్ధికి 16 లక్షల రూపాయల సొంత నిధుల విరాళం.

పటాన్ చేరు జూన్17 (ప్రజా కలం) ప్రతినిధి

సంగారెడ్డి జిల్లా పటాన్చెరు నియోజకవర్గం జిన్నారం మున్సిపల్ కేంద్రంలో గల శ్రీ జీవన జ్యోతిర్లింగ శివాలయం ఆవరణలో 36 లక్షల రూపాయల సొంత నిధులతో నిర్మించనున్న శివాలయం మండపం నిర్మాణ పనులకు బుధవారం ఉదయం శంకుస్థాపన చేసిన పటాన్చెరు శాసన సభ్యులు శ్రీ గూడెం మహిపాల్ రెడ్డి గారు. దేవాలయం అభివృద్ధికి గతంలో 16 లక్షల రూపాయల సొంత నిధులు అందించడం జరిగిందని గుర్తు చేశారు. రాబోయే రోజుల్లో దేవాలయం అభివృద్ధికి సంపూర్ణ సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. హాజరైన జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ ప్రభాకర్, మున్సిపల్ చైర్మన్ జనార్ధన్, మున్సిపల్ వైస్ చైర్మన్ ప్రతాప్ రెడ్డి, తహసిల్దార్ ఆంథోనీ, సీనియర్ నాయకులు వెంకటేష్ గౌడ్, కౌన్సిలర్లు, ఆలయ కమిటీ సభ్యులు, మాజీ ప్రజా ప్రతినిధులు, గ్రామస్తులు.

# కోటపాడు సచివాలయంలో ఆకస్మిక తనిఖీ

### డి.ఎల్. డి.వో శివారెడ్డి సచివాలయ సిబ్బందికి స్ట్రాంగ్ వార్నింగ్

శిరివెళ్ల : సిరివెళ్ల మండల పరిధిలోని కోటపాడు గ్రామ సచివాలయాన్ని డి.ఎల్.డి.వో అధికారి శివారెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సచివాలయ సిబ్బందితో సమావేశమై కార్యాలయంలో జరుగుతున్న వివిధ సేవలు ప్రజల విన్నపాలపట్ల సచివాలయ సిబ్బందికి స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు కొందరు సిబ్బంది కంప్యూటర్లో అప్లికేషన్ కోసం చేతివాటం ప్రదర్శిస్తూ జీతం కాకుండా అదనంగా సంపాదిస్తున్నారని విమర్శలు అధికంగా వినిపిస్తున్న నేపథ్యంలో ఆయన తనిఖీ చేసినట్లు తెలియజేశారు అనంతరం అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాల అమలుపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. సచివాలయ రికార్డులను పరిశీలించిన ఆయన, ప్రభుత్వ సేవలను ప్రజలకు సమర్థవంతంగా అందించాలని సిబ్బందికి సూచించారు. విధుల నిర్వహణలో అవినీతికి బంధు ప్రీతికి ప్రలోభాలకు నాటు కోళ్లు ఫుల్ బాటిల్లు అంటూ సచివాలయ సిబ్బంది గోల్మాల్ విధంగా ప్రవర్తించకుండా నిర్లక్ష్యం లేకుండా ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేయాలని పేర్కొన్నారు.ఈ తనిఖీ కార్యక్రమంలో సిరివెళ్ల ఎంపీడీవో శివ మల్లేశ్వరప్ప, డిప్యూటీ ఎంపీడీవో అశ్వినీకుమార్ సచివాల సిబ్బంది పాల్గొన్నారు.

# కృష్ణ నది తీరాన యోగాంధ్ర కార్యక్రమం నిర్వహించిన ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీశా

విజయవాడ : ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీశా ఆధ్వర్యంలో కృష్ణా నదీ తీరాన నిర్వహించిన యోగాంధ్ర కార్యక్రమంలో ప్రింట్, ఎలక్ట్రానిక్, సోషల్ మీడియా ప్రతినిధులు, విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ప్రతి ఒక్కరూ యోగాను తమ జీవితంలో ఒక భాగంగా చేసుకోవాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. శరీరాన్ని ఎంత ఆరోగ్యంగా ఉంచుకుంటే, మనం చేసే పనిలో అంతటి అంకితభావం ఉంటుంది. హెల్తీ, వెల్తీ, హ్యాపీ ఆంధ్రప్రదేశ్" కోసం అందరూ సహకరించాలి.వికసిత్ భారత్, విజన్ ఆంధ్రప్రదేశ్ 2047 వంటి లక్ష్యాలను సాధించాలంటే పౌరులందరూ ఆరోగ్యంగా ఉండటం అవసరం. ఈ యోగాసనాలు సరళంగా ఉండి ప్రతి ఒక్కరూ సులభంగా ప్రాక్టీస్ చేసేలా ఉంటాయి. రోజుకు 45 నిమిషాలు సమయం కేటాయిస్తే సరిపోతుంది. జూన్ 21వ తేదీన అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా విజయవాడ వి.యం.సి స్టేడియం, అంబేద్కర్ కళా వేదికలో రాష్ట్ర స్థాయి కార్యక్రమం నిర్వహించనున్నట్లు కలెక్టర్ లక్ష్మీశా తెలిపారు. ప్రజలందరూ ఈ యోగాంధ్ర కార్యక్రమంలో పాల్గొని ఆరోగ్యవంతమైన సమాజ స్థాపనకు సహకరించాలని కలెక్టర్ పిలుపునిచ్చారు

# మైనారిటీల అభ్యున్నతికి బీజేపీ కట్టుబడి ఉంది

### మైనార్టీ మోర్చ రాష్ట్ర అధ్యక్షుడు సయ్యద్ బాషా, షేక్ బాజీ

విజయవాడ : భారతీయ జనతా పార్టీ మైనారిటీ వర్గాల సంక్షేమం, అభివృద్ధికి ఎల్లప్పుడూ కట్టుబడి ఉందని పేర్కొన్నారు. మతంతో సంబంధం లేకుండా హిందూ, ముస్లిం, క్రైస్తవ, జైన్ తదితర అన్ని వర్గాల ప్రజలను సమానంగా చూసే పార్టీ బీజేపీ మాత్రమేనని అన్నారు. "సబ్‌కా సాథ్, సబ్‌కా వికాస్, సబ్‌కా విశ్వాస్" అనే సిద్ధాంతంతో పార్టీ ముందుకు సాగుతోందని తెలిపారు.ఎన్నికల వ్యవస్థలో పారదర్శకత, విశ్వసనీయతను పెంపొందించాల్సిన అవసరం ఉందని వారు పేర్కొన్నారు. ఎస్.ఐ.ఆర్. ద్వారా దేశంలో ముస్లింల ఓట్లు తొలగిస్తున్నారని ప్రతిపక్షాలు చేస్తున్న ప్రచారంలో నిజం లేదని భాషా పేర్కొన్నారు. దేశంలో కొన్ని ప్రాంతాల్లో ఒకే వ్యక్తి ఒకటి కంటే ఎక్కువ చోట్ల ఓటు వేయగలిగే పరిస్థితులు ఉన్నాయని, ఈ సమస్యను నివారించేందుకు "ఒక వ్యక్తికి ఒక ఓటు" అనే విధానాన్ని కచ్చితంగా అమలు చేయాలని సూచించారు.

# ఆర్టీసీ పేరును గుర్తు చేస్తున్న బస్సులు

హైదరాబాద్ : హైదరాబాద్‌లోని ప్రధాన మార్గాల్లో బస్సులు తరచూ బ్రేక్‌డౌన్ అవుతుండటంతో ట్రాఫిక్ స్తంభించిపోయి వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యంగా నానల్‌నగర్, ఖైరతాబాద్ జంక్షన్, మాసబ్‌ట్యాంక్ కట్టమైసమ్మ దేవాలయం వంటి ప్రాంతాల్లో బస్సులు మధ్యలోనే ఆగిపోవడంతో కిలోమీటర్ల మేర వాహనాలు నిలిచిపోయి వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. 'మహాలక్ష్మి' ఉచిత ప్రయాణ పథకం ప్రారంభమైన తర్వాత ప్రయాణికుల సంఖ్య పెరగడంతో బస్సులపై అదనపు ఒత్తిడి పడుతోంది. కొత్త బస్సులు రాకపోవడం, నిర్వహణ లోపించడం వల్ల ప్రయాణం నరకప్రాయంగా మారుతోంది.విడిభాగాల కొరత, ఆయిల్ సకాలంలో మార్చకపోవడం వంటి కారణాల వల్ల బస్సులు మధ్యలోనే ఆగిపోతున్నాయి. వైరింగ్, పార్ట్స్ సమస్యల వల్ల కొన్ని బస్సుల నుంచి పొగలు వస్తున్నాయి. డిపోలలో ఫిట్‌నెస్ పరీక్షలు నామమాత్రంగానే జరుగుతున్నాయనే విమర్శలు ఉన్నాయి.మహానగరానికి 7 వేల బస్సులు అవసరం ఉండగా, ఆర్టీసీ ప్రస్తుతం 3200 బస్సులతోనే నెట్టుకొస్తోంది. వీటిలో 500 ఎలక్ట్రిక్ బస్సులు కాగా, మిగిలినవి డీజిల్ బస్సులు. హైదరాబాద్ రీజియన్‌లో 15 సంవత్సరాలు దాటిన బస్సులు సుమారు 250, పదేళ్లు దాటినవి 350 ఉన్నాయి. సికింద్రాబాద్ రీజియన్‌లో 15 సంవత్సరాలు దాటినవి 300, 10 సంవత్సరాలు దాటినవి 300 ఉన్నాయి. ఈ పాత బస్సులు కాలుష్యాన్ని వెదజల్లడమే కాకుండా, రోజుకు 6 నుండి 8 ట్రిప్పులు తిరుగుతున్నాయి.

# సంగారెడ్డి డీఎస్పీ కార్యాలయాన్ని తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ

**-డీఎస్పీ కార్యాలయ రికార్డుల పరిశీలన, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ, పోక్సో,**

**- అత్యాచార, డౌరీ డెత్ కేసుల్లో నాణ్యమైన దర్యాప్తు చేపట్టాలని సూచన.**

**-ప్రతి నెల కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమాలు నిర్వహించి నేరాల నియంత్రణకు చర్యలు తీసుకోవాలని ఆదేశం.**

**: జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్,**



సంగారెడ్డి ప్రతినిధి జూన్ 17( ప్రజా కలం ) : వార్షిక తనిఖీలలో భాగంగా సంగారెడ్డి సబ్-డివిజనల్ పోలీసు అధికారి కార్యాలయాన్ని జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్, తనిఖీ చేశారు. ఈ సందర్భంగా డీఎస్పీ కార్యాలయ రికార్డులను, దర్యాప్తులో ఉన్న కేసులను పరిశీలిస్తూ వివిధ విభాగాల పనితీరును సమీక్షించారు.

ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు, పోక్సో కేసులు, అత్యాచార కేసులు, డౌరీ డెత్ కేసుల్లో నాణ్యమైన దర్యాప్తు చేపట్టి బాధితులకు త్వరితగతిన న్యాయం అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రతి కేసులో చట్టపరమైన నిబంధనలను పాటిస్తూ సమగ్ర దర్యాప్తు నిర్వహించాలని అన్నారు.

అదేవిధంగా ప్రతి నెల తప్పనిసరిగా కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమాలను నిర్వహిస్తూ, అనుమానిత వ్యక్తులు, అనుమానాస్పద వాహనాలను గుర్తించి అవసరమైతే అదుపులోకి తీసుకోవాలని సూచించారు. ప్రజలతో నిరంతరం మమేకమై వారి సమస్యలను తెలుసుకొని, వాటి పరిష్కారం దిశగా కృషి చేయాలని అన్నారు.

సమాజంలో జరుగుతున్న నేరాలపై వివిధ గ్రామాలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజలను చైతన్యపరచాలని సూచించారు. నేరాల నివారణలో, జరిగిన నేరాలను ఛేదించడంలో కీలకంగా ఉపయోగపడే సీసీ కెమెరాల ప్రాధాన్యతను ప్రజలకు వివరించి, ఆయా గ్రామాలలో సీసీ కెమెరాల ఏర్పాటు కోసం చర్యలు తీసుకోవాలని అన్నారు.

పోలీస్ స్టేషన్లు, సర్కిల్ కార్యాలయాలను క్రమం తప్పకుండా సందర్శిస్తూ తనిఖీలు నిర్వహించాలని, పెండింగ్ కేసుల పరిష్కారానికి ఎస్‌హెచ్ఓలకు తగిన సూచనలు చేయాలని ఆదేశించారు. తనిఖీలకు సంబంధించిన విజిటింగ్ కాపీలను జిల్లా పోలీసు కార్యాలయానికి సకాలంలో పంపించాలని సూచించారు. ప్రతి రికార్డు సీసీటీఎన్ఎస్‌లో నమోదు అయ్యేలా పర్యవేక్షణ చేయాలని తెలిపారు.

ఈ సందర్భంగా డీఎస్పీ కార్యాలయ సిబ్బందితో మాట్లాడుతూ విధి నిర్వహణలో అంకితభావంతో పనిచేయాలని అన్నారు. విధుల పరంగా లేదా వ్యక్తిగతంగా ఎలాంటి సమస్యలు ఉన్నా సంబంధిత అధికారుల ద్వారా తన దృష్టికి తీసుకురావాలని సూచించారు.

డీఎస్పీ కార్యాలయ సిబ్బంది పనితీరు, రికార్డుల నిర్వహణ సంతృప్తికరంగా ఉన్నాయని పేర్కొంటూ అధికారులు, సిబ్బందిని జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.

ఈ తనిఖీలలో సంగారెడ్డి డీఎస్పీ సత్యయ్య గౌడ్ మరియు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రాధాన్యతా రంగాల రుణాల లక్ష్య సాధనకు బ్యాంకులు కృషి చేయాలి

**- అదనపు కలెక్టర్ పాండు.**



సంగారెడ్డి ప్రతినిధి, జూన్ 17( ప్రజా కలం): జిల్లాలో ప్రాధాన్యతా రంగాలకు రుణాల మంజూరును పెంచేందుకు బ్యాంకులు ప్రత్యేక దృష్టి సారించి లక్ష్య సాధనకు కృషి చేయాలని అదనపు కలెక్టర్ పాండు సూచించారు. బుధవారం కలెక్టరేట్‌లో మార్చి-2026 త్రైమాసికానికి సంబంధించిన జిల్లా సంప్రదింపుల కమిటీ , జిల్లా స్థాయి సమీక్ష కమిటీ సమావేశం నిర్వహించారు. సమావేశానికి అదనపు కలెక్టర్ పాండు అధ్యక్షత వహించగా, జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ టి. సుధీర్ కుమార్ సమావేశాన్ని సమన్వయం చేశారు. ఈ సమావేశానికి ఆర్బీఐ అసిస్టెంట్ జనరల్ మేనేజర్ శ్రీనివాస్ వెన్న, నాబార్డ్ ఏజీఎం/డీడీఎం కృష్ణతేజ, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రీజనల్ హెడ్ శ్రీనివాస్, వివిధ శాఖల జిల్లా అధికారులు, అన్ని బ్యాంకుల కంట్రోలర్లు, ప్రతినిధులు హాజరయ్యారు.

సమావేశంలో జిల్లా బ్యాంకింగ్ కార్యకలాపాలపై జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ సుధీర్ కుమార్ సమగ్ర నివేదికను సమర్పించారు. జిల్లాలో పంట రుణాల లక్ష్యం రూ.3,499.21 కోట్లకు గాను 90.66 శాతం, మొత్తం వ్యవసాయ రుణాల లక్ష్యం రూ.6,816.57 కోట్లకు గాను 87.16 శాతం, మొత్తం అడ్వాన్సుల లక్ష్యం రూ.23,438.93 కోట్లకు గాను 92.81 శాతం సాధించినట్లు వివరించారు. అదేవిధంగా విద్యా రుణాలు, గృహ రుణాలు, సూక్ష్మ, చిన్న మరియు మధ్య తరహా పరిశ్రమల రుణాలు, స్వయం సహాయక సంఘాల రుణాలు, తదితర రంగాల వారీగా నిర్దేశించిన లక్ష్యాలు, సాధించిన ప్రగతిపై సమావేశంలో సమీక్షించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ పాండు మాట్లాడుతూ, ప్రాధాన్యతా రంగాల అభివృద్ధికి బ్యాంకులు మరింత చురుకుగా వ్యవహరించి అర్హులైన లబ్ధిదారులకు సకాలంలో రుణాలు అందించడంతో పాటు నిర్దేశించిన లక్ష్యాలను పూర్తి చేయాలని సూచించారు. ఆర్బీఐ ఏజీఎం శ్రీనివాస్ మాట్లాడుతూ, బ్యాంకులకు కేటాయించిన గ్రామాల్లో ప్రధానమంత్రి జనసురక్ష పథకాలైన ప్రధాన్ మంత్రి జనధన్ యోజన , ప్రధాన్ మంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన , ప్రధాన్ మంత్రి సురక్ష బీమా యోజన , అటల్ పెన్షన్ యోజన పథకాలపై విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించి మరింత మంది లబ్ధిదారులను చేర్చాలని సూచించారు. అలాగే రీ-కేవైసీ ప్రక్రియను పూర్తి చేయడం, ఖాతాలను నిరంతరం సక్రియంగా నిర్వహించుకోవడం గురించి ఖాతాదారులకు అవగాహన కల్పించాలని పేర్కొన్నారు. నాబార్డ్ ఏజీఎం కృష్ణతేజ మాట్లాడుతూ, వ్యవసాయ మౌలిక సదుపాయాల అభివృద్ధి నిధి, కిసాన్ క్రెడిట్ కార్డు, పశుసంవర్ధక, మత్స్యరంగ రుణాల కింద అర్హులైన రైతులు, లబ్ధిదారులకు మరింతగా రుణాలు మంజూరు చేయాలని బ్యాంకర్లకు సూచించారు. ఈ సమావేశంలో పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ తుల్జా నాయక్, ఎస్సీ, ఎస్టీ, బీసీ కార్పొరేషన్లు, డీఆర్‌డీఏ, డీఐసీ తదితర విభాగాల అధికారులు, బ్యాంకుల ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఖమ్మంలో మైనర్ బాలికపై అత్యాచారం చేసిన వాడిని ఉరి తీయాలి

**- మహిళలకు ఎక్కడ అన్యాయం జరిగినా అక్కడ అండగా మన మహిళా సమైక్య**

**- బాలాపూర్ మండల మహిళా ప్రధాన కార్యదర్శి బి యాదమ్మ**




మహేశ్వరం, జూన్ 17,(ప్రజా కలం) ఖమ్మంలో మైనర్ బాలికపై జరిగిన సంఘటనను భారత జాతీయ మహిళా సమైక్య ఆ మానవ మృగాన్ని ఉరివేయాలని బాలాపూర్ మండల మహిళా ప్రధాన కార్యదర్శి బి యాదమ్మ డిమాండ్ చేశారు.

బాలాపూర్ మండల భారత జాతీయ మహిళా సమైక్య మహాసభను బాలాపూర్ నిర్వహించారు. సభకు భారత జాతీయ మహిళ సమైక్య ప్రధాన కార్యదర్శి యాదమ్మ అధ్యక్షతన రంగారెడ్డి జిల్లా భారతజాతీయ మహిళా సమైక్య ప్రధాన కార్యదర్శి ముఖ్యఅతిథిగా విచ్చేసి సభను ఉద్దేశించి మాట్లాడుతూ మహిళలకు గౌరవాన్ని తీసుకొచ్చింది మన భారత జాతీయ మహిళా సమాఖ్య అని 60 70 సంవత్సరాల నుంచి మనం మహిళలకు ఎక్కడ అన్యాయం జరిగినా అక్కడ మన మహిళా సమైక్య వారికి అండగా ఉంటుందని ఇప్పటికీ మహిళలు తన సొంత కాళ్లపై ఎదగలేక నానా ఇబ్బందులు పడుతున్నారని అలాంటి వారికి మనము ముందుండి వారి సమస్యలు పరిష్కరించాలని అన్నారు. బాలాపూర్ మండల మహిళా ప్రధాన కార్యదర్శి యాదమ్మ మాట్లాడుతూ బాలాపూర్ మండలంలో గల మహిళల గురించి మేము గతంలో సమస్యల పరిష్కారం కొరకు మహిళా కమిషన్ కలవడం జరిగింది.

నేను బాలాపూర్ భారత జాతీయ మహిళా సమైక్య బాలపూర్ మండల కార్యదర్శిగా గత సంవత్సర నరా నుంచి పార్టీ ఏ కార్యక్రమానికి పిలిపించిన ఆ కార్యక్రమంలో పాల్గొని అవకాశం ఉంటే మహిళల గురించి మాట్లాడి మహిళలకు ఎలాంటి సమస్యలు ఉన్న మనందరం కలిసి కట్టుగా సమస్యలు పరిష్కరించాలని మొన్న ఖమ్మంలో మైనర్ బాలికపై జరిగిన హమానుష సంఘటన యావద్దేశాన్ని దిగ్భ్రాంతికి గురిచేసిందని అసలు దేశం ఎటు పోతుంది మనం ఒక్కసారి ఆలోచించాలని స్వతంత్రం వచ్చి 70 సంవత్సరాలు అవుతున్న ఆడపిల్లలకు కనీస రక్షణ కల్పించని ఈ ప్రభుత్వాల ను చూస్తుంటే సిగ్గేస్తుందని అలాంటి మానవ మృగాన్ని ఉరితీయాలని డిమాండ్ చేస్తూ. రాబోయే రోజుల్లో మహిళలు చురుకుగా పాల్గొనాలని అమ్మ అయినా అడిగితేనే అన్నం పెట్టదు.

మహిళకు సమస్య వచ్చిందంటే ఆ సమస్య మనకే వచ్చిందని మనం ఆ సమస్యను మన సమస్యగా తీసుకొని ముందుకెళితే ప్రతి మహిళ సమస్య తీరుతుందని యాదమ్మ అన్నారు.

జరిగిన సభలో తిరిగి బాలాపూర్ మండల ప్రధాన కార్యదర్శిగా బి. యాదమ్మ, అధ్యక్షులుగా హారతి గౌరవ అధ్యక్షులుగా లక్ష్మమ్మ మిగతా ఏడుగురు కార్యవర్గ సభ్యులను ఎన్నుకోబడినది.

# తోటి మిత్రుని కుటుంబానికి చేయూతనిచ్చిన 2004-05 బ్యాచ్ స్నేహితులు



గజ్వేల్:17 జూన్ 2026 ( ప్రజా కలం ప్రతినిధి)

గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని ప్రజ్ఞాపూర్‌కు చెందిన గుండ్ల రమేష్ (37), తండ్రి సత్తయ్య, నిరుపేద కుటుంబానికి చెందిన వ్యవసాయ కూలీ. కుటుంబ పోషణ కోసం కష్టపడి పనిచేస్తూ జీవనం సాగిస్తున్న రమేష్ గత వారం అనుకోకుండా గుండెపోటుతో మృతి చెందాడు. మృతుడు రమేష్‌కు 15 సంవత్సరాల కుమార్తె, 11 సంవత్సరాల కుమారుడు ఉన్నారు.

వీరిద్దరూ ప్రజ్ఞాపూర్ ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్నారు. కుటుంబాన్ని పోషించే వ్యక్తి మృతి చెందడంతో కుటుంబం తీవ్ర ఆర్థిక ఇబ్బందుల్లో పడింది. ఈ విషయాన్ని గమనించిన పదో తరగతి 2004-05 బ్యాచ్‌కు చెందిన 56 మంది మిత్రులు మానవత్వాన్ని చాటుతూ రమేష్ కుటుంబానికి అండగా నిలిచారు.

వారు కలిసి మూడు నెలలకు సరిపడా నిత్యావసర సరుకులతో పాటు రూ.34 వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఆపదలో ఉన్న మిత్రుడి కుటుంబాన్ని ఆదుకోవడం అభినందనీయమని స్థానికులు, గ్రామస్తులు ప్రశంసించారు. మిత్రుల ఈ సేవాభావం సమాజానికి ఆదర్శంగా నిలుస్తుందని వారు పేర్కొన్నారు.

# రాష్ట్రస్థాయి డ్యాన్స్ పోటీల్లో సిరిసిల్ల చిన్నారి సత్తా

**- కూచిపూడి, ఫోక్ విభాగాల్లో ద్వితీయమే కాదు.. ద్వంద్వ విజేతగా మహన్య.**

**-చిన్నారిని అభినందించిన ఎస్పీ.**

రాజన్న సిరిసిల్ల, జూన్ 17 ( ప్రజా కలం ప్రతినిధి): సికింద్రాబాద్‌లోని హరిహర కళాభవన్‌లో ఈ నెల 13న నిర్వహించిన రాష్ట్రస్థాయి "నువ్వా-నేనా" డ్యాన్స్




పోటీల్లో రాజన్న సిరిసిల్ల జిల్లా నృత్యకారిణి వంగల మహన్య తన ప్రతిభతో మెరిసింది. జూనియర్ కేటగిరీలో కూచిపూడి, ఫోక్ డాన్స్ విభాగాల్లో పాల్గొన్న మహన్య రెండు విభాగాల్లోనూ ప్రథమ స్థానాలు సాధించి విశేష ప్రతిభ కనబరిచింది. తెలంగాణతో పాటు ఇతర రాష్ట్రాలకు చెందిన సుమారు 800 మంది నృత్యకారులు పాల్గొన్న ఈ పోటీల్లో మహన్య ఆకట్టుకునే ప్రదర్శనతో న్యాయనిర్ణేతల ప్రశంసలు అందుకుంది. సినీ కొరియోగ్రాఫర్ శ్రీధర్ రెడ్డి, తెలంగాణ స్పోర్ట్స్ అండ్ డ్యాన్స్ అసోసియేషన్ అధ్యక్షురాలు స్వరూప న్యాయనిర్ణేతలుగా వ్యవహరించారు. మహన్య నృత్య ప్రదర్శన ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేసిందని, ఆమె భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలు అధిరోహిస్తుందని నాట్య గురువు, లిటిల్ డాన్స్ కల్చరల్ అకాడమీ నిర్వాహకుడు ధర్మేందర్ తెలిపారు. రాష్ట్రస్థాయిలో రాజన్న సిరిసిల్ల జిల్లా కీర్తిని చాటిన మహన్యను జిల్లా ఎస్పీ గీతే మహేష్ బాబాసాహెబ్ అభినందించి, మరిన్ని విజయాలు సాధించాలని ఆశీర్వదించారు. జిల్లా వాసులు, కళాభిమానులు కూడా మహన్య విజయంపై హర్షం వ్యక్తం చేశారు.

# సంఘీగూడలో కిరాణా షాప్ లపై తనిఖీలు నిర్వహించిన పోలీసులు

**నిషేదిత టోబాకో, గుట్కా ప్యాకెట్స్ ని స్వాదినం చేసుకున్న పోలీసులు**

శంషాబాద్, జూన్ 17, (ప్రజా కలం)



శంషాబాద్ పోలీసులు అండ్ ఈగాలే టీం నారకోటిక్ డ్రగ్ టీం సంయుక్తంగా కలిసి సంఘీగూడ ఎక్స్ రోడ్ పరిదిలో గల కిరాణా షాప్ లలో గంజా, నిషేదిత టాభాకో, డ్రగ్ కు సంబందించి తనిఖీలు నిర్వహించారు. సంఘీగూడ ఎక్స్ రోడ్ పరిదిలో గల షైక్ రెహానా పాషా, షైక్ సోహైల్ కిరాణా షాప్ లలో గల నిషేదిత టోబాకో, గుట్కా ప్యాకెట్స్ ని స్వాదినం చేసుకున్నారు. నిషేదిత టాబాకో గుట్కా ప్యాకెట్స్ ని అమ్ముతున్నా అట్టి వ్యక్తుల పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

# చెరువులో మునిగిపోతున్న వృద్ధురాలిని కాపాడిన యువకుడు

**- పోలీసుల అభినందనలు**

గజ్వేల్:17 జూన్ 2026 ( ప్రజా కలం ప్రతినిధి)

గజ్వేల్ పట్టణంలోని బలి చెరువులో మునిగిపోతున్న వృద్ధురాలిని ఓ యువకుడు సాహసోపేతంగా కాపాడిన ఘటన బుధవారం ఉదయం చోటుచేసుకుంది. పాతూరు డబుల్ బెడ్‌రూమ్ కాలనీకి చెందిన మహమ్మద్ తాకియుద్దీన్ (తండ్రి: ఇబ్రహీం) ఉదయం 10 గంటల సమయంలో బలి చెరువులో చేపలు పట్టేందుకు వెళ్లాడు. ఈ సందర్భంగా చెరువులో ఓ వృద్ధురాలు మునిగిపోతున్నట్లు గమనించాడు. వెంటనే అప్రమత్తమైన తాకియుద్దీన్ చెరువులోకి దిగి ఆమెను సురక్షితంగా బయటకు తీసుకొచ్చి ప్రాణాలు కాపాడాడు. అనంతరం ఆమె వివరాలు తెలుసుకోగా, ఆమె పేరు డప్పు మైసమ్మ (65), భర్త డప్పు నరసయ్య, నివాసం కోట మైసమ్మ ప్రాంతం, గజ్వేల్ అని తెలిసింది. ఆమెకు భర్త, పిల్లలు లేకపోవడంతో జీవితంపై విరక్తి చెంది ఆత్మహత్య చేసుకోవాలనే ఉద్దేశంతో బలి చెరువులోకి దూకినట్లు తెలిపింది. ఈ ఘటనపై సమాచారం అందుకున్న గజ్వేల్ పోలీసులు మహమ్మద్ తాకియుద్దీన్ మరియు డప్పు మైసమ్మలను పోలీస్ స్టేషన్‌కు పిలిపించారు. వృద్ధురాలి ప్రాణాలను రక్షించిన మహమ్మద్ తాకియుద్దీన్‌ను పోలీసులు అభినందించి సన్మానించారు.



# ట్రావెల్ ఇన్సూరెన్స్‌లో 'ట్రిప్ అంతరాయం' అంటే ఏమిటి? ఎప్పుడు వర్తిస్తుంది?

ప్రజా కలం ప్రత్యేకం..

సెలవు ప్రయాణం కోసం ముందుగానే ప్రణాళికలు వేసుకున్నా, అనుకోని సంఘటనల వల్ల మీ ప్రయాణాన్ని రద్దు చేయాల్సి రావచ్చు. లేదా మధ్యలోనే ముగించాల్సి రావచ్చు. ఇలాంటి పరిస్థితుల్లో మీరు చేసిన ప్రీపెయిడ్, నాన్ రీఫండబుల్ ఖర్చులను తిరిగి పొందడానికి ట్రిప్ అంతరాయం మరియు రద్దు (Trip Interruption & Cancellation) కవరేజ్ సహాయపడుతుంది.




## ట్రిప్ అంతరాయం అంటే ఏమిటి?

ప్రయాణం మొదలుపెట్టే ముందు రద్దు చేయాల్సి వచ్చినా లేదా ప్రయాణం ప్రారంభమైన తర్వాత అనుకోని కారణాల వల్ల మధ్యలోనే ముగించాల్సి వచ్చినా, ముందస్తుగా చేసిన నాన్ రీఫండబుల్ ఖర్చులను ఈ కవరేజ్ తిరిగి చెల్లిస్తుంది.

## ఎప్పుడు వర్తిస్తుంది?

- అత్యవసర వైద్య పరిస్థితులు
- సమీప కుటుంబ సభ్యుల అనారోగ్యం లేదా మరణం
- ప్రకృతి వైపరీత్యాలు (వరదలు, తుపానులు మొదలైనవి)
- రాజకీయ అశాంతి లేదా భద్రతా సమస్యలు
- పాస్‌పోర్ట్, వీసా వంటి ముఖ్యమైన డాక్యుమెంట్లు కోల్పోవడం లేదా దొంగతనం

## ట్రిప్ అంతరాయం మరియు రద్దు ఇన్సూరెన్స్‌లో కీలక మినహాయింపులు

- పాలసీ కొనుగోలు చేసే ముందు ఉన్న వ్యాధులు (Pre-existing illnesses)
- వైద్య సలహాకు విరుద్ధంగా చేసే ప్రయాణం
- గర్భధారణ లేదా ప్రసవం సంబంధిత కారణాలు
- నిర్లక్ష్యంతో జరిగే సంఘటనలు
- చట్టపరమైన బాధ్యతలు, కోర్టు సమన్లు
- యుద్ధం, అణు ప్రమాదం వంటి సంఘటనలు (పాలసీ ప్రత్యేకంగా వెర్కోనకపోతే)

## కవరేజ్ ఎలా పనిచేస్తుంది?

**ప్రయాణం ముందు:** అనారోగ్యం, ప్రకృతి వైపరీత్యాలు లాంటి అత్యవసర కారణాల వల్ల ప్రయాణం ప్రారంభించే ముందు రద్దు చేస్తే, విమాన టికెట్లు, హోటల్ బుకింగ్లు, టూర్లు, ఈవెంట్ టికెట్లు వంటి నాన్ రీఫండబుల్ ఖర్చులను పాలసీ తిరిగి చెల్లిస్తుంది.

**ప్రయాణం సమయంలో:** విమాన రద్దు, తీవ్రమైన వాతావరణం, పాస్‌పోర్ట్ కోల్పోవడం వంటి కారణాల వల్ల ప్రయాణం అంతరాయం కలిగితే, అదనపు ఖర్చులు (భోజనం, వసతి, ముందస్తు విమాన ప్రయాణం మొదలైనవి) మరియు నాన్ రీఫండబుల్ బుకింగ్లకు పరిహారం అందిస్తుంది.

## ఎందుకు అవసరం?

అనుకోని సంఘటనలు ఆర్థిక నష్టాన్ని కలిగిస్తాయి. ట్రిప్ అంతరాయం కవరేజ్ మీ నాన్ రీఫండబుల్ ఖర్చులను రక్షిస్తుంది. చివరి నిమిషంలో మార్పుల వల్ల వచ్చే అదనపు ఖర్చులను కూడా తగ్గిస్తుంది. కాబట్టి, ప్రయాణం ముందు సరైన ట్రావెల్ ఇన్సూరెన్స్ తీసుకోవడం మీకు ఆర్థిక భరోసా కల్పిస్తుంది.

## గమనిక

ప్రతి పాలసీ నిబంధనలు వేర్వేరు. కవరేజ్ వివరాలు, పరిమితులు, షరతులు, మినహాయింపులను తప్పనిసరిగా చదివి అర్థం చేసుకుని, మీ అవసరాలకు అనుగుణంగా ఉండే పాలసీని ఎంచుకోండి.

--- రాకేష్ కౌల్, చీఫ్ డిస్ట్రిబ్యూషన్ ఆఫీసర్ - రిటైల్ బిజినెస్, బజాజ్ జనరల్ ఇన్సూరెన్స్ లిమిటెడ్

# చిన్నారుల భవిష్యత్తు అంగన్వాడి కేంద్రాలు

## కల్వకోల్ గ్రామ సర్పంచ్ బక్కని లక్ష్మమ్మ

మహేశ్వరం, జూన్ 17,(ప్రజా కలం)

చిన్నారుల భవిష్యత్తు అంగన్వాడి కేంద్రాలు బలమైన పునాదులు అని కల్వకోల్ గ్రామంలో సర్పంచ్ బక్కని లక్ష్మమ్మ అన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ చిన్నారుల భవిష్యత్తుకు అంగన్వాడి కేంద్రాలే బలమైన పునాదులు అనే సర్పంచ్ లక్ష్మమ్మ అన్నారు. మాట అంగన్వాడీ బాటక్ కార్యక్రమంలో సర్పంచ్



బక్కని లక్ష్మమ్మ మాదిగ హాజరై విద్యార్థులకు బాల్యంలోనే విద్యకు బలమైన పునాది వేయడంలో అంగన్వాడీ కేంద్రాలు కీలక పాత్ర పోషిస్తాయని ఆమె తెలిపారు. పోషక ఆహారం ప్రీస్కూ విద్య ఆరోగ్య సేవలను సక్రమంగా అందిస్తూ చిన్నారుల సమగ్ర అభివృద్ధికి పట్టుబడి పని చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు. సూపర్వైజర్ శ్రీదేవి, అంగన్వాడి టీచర్ సంతోష, ఉపాధ్యాయులు పుష్పరాగం, కవిత విలేజ్ సెక్రటరీ వేణు సార్ వాడు సభ్యులు రాధా, మంగ,బక్కని రవి మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# రాజేంద్రనగర్ నియోజకవర్గంలో రూ. 2.16 కోట్ల అభివృద్ధి పనులను ప్రారంభించిన రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి ప్రకాష్ గౌడ్

రాజేంద్రనగర్, జూన్ 17,(ప్రజా కలం)

రాజేంద్రనగర్ నియోజకవర్గం పరిధిలోని వివిధ కాలనీల్లో మొత్తం రూ. 216.50 లక్షల (రూ. 2 కోట్ల 16 లక్షల) వ్యయంతో చేపట్టిన పలు అభివృద్ధి పనులను ఎమ్మెల్యే టి ప్రకాష్ గౌడ్ ఈరోజు లాంఛనంగా ప్రారంభించారు. డివిజన్ 120 మరియు 122 పరిధిలో నూతనంగా నిర్మించిన సీసీ రోడ్లు (సీసీ రోడ్స్), అండర్ గ్రౌండ్ డ్రైనేజీ స్టార్మ్ వాటర్ డ్రైన్ పనులను ఆయన ప్రజలకు అందుబాటులోకి తెచ్చారు. డివిజన్ 120 పరిధిలో రాజేంద్రనగర్ విలేజ్ సీసీ రోడ్డు నిర్మాణం (రూ. 22.80 లక్షలు) భగవత్ గూడ స్టార్మ్ వాటర్ డ్రైన్ (రాజౌణ) ఒ సీసీ రోడ్డు నిర్మాణం (రూ. 45.60 లక్షలు) డివిజన్ 122 పరిధిలో శివసాయి ఫేజ్-2 సీసీ రోడ్డు నిర్మాణం (రూ. 21.50 లక్షలు) ప్రతాప్ నగర్ కాలనీ సీసీ రోడ్డు నిర్మాణం (రూ. 21.50 లక్షలు) రాధా రియాలిటీ అండర్ గ్రౌండ్ డ్రైనేజీ ఏర్పాటు (రూ. 33.00 లక్షలు) శ్రీనివాసం ఎన్క్లేవ్ సీసీ రోడ్డు నిర్మాణం (రూ. 33.00 లక్షలు) సూర్యోదయ కాలనీ సీసీ రోడ్డు నిర్మాణం (రూ. 24.50 లక్షలు) కాలికా నగర్ సీసీ రోడ్డు నిర్మాణం (రూ. 14.60 లక్షలు) ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, అధికారులు, మరియు ఆయా కాలనీల ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.





యూనియన్ల పేరుతో కార్మికులతో

# అక్రమ వసూలు చేయడం సరికాదు

## మీకు చేతనైతే వారి సమస్యల మీద పోరాడండి ఏఐటీయూసీ మద్దతు ఇస్తుంది

## ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి పానుగంటి పర్వతాలు

శంషాబాద్, జూన్ 17,(ప్రజా కలం)

భవన నిర్మాణ కార్మికుల సమస్యల కోసం పనిచేస్తామని చెప్పి యూనియన్ ల పేర్లతో అక్రమ వసూలు చేయడం తగదని వారి సమస్యల మీద పోరాడితే సహకారం అందిస్తామని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి పానుగంటి పర్వతాలు తెలిపారు.

బుధవారం నాడు శంషాబాద్ మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో శంషాబాద్ మండల కార్యదర్శి నర్రగిరి ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో పర్వతాలు మాట్లాడారు భవన నిర్మాణ కార్మికుల సమస్యల మీద ఏఐటీయూసీ ఆధ్వర్యంలో భవన నిర్మాణ కార్మిక సంఘం లేబర్ అడ్డాల దగ్గర మౌలిక సదుపాయాల కోసం వారి అభివృద్ధి కోసం బిల్డింగ్ అండ్ అదర్ కన్స్ట్రక్షన్ యాక్ట్ అవగాహన సదస్సులు నిర్వహిస్తూ నిరంతరం కార్మికుల పక్షాన ఉన్న ఏఐటీయూసీ సంఘం జిల్లా వ్యాప్తంగా లేబర్ అడ్డాల దగ్గర పనిచేస్తున్నది అని ఆయన తెలిపారు.

మేము కార్మికుల పక్షాన నిలబడి పనిచేస్తున్నాము కానీ ఏనాడు కాంట్రాక్టర్ల దగ్గర లేదా కార్మికుల దగ్గర వసూలు చేయలేదని ఈ మధ్యకాలంలో వచ్చిన కొన్ని సంఘాలు కాంట్రాక్టర్ల దగ్గర మేస్త్రీల దగ్గర సంఘం పేరుతో యూనియన్ ఆఫీసుకు రావాలని సభ్యత్వం కట్టకపోతే మేస్త్రిగా గుర్తించమని బెదిరింపులకు పాల్పడడం సరైన పద్ధతి కాదని ఆయన అన్నార. భవన నిర్మాణ కార్మికుల లేబర్ అడ్డాల దగ్గర టాయిలెట్స్ మరియు రేకుల షెడ్డు లాంటి నిర్మాణ పనులు చేపట్టే వరకు ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని ఆయన తెలిపారు. విలేకర్ల సమావేశంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు ఆర్ యాదగిరి ఏఐటీయూసీ మండల కార్యదర్శి గిలకరాజు సహాయ కార్యదర్శి నరేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# వి.హచ్ కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన నిర్మలా జగ్గారెడ్డి.

సంగారెడ్డి ప్రతినిధి జూన్ 17(ప్రజా కలం):

సెక్రటేరియట్ లో రాష్ట్ర ప్రభుత్వ బీసీ సంక్షేమ శాఖ, అభివృధి శాఖ సలహాదారులు వి.హనుమంతరావు కార్యాలయంలో ఆయనను కలసి బుధవారం నాడు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపిన టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ ఎమ్మెల్యే టి.జగ్గారెడ్డి ఆయన సతీమణి నిర్మలా జగ్గారెడ్డి.. మంగళవారం వీఎచ్ పుట్టిన రోజు ఉండగా సంగారెడ్డి పార్టీ కార్యక్రమాలు కారణంగా రాలేకపోయినందున బుధవారం వీఎచ్ ను కలసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపినట్లు వారు ఈ సందర్భంగా తెలిపారు..



# శ్రీ శ్రీ శ్రీ దుర్గాభవాని సమేత పోచమ్మ తల్లి దేవాలయ విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి

మహేశ్వరం, జూన్ 17,(ప్రజా కలం)

మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్‌పేట్ సర్కిల్, ప్రశాంతి హిల్స్



58వ డివిజన్, రోడ్ నెం.2, మీర్‌పేట్ ప్రాంతంలో మాజీ కార్పొరేటర్ ధనలక్ష్మి రాజ్‌కుమార్ ఆధ్వర్యంలో నిర్మించిన శ్రీశ్రీశ్రీ దుర్గాభవాని సమేత శ్రీ పోచమ్మ తల్లి దేవాలయ విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి హాజరై ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, దేవతామూర్తుల దివ్య కటాక్షం, ఆశీస్సులు ఎల్లప్పుడూ ప్రజలందరిపై ఉండాలని ప్రార్థించారు. సమాజంలో శాంతి, సౌభ్రాతృత్వం, సుఖసంతోషాలు నెలకొనాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అర్కల భూపాల్ రెడ్డి, అనిల్ యాదవ్, సిద్దాల చిన్న బీరప్ప, మాజీ అధ్యక్షులు కామేష్ రెడ్డి, మదారి రమేష్, విజయ్, శీను నాయక్, గోపి యాదవ్, ప్రవీణ్ రెడ్డి, నర్సిరెడ్డి, మాజీ మహిళా అధ్యక్షురాలు సునీత బాలరాజ్, పోరెడ్డి ప్రభాకర్ రెడ్డి, కృపేష్, నిర్మలారెడ్డి, బిందు తదితరులు పాల్గొన్నారు.



# శ్రీ సీతారాముల స్వామి వారి ఆలయ నిర్మాణానికి భూమి పూజ

వలిగొండ జూన్ 17 ప్రజాకలం:వలిగొండ మండల పరిధిలోని పులిగిల్ల గ్రామం మధిర గోలిగూడెంలో సీతారామచంద్రస్వామి దేవాలయం నూతన గుడి నిర్మాణానికి శంకుస్థాపన కార్యక్రమం వైభవంగా నిర్వహించారు.వేదమూర్తి చంద్రశేఖర్ శాస్త్రి ఆధ్వర్యంలో గణపతి హోమం,శంకు చక్రధారణ కార్యక్రమాలు శాస్త్రోక్తంగా



నిర్వహించగా, గ్రామ ప్రముఖులు పాల్గొని శంకుస్థాపన కార్యక్రమాన్ని ఘనంగా పూర్తి చేశారు.ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ..సీతా రామచంద్రస్వామి ఆలయ నిర్మాణానికి దాతలు ముందుకు వచ్చి విరాళాలు అందించాలని,స్వామివారి కృపకు పాత్రులు కావాలని ఆకాంక్షించారు.గ్రామ ప్రజల సహకారంతో ఆలయ నిర్మాణాన్ని వేగవంతంగా పూర్తి చేయనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వేముల అనూష,మాజీ సర్పంచులు కొమ్మిడి లక్ష్మారెడ్డి జక్క వెంకట్ రెడ్డి,వార్డు మెంబర్లు పిన్నింటి ఉమారాణి,కంచి శ్రీధర్,ఆలయ కమిటీ అధ్యక్షులు మన్నెం శ్రీనివాస్ రెడ్డి ఉపాధ్యక్షుడు కొంతం రాంరెడ్డి,సెక్రటరీ బలుగురి మహేందర్ రెడ్డి,జాయింట్ సెక్రటరీ కంచి యాదయ్య, పడమటి బుచ్చిరెడ్డి, చిలుకూరు మల్లారెడ్డి,కాసర్ల నరసింహారెడ్డి,ఫైళ్ళ నర్సిరెడ్డి, కొంతం తిరుమల్ రెడ్డి,కొలను వెంకటరెడ్డి,మన్నెం జోగిరెడ్డి, పులిగిల్ల గ్రామ వార్డు మెంబర్లు గోలిగుడెం గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# కుకునూరు పాఠశాల తెలుగు ఉపాధ్యాయుడికి పీహెచ్డీ.. ఘనంగా సత్కరించిన గ్రామస్తులు, ఉపాధ్యాయ బృందం



నిజామాబాద్,(ప్రజా కలం ప్రతినిధి) జూన్ 17:

వేల్పూర్ మండలంలోని కుకునూరు ఉన్నత పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్ తెలుగు ఉపాధ్యాయుడిగా సేవలందిస్తున్న పతాని గంగాధర్ పీహెచ్డీ (డాక్టరేట్) పట్టా సాధించారు. తెలంగాణ విశ్వవిద్యాలయంలో ఆచార్య కరిమిండ్ల లావణ్య పర్యవేక్షణలో "ఉన్నత పాఠశాల తెలుగు వాచకాలు - అధ్యయనం (1996-2016)" అనే అంశంపై ఆయన సమర్పించిన సిద్ధాంత గ్రంథానికి వర్సిటీ డాక్టరేట్ ప్రకటించింది. కాగా, మంగళవారం నిర్వహించిన మౌఖిక (వైవా) పరీక్షకు ప్రముఖ విద్యావేత్త చింతకింది కాశీం ఎక్స్టర్నల్ ఎగ్జామినర్ గా వ్యవహరించి, పరిశోధనాంశంపై పలు ప్రశ్నలు అడిగి డాక్టరేట్ ఖరారు చేశారు.గంగాధర్ డాక్టరేట్ సాధించిన సందర్భంగా బుధవారం కుకునూరు ఉన్నత మరియు ప్రాథమిక పాఠశాలల ఆవరణలో ఆయనకు ఘనంగా అభినందన సభ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ లతీశ భూమారెడ్డి, వీడీసీ అధ్యక్షుడు బాజన్న ఆయనను శాలువాతో ఘనంగా సత్కరించారు.గ్రామంలోనే మొదటి పీహెచ్డీ రికార్డు:ఈ సందర్భంగా సర్పంచ్ లతీశ భూమారెడ్డి మాట్లాడుతూ.. కుకునూరు గ్రామం నుండి పీహెచ్డీ పూర్తి చేసిన మొట్టమొదటి వ్యక్తిగా గంగాధర్ నిలవడం గ్రామ ప్రజలందరికీ గర్వకారణమన్నారు. ఆయన ఉపాధ్యాయుడిగా అందిస్తున్న సేవలు అమూల్యమైనవని, ఆయన బోధన వల్లే 10వ తరగతి విద్యార్థినికి తెలుగు సబ్జెక్టులో 99 మార్కులు రావడం విశేషమన్నారు. విద్యార్థులలో తెలుగు భాషాభివృద్ధిని మరింత పెంపొందించేందుకు రెండు పాఠశాలల ప్రధానోపాధ్యాయులు గంగాధర్ సేవలను విరివిగా ఉపయోగించుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఉన్నత, ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయులు టి. హరిచరణ్, హరిప్రసాద్, ఉపాధ్యాయ బృందం సభ్యులు మల్కన్నా, రవీందర్, నాగరాజు, హరిత, చరణ్ దాస్, అశోక్, నాగేంద్ర, నరేందర్, స్రవంతి, రామకృష్ణ, లహరి మరియు విద్యార్థులు పాల్గొని గంగాధర్ కు శుభాకాంక్షలు తెలిపారు.

# తృష్ణా విశ్వాస్‌రావ్ కార్పొరేటర్ పదవిని రద్దు చేయాలి

నిజామాబాద్,(ప్రజా కలం ప్రతినిధి) జూన్ 17:

బృహన్ముంబై మున్సిపల్ కార్పొరేషన్ వార్డు నెం: 180 శివసేన ఎక్నాథ్ షిండే పార్టీ కార్పొరేటర్, బెస్ట్ కమిటీ చైర్మన్ తృష్ణా చంద్రకాంత్ విశ్వాస్‌రావ్




ఎన్నికల నామినేషన్ ఫారం, అఫిడవిట్ సమర్పిస్తున్నప్పుడు ఎన్నికల సంఘాన్ని, సాధారణ ఓటర్లను మోసం చేసినట్లు సమాచారం బయటకు వచ్చిందని, ఆమె చేసిన ఈ చర్య రాజ్యాంగ విరుద్ధమంటూ స్థానిక కార్యకర్తలు ఆరోపించారు. బుధవారం బంధిల్కీ సామాజిక సంఘటన ఆధ్వర్యంలో ముంబై మరాఠీ పత్రకర్ సంగ్లో ప్రెస్ మీట్ ఏర్పాటు చేశారు. బంధిల్కీ నేత ప్రమోద్ సావంత్ మాట్లాడుతూ ఎన్నికల ఫారంతో పాటు ఇవ్వాల్సిన అఫిడవిట్‌లో తృష్ణా సంతకం లేదు. ఇలాంటి అసంపూర్ణ అఫిడవిట్‌ను ఎన్నికల అధికారులు ఎలా స్వీకరించారాంటు ఆరోపించారు. తనకు ఆమె భర్తకు చెందిన చాలా ఆస్తిని చూపించలేదు. అఫిడవిట్ లో ఆస్తిని దాచిపెట్టడం ఎన్నికల సంఘాన్ని మోసం చేయడమే. ఈ అంశంపై కోర్టులో కేసు విచారణలో ఉందన్నారు. మరోవైపు తృష్ణా వడాలా ప్రాంతంలో ఓ మాధ్యమిక పాఠశాలను నడుపుతున్నారు. ఈ పాఠశాల భవనం అక్రమైనది. కార్పొరేషన్ ప్రజాప్రతినిధిగా తృష్ణ అక్రమ నిర్మాణాలు చేస్తే అది చట్టానికి విరుద్ధమన్నారు. ఐతే ఎన్నికల సంఘాన్ని తప్పుదోవ పట్టించిన, అలాగే అక్రమ నిర్మాణాలు చేసిన ప్రజాప్రతినిధిపై తగిన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను కోరారు. అలాగే ఆమె "బెస్ట్ కమిటీ" అధ్యక్ష పదవిని, కార్పొరేటర్ పదవిని కూడా రద్దు చేయాలాంటూ బంధిల్కీ ప్రముఖులు కమలాకర్ షిందే, రూపేష్ పురల్కర్ డిమాండ్ చేశారు.

# ఉప్పల్ బిల్డర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సర్వసభ్య సమావేశం...

మేడిపల్లి జూన్ 16(ప్రజాకలం న్యూస్)

ఉప్పల్ బిల్డర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన సర్వసభ్య సమావేశం బుధవారం మేడిపల్లిలో జరిగింది. అసోసియేషన్ అధ్యక్షుడు ఆకుల సత్యనారాయణ అధ్యక్షతన నిర్వహించిన ఈ సమావేశంలో తెలంగాణ బిల్డర్స్ ఫెడరేషన్ అధ్యక్షుడు సి. ప్రభాకర్ రావు, ముఖ్య సలహాదారు, మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి, ఉపాధ్యక్షుడు జేపీ విద్యాసాగర్ ముఖ్య అతిథులుగా హాజరై నిర్మాణ రంగానికి సంబంధించిన పలు అంశాలపై విలువైన సూచనలు చేశారు. ప్రస్తుతం నిర్మాణ రంగం ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలపై విస్తృతంగా చర్చించారు. ముఖ్యంగా సెంట్రింగ్, మేస్త్రి కార్మికుల సమ్మె ప్రభావం,టిసిఎస్ పిడిసిఎల్ శాఖ నుంచి బిల్డర్లకు ఎదురవుతున్న వివిధ ఇబ్బందులు, అలాగే ఇటీవల ప్రభుత్వం




పట్టా భూములు,రిజిస్టర్డ్ ప్లాట్లను నిషేధిత జాబితాలో చేర్చిన అంశాలపై సభ్యులు తమ అభిప్రాయాలు, సూచనలు వెల్లడించారు. ఈ సందర్భంగా బిల్డర్స్ సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేయాలని సమావేశంలో ఏకగ్రీవంగా నిర్ణయించారు. ఈ కార్యక్రమానికి స్పాన్సర్ గా వ్యవహరించిన శ్రీ టిఎంటి ప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ ఎస్. కరుణాకర్ రెడ్డి, జనరల్ సెక్రటరీ సామ సతీష్ రెడ్డి,అడ్వైజర్ రమేష్,కోశాధికారి మురళి, ఉపాధ్యక్షుడు జనార్దన్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి,రాజేష్ రెడ్డి,రమేష్ బాబు,మాజీ కార్పొరేటర్ సింగిరెడ్డి పద్మారెడ్డి, అసోసియేషన్ సభ్యులు,బిల్డర్స్ తదితరులు పాల్గొన్నారు.

# యూరియా యాప్‌పై ఆందోళన వద్దు:

## రైతులకు వ్యవసాయ శాఖ భరోసా

## ఫోన్ ద్వారా బుకింగ్‌కు టోల్-ఫ్రీ నంబర్ ఏర్పాటు

నిజామాబాద్,( ప్రజా కలం ప్రతినిధి) జూన్ 17:

యూరియా సరఫరా విషయంలో ఎటువంటి బంధు ప్రీతికి తావు ఇవ్వకుండా రైతులందరికీ యూరియా సక్రమంగా ఎటువంటి అక్రమాలకు లేకుండా మొబైల్ అప్లికేషన్ ద్వార యూరియాని అందించే ప్రయత్నం చేస్తుంది. అప్లికేషన్ విషయంలో కొన్ని ఇబ్బందులు ఏర్పడుతున్నాయి వాటిని ప్రభుత్వం పరిష్కరించే ప్రయత్నం చేస్తుంది. ఏదైనా సంస్కరణ చేయాలనుకున్నప్పుడు కొన్ని ఇబ్బందులు ఎదురవుతాయి కానీ ప్రతిదానికి పరిష్కారం ఉంటుంది అన్న విషయాన్ని రైతన్నలు గమనించాలి. యూరియా సరఫరా సొసైటీల పరిధిలో ఉండేది గత పది సంవత్సరాలుగా గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఆ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ఎమ్మెల్యేగా ఉన్న ప్రశాంత్ రెడ్డి గారు ఒక గజదొంగ ముఠాల ఏర్పడి సొసైటీలను డిఫాల్ట్ గా మార్చి నిర్వీర్యం చేశారు. దాదాపు నాలుగు కోట్ల రూపాయలకు పైగా మార్క్ ఫెడ్ కు బకాయిలు పడి డిపాజిట్లను గల్లంతు చేసి తినడానికి అలవాటు పడ్డ ఈ గజదొంగలు ఇప్పుడు ఈ ప్రజా ప్రభుత్వం చేస్తున్న సంస్కరణల విధానానికి అడ్డుపడుతున్నారు.

ఫర్టిలైజర్ బుకింగ్ యాప్ విధానం వల్ల యూరియా బస్తా ధరలో ఎటువంటి హెచ్చుతగ్గులు ఉండవు ప్రభుత్వం నిర్ణయించిన ధరకే రైతులకు అందుబాటులో ఉంటుంది ఎటువంటి దళారీ వ్యవస్థకు అవకాశం లేదు ఈ యాప్ విధానం వల్ల స్టాక్ ఎంత అందుబాటులో ఉంటుందో మనకు తెలుస్తుంది గతంలో మాదిరిగా స్టాక్ ఉంచుకొని కూడా సొంత మనుషులకు ఇచ్చుకునేందుకు లేదు అని చెప్పే ఆస్కారం లేదు సొసైటీలు స్టాక్ ఉంచుకొని లేదు అని చెప్పి పక్క జిల్లాలకు స్టాక్ ను అధిక ధరకు అమ్ముకునే అవకాశం కూడా లేదు గతంలో వ్యవసాయానికి కాకుండా వివిధ పరిశ్రమల మరియు ఇతర అవసరాలకు యూరియాను డైవర్ట్ చేసేవారు ఇప్పుడు ఆ అవకాశం లేదు సొసైటీలు డిఫాల్ట్ అయితే రైతులకు ఇబ్బంది ఏర్పడే అవకాశం ఉండేది కానీ ఇప్పుడు సొసైటీలు డిఫాల్ట్ అయితే ప్రైవేట్ డీలర్ల నుండి కూడా ప్రభుత్వం నిర్ణయించిన ధరకే యూరియాను కొనుగోలు చేసే అవకాశం ఉంది.

డబ్బున్నవాళ్లు యూరియాను కొనుగోలు చేసుకుని స్టాక్ పెట్టుకునే అవకాశం లేదు అందరికీ సరి సమానంగా సరి పోయేంత యూరియాను తీసుకోవచ్చు చదువుకొని వారికి స్మార్ట్ ఫోన్ లేని వారికి కొంత ఇబ్బంది ఏర్పడుతుంది. దానికి ప్రభుత్వం వ్యవసాయ విస్తరణ అధికారులు, మీసేవ, టోల్ ఫ్రీ నెంబర్ ద్వారా కూడా బుక్ చేసుకునే అవకాశం ఇచ్చింది అనుకున్నంత స్టాక్ వచ్చిన తర్వాత ఈ సమస్యకు పూర్తిగా పరిష్కారం లభిస్తుంది ఒక ఫోన్ నెంబర్ కు వివిధ రకాల పట్టా పాస్ బుక్ లను అటాచ్ చేసుకునే అవకాశం ప్రభుత్వం ఇచ్చింది. కావున స్మార్ట్ ఫోన్ వినియోగం లేని వారు కూడా యూరియాను బుక్ చేసుకోవచ్చు సాంకేతికతను జోడించేటప్పుడు ప్రాథమిక దశలో కొన్ని కొన్ని ఇబ్బందులు ఏర్పడతాయి, ప్రతిపక్షాల ఉచ్చులో పడకుండా సంయమనంతో ఉంటే సమస్యలను పరిష్కారం అవుతాయని బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ ముత్యాల సునీల్ కుమార్ విజ్ఞప్తి చేశారు.



## నేడు మహాత్మా అయ్యంకాళి వర్ధంతి

## అణగారిన వర్గాల ఆత్మగౌరవ పోరాట యోధుడు.. మహాత్మా అయ్యంకాళి

# సామాజిక సమానత్వానికి కేరళలో తొలి విప్లవ జ్యోతి

సమాజంలో పాతుకుపోయిన కుల వివక్షకు వ్యతిరేకంగా గళమెత్తిన మహానుభావుల్లో కేరళ సామాజిక విప్లవకారుడు మహాత్మా అయ్యంకాళి ఒకరు. దళితులపై శతాబ్దాలుగా కొనసాగిన అంటరానితనం, అణచివేత, అన్యాయాలకు వ్యతిరేకంగా ఆయన సాగించిన పోరాటం భారత సామాజిక చరిత్రలో ఒక ప్రత్యేక అధ్యాయం. విద్య, ఆత్మగౌరవం, సమాన హక్కుల కోసం ఆయన చేసిన ఉద్యమాలు కేరళ సమాజాన్ని ఆధునికత వైపు నడిపించాయి.

1863 ఆగస్టు 28న తిరువనంతపురం సమీపంలోని వెంగనూర్‌లో పులయ (దళిత) కుటుంబంలో జన్మించిన అయ్యంకాళి చిన్ననాటి నుంచే సామాజిక అసమానతలను ప్రత్యక్షంగా చూశారు. ఆ రోజుల్లో దళితులకు రహదారులపై నడిచే హక్కు లేదు. మంచి దుస్తులు ధరించడం నిషేధం. విద్యకు దూరంగా ఉంచేవారు. ఈ అన్యాయాలపై అక్షరాస్యత లేకున్నా అవగాహనతో పోరాట బాట పట్టారు.

**విల్లువండి యాత్ర.. తిరుగుబాటుకు నాంది**

1893లో అయ్యంకాళి చేపట్టిన 'విల్లువండి యాత్ర' కేరళ చరిత్రలో ఒక సంచలనం. దళితులకు ఎద్దుల బండిపై ప్రయాణించే హక్కు లేని సమయంలో, తెల్లని దుస్తులు, తలపాగా ధరించి ఎద్దుల బండిపై వీధుల్లో ప్రయాణించి సామాజిక నిబంధనలను సవాలు చేశారు. అది కేవలం ఒక ప్రయాణం కాదు.. అణగారిన వర్గాల ఆత్మగౌరవ ప్రకటన.

**విద్యా హక్కు కోసం అలుపెరుగని పోరాటం**



దళిత పిల్లలకు విద్య అందాలని అయ్యంకాళి తీవ్రంగా ఉద్యమించారు. సవర్ణ వర్గాల వ్యతిరేకత మధ్య 1904లో దళిత పిల్లల కోసం పాఠశాలను ప్రారంభించారు. అయితే కుల వివక్ష శక్తులు ఆ పాఠశాలను ధ్వంసం చేశాయి. అయినప్పటికీ ఆయన వెనుకడుగు వేయలేదు.

1907-08లో నిర్వహించిన వ్యవసాయ కార్మికుల సమ్మె భారతదేశంలోనే తొలి కార్మిక ఉద్యమాల్లో ఒకటిగా గుర్తింపు పొందింది. "మా పిల్లలకు చదువు లేకపోతే మీ పొలాల్లో పంటలు పండవు" అనే నినాదంతో దళిత రైతులు, కూలీలను ఏకం చేశారు. ఈ పోరాటం ఫలితంగా ట్రావెన్‌కోర్ ప్రభుత్వం దళిత పిల్లలకు విద్యా హక్కును అంగీకరించాల్సి వచ్చింది.

**మహిళల గౌరవం కోసం కల్లుమాల వ్యతిరేక ఉద్యమం**

అప్పటి కేరళలో దళిత మహిళలపై అమానవీయ ఆంక్షలు ఉండేవి. పైవస్త్రాలు ధరించే హక్కు లేకుండా రాళ్ల దండలు (కల్లుమాల) ధరించాల్సిన పరిస్థితి ఉండేది. అయ్యంకాళి నాయకత్వంలో జరిగిన ఉద్యమం ద్వారా మహిళలు ఆ అవమానకరమైన సంప్రదాయాలను తిరస్కరించి గౌరవప్రదమైన జీవన హక్కును సాధించారు.

**సంఘటిత పోరాటానికి పునాది**

1907లో అయ్యంకాళి 'సాధుజన పరిపాలన సంఘం'ను స్థాపించి దళితుల ఐక్యతకు బలమైన పునాది వేశారు. విద్య, ఉపాధి, భూమి హక్కులు, సామాజిక గౌరవం కోసం క్రమబద్ధమైన పోరాటాలకు మార్గం చూపారు.

ఆయన సేవలను గుర్తించిన ట్రావెన్‌కోర్ ప్రభుత్వం 1911లో ప్రజాసభకు అయ్యంకాళిని నామినేట్ చేసింది. అక్కడ కూడా అణగారిన వర్గాల సమస్యలపై ఆయన ధైర్యంగా తన స్వరం వినిపించారు.

మహాత్మా గాంధీ అయ్యంకాళిని "పులయ రాజా"గా అభివర్ణించడం ఆయన గొప్పతనానికి నిదర్శనం. "చదువు.. పోరాడు.. సంఘటితం అవ్వు" అనే భావజాలాన్ని ఆచరణలో చూపిన మహనీయుల్లో అయ్యంకాళి ఒకరు.

కేరళ సమాజాన్ని చీకటి నుంచి వెలుగువైపు నడిపించిన ఈ మహా సామాజిక యోధుడు 1941 జూన్ 18న 78 ఏళ్ల వయస్సులో కన్నుమూశారు. ఆయన జ్ఞాపకార్థం కేరళ ప్రభుత్వం ఆగస్టు 28ను జయంతి దినంగా పాటిస్తోంది. కేంద్ర ప్రభుత్వం ఆయన స్మారకార్థం తపాలా బిళ్లను విడుదల చేసింది.

వెళ్లాయంబలం కూడలిలో 1980 నవంబర్ 10న అప్పటి ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధీ చేతుల మీదుగా అయ్యంకాళి కాంస్య విగ్రహం ఆవిష్కరించబడింది.

సామాజిక న్యాయం, సమానత్వం కోసం సాగుతున్న ప్రతి ఉద్యమానికి అయ్యంకాళి జీవితం నేటికీ స్ఫూర్తిదాయకం. అణగారిన వర్గాల హక్కుల కోసం ఆయన వెలిగించిన పోరాట జ్యోతి ఎన్నటికీ ఆరిపోదు.



ఇ. చంద్రశేఖర్
సీనియర్ జర్నలిస్టు,
98488 22333

# తైబజార్ పేరిట దోపిడి..!?

- నిబంధనల్ని తుంగలో తొక్కి చిరు వ్యాపారులపై వసూళ్ల దందా
- రసీదులు లేకుండా డబ్బులు వసూలు.. ఎదిరిస్తే బెదిరింపులు.
-కమిషనర్ నోటీసులు జారీ చేసిన మారని తీరు.

ప్రజా కలం ప్రత్యేకం..



**వేములవాడ జూన్ 17 (ప్రజా కలం ప్రతినిధి):** ప్రజలకు సేవలు అందించాల్సిన వ్యవస్థ కొందరి చేతుల్లో ఆదాయ మార్గంగా మారితే పరిస్థితి ఎలా ఉంటుందో వేములవాడ తైబజార్ వ్యవహారం చెబుతోంది. మున్సిపాలిటీ ఆధ్వర్యంలో నిర్వహించే తైబజార్ (సంత పన్ను) కాంట్రాక్టు దక్కించుకున్న నిర్వాహకులు నిబంధనలను తుంగలో తొక్కుతూ చిరు వ్యాపారులు, రైతులపై ఆర్థిక భారం మోపుతున్నారనే ఆరోపణలు తీవ్రంగా వినిపిస్తున్నాయి. కాంట్రాక్టు పొందిన రెండు నెలలు కూడా గడవకముందే అక్రమ వసూళ్ల ఆరోపణలు వెల్లువెత్తడం పట్టణంలో చర్చనీయాంశంగా మారింది. స్థానికంగా తోపుడు బండ్లు నెట్టుకునే వారు, గంపల్లో కూరగాయలు అమ్ముకునే మహిళలు, చిన్నచిన్న టిఫిన్ సెంటర్లు, పండ్ల వ్యాపారులు, రైతులు...ఇలా రోజువారీ ఆదాయంపైనే ఆధారపడే వర్గాలే ఇప్పుడు తైబజార్ వసూళ్ల భారంతో ఇబ్బందులు పడుతున్నట్లు చెబుతున్నారు. మున్సిపాలిటీ నిర్ణయించిన రుసుముల కంటే రెట్టింపు మొత్తాలు వసూలు చేస్తూ, డబ్బులు చెల్లించకపోతే వ్యాపారం చేయనివ్వమని బెదిరిస్తున్నారనే ఆరోపణలు గట్టిగానేశవినిపిస్తున్నాయి.

**రసీదు లేదు.. లెక్క లేదు**

వ్యాపారుల ఆవేదనలో ప్రధాన అంశం రసీదుల వ్యవహారం. అధికారిక రసీదులు ఇవ్వకుండా నేరుగా నగదు వసూలు చేస్తున్నారని, ఎవరైనా ప్రశ్నిస్తే దురుసుగా ప్రవర్తిస్తున్నారని పలువురు వ్యాపారులు ఆరోపిస్తున్నారు. ప్రభుత్వానికి వెళ్లాల్సిన ఆదాయం ఎంత? వసూలవుతున్న మొత్తం ఎంత? అన్న ప్రశ్నలకు సమాధానం లేకుండా పరిస్థితి మారిందని వారు చెబుతున్నారు.

**కూరగాయల వ్యాపారుల పట్ల దౌర్జన్యం..!**

బుధవారం రెండో బైపాస్ కూరగాయల మార్కెట్‌లో చోటుచేసుకున్న ఘటన స్థానికంగా చర్చకు దారితీసింది. తమ తోటల్లో పండించిన మామిడి పండ్లను ట్రాలీలో తీసుకొచ్చి విక్రయిస్తున్న రైతుల వద్ద నిబంధనలకు మించి వసూళ్లు చేయడమే కాకుండా, అడిగిన మొత్తం ఇవ్వలేదన్న కారణంతో వారి పండ్లను రోడ్డుపై పడేయడమే కాకుండా మహిళా వ్యాపారస్తులు అని చూడకుండా ఇష్టం వచ్చినట్లం బూతులు తిట్టి అవమానించడమే కాకుండా కూరగాయల తోపుడుబండ్ల వ్యాపారులపై దౌర్జన్యం చేస్తున్నా రనే వాదనలు వినిపిస్తున్నాయి. రోజంతా శ్రమించి పండించిన పంటను అమ్ముకుని కుటుంబాన్ని పోషించుకోవాలని వస్తే ఇలాంటి వేధింపులు ఎదుర్కోవాల్సి వస్తోంది. ఇలా అయితే మేము ఎలా బతుకుతామని రైతులు, కూరగాయల వ్యాపారులు పండ్ల వ్యాపారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**రూ.21 లక్షలకుపైగా వేలంలో దక్కిన తైబజార్**

2026 ఏప్రిల్ 1 నుంచి 2027 మార్చి 31 వరకు కాలానికి వేములవాడ మున్సిపాలిటీ తైబజార్ హక్కులను వేలం వేసింది. ఈ వేలంలో శ్రావణి--రాజు దంపతులు రూ.21,11,632కు కాంట్రాక్టు దక్కించుకున్నట్లు అధికారిక సమాచారం. అయితే కాంట్రాక్టు మొత్తాన్ని వసూలు చేసుకునే పేరుతో నిబంధనలను పక్కనబెట్టి వ్యాపారులపై అదనపు భారం మోపుతున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.

**నిబంధనలు ఒకలా.. వసూళ్లు మరోలా**

తైబజార్ నిబంధనల ప్రకారం గంపలపై రూ.5, తోపుడు బండ్లు, ఆటో వ్యాన్‌లు, మొబైల్ టిఫిన్ సెంటర్లపై రూ.30, పండ్ల బండ్లపై రూ.20, ఇతర చిన్న వ్యాపారాలపై రూ.30 వరకు మాత్రమే వసూలు చేయాల్సి ఉంది. కానీ వాస్తవంగా ఆటో ట్రాలీ వాహనం పండ్ల వ్యాపారుల వద్ద ఒక్కొక్కరికి దాదాపు 400 రూ. లు గంపల వ్యాపారుల వద్ద రూ.20, బజ్జీ బండ్లు,పండ్ల వ్యాపారుల వద్ద రూ.50 నుంచి రూ.60 వరకు వసూలు చేస్తున్నారని వ్యాపారులు చెబుతున్నారు. కొన్ని చోట్ల రోడ్డుపై వెళ్తున్న వాహనాలను సైతం ఆపి డబ్బులు అడుగుతున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.

**కమిషనర్ నోటీసులు.. ఫలితం ఏది?**

ఇటీవల అధిక వసూళ్లపై పలువురు వ్యాపారులు ఇటీవల మున్సిపల్ అధికారులను ఆశ్రయించారు. దీనిపై స్పందించిన మున్సిపల్ కమిషనర్ లోకేష్ కాంట్రాక్టర్లకు నోటీసులు జారీ చేసి, నిబంధనల ప్రకారమే వసూళ్లు చేయాలని హెచ్చరించినట్లు సమాచారం. అధిక వసూళు ,, వేధింపులు కొనసాగితే కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేసినట్లు తెలిసింది. అయితే నోటీసుల అనంతరం కూడా పరిస్థితిలో మార్పు కనిపించడం లేదని వ్యాపారులు అంటున్నారు. దీంతో మున్సిపల్ అధికారులు కేవలం నోటీసులతో సరిపెడతారా? లేక అక్రమ వసూళ్లపై కఠిన చర్యలు తీసుకుంటారా? అన్న ప్రశ్నలు వినిపిస్తున్నాయి.

**ప్రశ్నలు మిగిల్చుతున్న తైబజార్ వ్యవహారం..**

తైబజార్ పేరుతో జరుగుతున్న వసూళ్లు నిబంధనల ప్రకారమేనా? రశీదులు ఎందుకు ఇవ్వడం లేదు? రైతులు, చిరువ్యాపారులపై దౌర్జన్యాలకు బాధ్యులు ఎవరు? మున్సిపాలిటీకి చేరాల్సిన ఆదాయం ఎంత? అనే అంశాలపై సమగ్ర విచారణ జరిపి వాస్తవాలను వెలుగులోకి తీసుకురావాల్సిన అవసరం ఉందని ప్రజలు కోరుతున్నారు. రోజువారీ కూలి, చిన్న వ్యాపారంపైనే ఆధారపడే పేదల జేబులపై భారం పడకుండా తైబజార్ వ్యవస్థను పారదర్శకంగా నిర్వహించాలన్న డిమాండ్ రోజురోజుకూ బలపడుతోంది. చిరు వ్యాపారులు, రైతుల నుంచి వస్తున్న ఫిర్యాదులపై సమగ్ర విచారణ జరుగుతుందా అనే ప్రశ్నలు ఇప్పుడు పట్టణ ప్రజల నుంచి వినిపిస్తున్నాయి, తైబజారు పేరిట జరుగుతున్న అక్రమ వసూళ్లకు అడ్డుకట్ట వేసి వ్యాపారులకు భయాందోళనలు లేకుండా తమ జీవనోపాధిని కొనసాగించేలా మున్సిపల్ యంత్రాంగం తక్షణ చర్యలు చేపట్టాలని వ్యాపారస్తులతో పాటు ప్రజలు కోరుతున్నారు.

# బాలికపై పాశవికానికి కోర్టు కొరడా

- 20 ఏళ్ల జైలు.. జీవిత ఖైదుతో కఠిన తీర్పు
-పోలీసు--ప్రాసిక్యూషన్ సమన్వయంతో న్యాయం
-అధికారులను అభినందించిన ఎస్పీ.

**రాజన్న సిరిసిల్ల, జూన్ 17 ( ప్రజా కలం ప్రతినిధి ):** మైనర్ బాలికపై లైంగిక వేధింపులకు పాల్పడి, అనంతరం హత్య చేసిన కేసులో నిందితుడికి పోక్సో కేసులో 20 సంవత్సరాల జైలు శిక్షతో పాటు హత్య కేసులో జీవిత ఖైదు విధిస్తూ సిరిసిల్ల పోక్సో కోర్టు సంచలన తీర్పు వెలువరించింది. ప్రధాన న్యాయమూర్తి రాధికా



జైస్వాల్ బుధవారం ఈ మేరకు తీర్పు ప్రకటించినట్లు జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే తెలిపారు. కోడిమ్యాల్ మండలం శ్రీరాములపల్లికి చెందిన బండపల్లి నవీన్ అనే వ్యక్తి చందుర్తి మండలం మూడపల్లి గ్రామానికి చెందిన మైనర్ బాలికను లైంగికంగా వేధించిన ఘటనపై బాధితురాలి తండ్రి ఫిర్యాదు మేరకు చందుర్తి పోలీస్ స్టేషన్‌లో పోక్సో కేసు నమోదైంది. అప్పటి వేములవాడ డీఎస్పీ వెంకట రమణ దర్యాప్తు పూర్తి చేసి నిందితుడిని అరెస్ట్ చేసి కోర్టులో చార్జిషీట్ దాఖలు చేశారు. అదే బాలిక హత్యకు గురైన ఘటనపై బాధితురాలి తండ్రి ఫిర్యాదు మేరకు వేములవాడ టౌన్ పోలీస్ స్టేషన్‌లో మరో కేసు నమోదైంది. అప్పటి ఇన్‌స్పెక్టర్ వెంకటేష్ విచారణ చేపట్టి నిందితుడిని రిమాండ్‌కు తరలించి కోర్టులో చార్జిషీట్ సమర్పించారు.

**15 మంది సాక్షులతో నేరం రుజువు**

కోర్టు విచారణ సందర్భంగా అదనపు ఎస్పీ చంద్రయ్య పర్యవేక్షణలో కోర్టు మానిటరింగ్ ఎస్ఐ రవీందర్ నాయుడు ఆధ్వర్యంలో పోలీసులు 15 మంది సాక్షులను కోర్టు ఎదుట హాజరుపరిచారు. ప్రాసిక్యూషన్ తరఫున పబ్లిక్ ప్రాసిక్యూటర్ పెంట శ్రీనివాస్ వాదనలు వినిపించారు. శాస్త్రీయ ఆధారాలు, సాక్ష్యాలను పరిశీలించిన కోర్టు నిందితుడి నేరం రుజువైందని నిర్ధారించింది. దీంతో బండపల్లి నవీన్‌కు పోక్సో కేసులో 20 సంవత్సరాల జైలు శిక్ష, రూ.7 వేల జరిమానా, హత్య కేసులో జీవిత ఖైదుతో పాటు రూ.5 వేల జరిమానా విధిస్తూ తీర్పు వెలువరించింది.

**నేరస్తులు తప్పించుకోలేరు.. ఎస్పీ**

మైనర్లపై నేరాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తప్పవని, సమాజంలో నేరాలకు అడ్డుకట్ట వేయాలంటే కఠిన శిక్షలు అవసరమని జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే పేర్కొన్నారు. ప్రతి కేసులో నాణ్యమైన దర్యాప్తు చేపట్టి బాధితులకు న్యాయం జరిగేలా జిల్లా పోలీస్ యంత్రాంగం కట్టుబడి ఉందన్నారు. ఈ కేసుల్లో సమర్థవంతంగా దర్యాప్తు నిర్వహించి నిందితుడికి శిక్ష పడేలా కృషి చేసిన అప్పటి డీఎస్పీ వెంకటరమణ, ప్రస్తుత డీఎస్పీ శ్రీనివాసులు, ఎస్ఐ రమేష్, ఇన్‌స్పెక్టర్ వెంకటేష్, ప్రస్తుత ఇన్‌స్పెక్టర్ వీరప్రసాద్, పబ్లిక్ ప్రాసిక్యూటర్ పెంట శ్రీనివాస్, కోర్టు మానిటరింగ్ ఎస్ఐ రవీందర్ నాయుడు, కోర్టు సిబ్బంది మహేందర్, లతీఫ్, నవీన్, వెన్నెలలను ఎస్పీ అభినందించారు.

# కంటోన్మెంట్‌లో భూమాఫియా ఆగడాల పై ఎంపీ ఈటల అసహనం

## ప్రభుత్వ భూములను కాపాడలేరాని ప్రశ్న

కంటోన్మెంట్: జూన్ 17:ప్రజా కలం ప్రతినిధి

సికింద్రాబాద్ కంటోన్మెంట్ పరిధిలోని కోట్ల రూపాయల విలువైన ప్రభుత్వ భూములు ప్రైవేటు వ్యక్తుల చేతుల్లోకి వెళ్తుంటే అధికారులు ఏం చేస్తున్నారని మల్కాజ్‌గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ తీవ్రంగా మండిపడ్డారు. బోర్డు పరిధిలోని వివాదాస్పద భూములకు సంబంధించిన వ్యవహారంపై స్థానిక బోర్డు నామినేటెడ్ సభ్యురాలు నర్మదా మల్లికార్జున్ నుంచి ఆయన వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కంటోన్మెంట్ బోర్డు ముఖ్య కార్యనిర్వహణాధికారి (సీఈఓ) తీరుపై ఎంపీ తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. కొందరు అవినీతి అధికారులు, పైరవీకారులతో కుమ్మక్కై నకిలీ రికార్డులు సృష్టిస్తూ ప్రభుత్వ భూములను కబ్జా చేస్తున్నారని ఆయన ఆరోపించారు. కేవలం కంటోన్మెంట్‌లోనే కాకుండా షంషీగూడ, ఎల్లమ్మబండ, బాలానగర్ తదితర పరిసర ప్రాంతాలలో కూడా వందల ఎకరాల ప్రభుత్వ భూమి ఆక్రమణకు గురవుతోందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. కంటోన్మెంట్ ప్రాంతంలో తరతరాలుగా నివసిస్తున్న పేదలను భూముల పేరుతో ఖాళీ చేయిస్తే సహించేది లేదని ఈటల రాజేందర్ హెచ్చరించారు. రాష్ట్రంలో చెలరేగిపోతున్న భూమాఫియాపై ప్రభుత్వం ఉక్కుపాదం మోపాలని ఆయన డిమాండ్ చేశారు. విలువైన ప్రభుత్వ భూములను అక్రమార్కుల చేతుల్లోకి వెళ్లకుండా కాపాడి, వాటిని పేద ప్రజల ఇళ్ల స్థలాల కోసం, అలాగే ప్రభుత్వ ఆస్పత్రులు, పాఠశాలల నిర్మాణాల వంటి ప్రజా ప్రయోజనార్థం కేటాయించాలని ఎంపీ ఈటల స్పష్టం చేశారు.



# ప్రజలకు ప్రభుత్వ వైద్య సేవలు పారదర్శకంగా అందించాలి

**ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహా...**
**సి ఎం ఎస్ కేంద్రాలకు శాశ్వత భవనాలు.**
**టెండర్లలో పారదర్శకత కోసం 5 కమిటీలు.**
**హిమోఫిలియా బాధితులకు ప్రభుత్వం అండగా ఉంటుంది.**
**అన్ని స్థాయిల ఆసుపత్రులకు ప్రామాణిక ఎక్విప్మెంట్ జాబితా.**
**మందుల సరఫరా వ్యవస్థ బలోపేతానికి అదనంగా క్యూ ర్ ఏరియా లో మరో 4 కొత్త సి ఎమ్మెస్ కేంద్రాలు.**
**సమీక్షలో వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ ఆదేశం**



సంగారెడ్డి ప్రతినిధి జూన్ 17 ( ప్రజా కలం):

రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ హైదరాబాదులోని రాజీవ్ ఆరోగ్యశ్రీ హెల్త్ కేర్ ట్రస్ట్ సమావేశ మందిరంలో బుధవారం తెలంగాణ రాష్ట్ర వైద్య సేవలు మౌలిక సదుపాయాలభివృద్ధి సంస్థ టి జి ఎం ఎస్ ఐ డి సి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సెంట్రల్ మెడిసిన్ స్టోర్స్ ల పనితీరుపై ఉన్నత స్థాయి సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమీక్ష సమావేశంలో సెంట్రల్ మెడిసిన్ స్టోర్స్ కేంద్రాలకు 15 శాశ్వత భవనాల నిర్మాణం కోసం ప్రతిపాదనలు సిద్ధం చేయాలని మంత్రి దామోదర్ రాజనర్సింహ టీజీఎంసిడీసీ అధికారులను ఆదేశించారు. సంస్థ ద్వారా కొనుగోలు చేస్తున్న మందులు, సర్జికల్స్, రీజెంట్స్, ఎక్విప్మెంట్స్ కొనుగోలు చేస్తున్న టెండర్లను పారదర్శకంగా ఉండేలా విధివిధానాలను రూపొందించాలని మంత్రి శ్రీ దామోదర్ రాజనర్సింహ అధికారులను ఆదేశించారు. టెండర్లలో పారదర్శకతను మరింత పెంచేందుకు ప్రస్తుతం ఉన్న 2 కమిటీలకు అదనంగా మరో 3 కమిటీలను కొత్తగా ఏర్పాటు చేసి, మొత్తం 5 కమిటీలను నియమించాలని మంత్రి ఆదేశించారు. సంస్థలో దీర్ఘకాలంగా పనిచేస్తున్న అధికారులను తక్షణమే బదిలీ చేయాలని మంత్రి సంస్థ ఎండి గౌరవ్ ఉప్పల్ గారిని ఆదేశించారు. డైరెక్టర్ మెడికల్ ఎడ్యుకేషన్ తెలంగాణ వైద్య విధాన పరిషత్ టీవీవిపి ఆస్పత్రులలో టీజీ ఎం ఎస్ ఐ డి సి ద్వారా కొనుగోలు చేస్తున్న మందులు, ఎక్విప్మెంట్స్, సివిల్ వర్క్స్ లను రెగ్యులర్ గా పర్యవేక్షించడానికి తక్షణమే నోడల్ ఆఫీసర్స్ ను నియమించాలని మంత్రి ఆదేశించారు. టీజీఎమ్ఎస్ ఐడిసి లో టెండర్ల ద్వారా కొనుగోలు చేస్తున్న మందులు, ఎక్విప్మెంట్, సర్జికల్, రీజెంట్స్ లను నెలవారీగా, విధిగా సమీక్షించుకోవాలని మంత్రి శ్రీ దామోదర్ రాజనర్సింహ అధికారులను ఆదేశించారు. అన్ని స్థాయిల ఆసుపత్రులకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, సామాజిక ఆరోగ్య కేంద్రాలు, ఏరియా ఆసుపత్రులు, జిల్లా ఆసుపత్రులు అవసరమైన ఎక్విప్మెంట్ కు సంబంధించి ఒక ప్రామాణిక జాబితా ను తయారు చేసి, నిర్వహించాలని మంత్రి అధికారులను ఆదేశించారు. దీని వలన అన్ని స్థాయిల ఆసుపత్రులలో ఏకరూపత ఉంటుందని మంత్రి దామోదర్ రాజనర్సింహ అన్నారు. మందుల సరఫరా వ్యవస్థను మరింత బలోపేతం చేసేందుకు, క్యూ ర్ ప్రాంతంలో ప్రస్తుతం ఉన్న 2 సి ఎం ఎస్ కేంద్రాలకు అదనంగా మరో 4 కొత్త సిఎంఎస్ కేంద్రాలను ఏర్పాటు చేయాలని మంత్రి దామోదర్ రాజనర్సింహ ఆదేశించారు .ఈ సమీక్షలో హిమోఫిలియా బాధితులకు ప్రభుత్వం అండగా ఉందన్నారు. హిమోఫిలియా బాధితులకు నెల వారిగా అవసరమైన మందులను ఉచితంగా అందించాలని మంత్రి దామోదర్ రాజనర్సింహ అధికారులను ఆదేశించారు. ఈ మందులను జనరల్ ఆసుపత్రుల ద్వారా బాధితులకు అందుబాటులో ఉంచాలని మంత్రి స్పష్టం చేశారు. హిమోఫిలియా - ఏ రోగులకు ఉపయోగించే ఎమ్మిసిజుమ్ మందులను ప్రస్తుతం ఉస్మానియా, గాంధీ, నీలోఫర్ హాస్పిటల్ లో అందుబాటులో ఉందని మంత్రి కి కార్పొరేషన్ అధికారులు వివరించారు. అదనంగా ఖమ్మం, వరంగల్ ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో అందుబాటులో ఉండేలా చర్యలు చేపట్టాలని మంత్రి శ్రీ దామోదర్ రాజనర్సింహ గారు అధికారులు ఆదేశించారు. ఈ సమీక్ష సమావేశంలో టీజీ ఎంఎస్ఐఎస్డి కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ గౌరవ్ ఉప్పల్, కార్పొరేషన్ అధికారులు ఈ డి ఇంచార్జి వెంకటేశ్వర్లు,సంస్థ అధికారులు పాల్గొన్నారు.

Corporate .Office :1-7-511/4, Gemini Colony, Near Pochamma Temple, Zamistanpur, HYDERABAD, TELANGANA, 500020 Cell: 9010972526

Printed, Published and owned by **KALAKONDA RAMAKRISHNA**, Printed at **TEJOMAI PUBLICATION**, H.No. 2-24/98/BLN Colony, IDA Uppal Medchal-Malkajgiri, Hyderabad, Telangana-50013
Published from H.No.10-1-7, Bada Bazar, Beside Pothalingaiah Temple, Azam Raod, Nizamabad,TS -503001 TELANGANA - 503001.
Editor: **KALAKONDA RAMAKRISHNA**, **PRGI.No. TELTEL/2010/33275,** Cell: 90109 72526, Email:prajakalam2010@gmail.com